24-5Pg1exHMNWJQE.qxd:24-5Pg1exHMNWJQE.qxd 1/1/02 6:30 AM Page 1




ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

విశాఖపట్నం  fb.com/vaartha

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

24-5-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 114 పేజీలు: 12 వెల: 6.50



'రేవ్'లో పాల్గొన్న ఇద్దరు నటులకు డ్రగ్స్ పాజిటివ్ 3లో


జులై 4న బ్రిటన్ పార్లమెంటు ఎన్నికలు 5లో


# అల్లర్ల కేసులో మరికొందరు?



● విచారణ జరుపుతున్నామన్న సిఇఒ ఎంకె మీనా ● మాచర్ల ఘటనలో పిన్నెల్లిపై కఠినమైన సెక్షన్లతో కేసులు ● ఇప్పటిదాకా వచ్చింది ప్రాథమిక నివేదికే ● ఇసి నుంచి ఎటువంటి విడియో బహిర్గతం కాలేదు ● 25 నుంచి స్ట్రాంగ్‌రూమ్‌ల పరిశీలన: సిఇఒ

**విజయవాడ,మే23.ప్రభాతవార్తప్రతినిధి:** పల్నాడు జిల్లాలో ఎన్నికల పోలింగ్ సందర్భంగా చోటు చేసుకున్న హింసాత్మక ఘటనల్లో మరి కొందరి ప్రమేయంపై విచారణ నిర్వహిస్తున్నామని ఏపి ఎన్నికల సంఘం ప్రధాన అధికారి ముఖేష్‌కుమార్ మీనా స్పష్టం చేసారు..మాచర్ల నియోజకవర్గం పరిధిలోని పాల్వాయిగేటు పోలింగ్ కేంద్రంలో ఇవిఎం ధ్వంసం చేసిన ఘటనలో ఎంఎల్ఎ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి పాత్ర ఉందనే స్పష్టమైన ఆధారాలు తమ వద్ద ఉన్నాయని తెలిపారు.వెబ్ క్యాస్టింగ్ ద్వారా ఇది గుర్తించామన్నారు.సిసి ఫుటే జీలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇవిఎంలను ధ్వంసం చేసిన ఘటనలో సరైన సమాచారం ఇవ్వనందున విధుల్లో ఉన్న పీవో,ఏపీవోలను సస్పెండ్ చేయాలని ఆదేశించినట్లు స్పష్టం చేసారు.గురువారం మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరెస్ట్ విషయంలో ఇసి సీరియస్‌గా ఉందన్నారు.త్వరలో అరెస్ట్‌పై ప్రకటన చేస్తామన్నారు.ఆయన అరెస్ట్ విషయంలో ఎస్పీ,డీఎస్పీలతో కూడిన 8 మంది పోలీసు బృందాలు పనిచేస్తున్నాయన్నారు.
పిన్నెల్లిని ఎట్టి పరిస్థితుల్లో వదిలేదే లేదన్నారు. ఘర్షణలకు బాధ్యులైన వారి విషయంలో తమకు వివక్ష లేదన్నారు. నేరంతో సంబంధం ఉన్న ఎవ్వరు తప్పించుకోలేరని తెలిపారు. మాచర్ల నియోజకవర్గంలో ఉన్న సున్నిత పరిస్దితుల రీత్యా టిడిపి నేతలు ఘర్షణల్లో గాయపడిన తమ కార్యకర్తలను పరామర్శించేందుకు అక్కడకి వెళ్తామనడం మంచిది కాదన్నారు.ఇప్పుడిప్పుడే పరిస్థితులు అదుపులోకి వస్తున్నాయన్నారు.. పరామర్శలకు ఈ సమయంలో వెళ్లొద్దని రాజకీయ నేతలకు విజ్ఞప్తి చేసారు. బయటి నుంచి నేతలె వరూ పరామర్శకు వెళ్లకూడదు. ఎవరిని ఆ గ్రామా లకు వెళ్లనీయ వద్దని సూచనలు జారీ చేసారు. పాల్వాయిగేట్ పోలింగ్ కేంద్రంలో పిన్నెల్లి ఇవిఎంను ధ్వంసం చేసిన దృశ్యాలు ఇసి >>2





## పిన్నెల్లికి హైకోర్టులో ఊరట

### జూన్ 4 తర్వాతే ఆయనపై చర్యలు

### నోటీసు ఇస్తే చాలదా? అంత అత్యుత్సాహం ఎందుకు?: ఇసిని ప్రశ్నించిన హైకోర్టు

పిన్నెల్లి ముందస్తు బెయిలు పిటిషన్‌పై విచారణ జరిపిన న్యాయస్థానం

**విజయవాడ,మే23,ప్రభాతవార్తప్రతినిధి:** మాచర్ల ఎంఎల్ఎ పిన్నెల్లి రామకృష్ణారెడ్డికి హైకోర్టులో ఊరట లభించింది. ఆయనపై జూన్4వరకు ఎటువంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశం చింది. ఆయనతో పాటు,ఆయా నియోజకవర్గాల్లో అభ్యర్దులుగా పోటీ చేసిన జెసి అస్మిత్‌రెడ్డి, గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి తదితర నేతను అరెస్ట్ చేయవద్దని తెలిపింది. జూన్ 5వ తేది ఉదయం 10గంటల వరకు వారిపై చర్యలు వద్దన్నది.పిన్నెల్లి విషయంలో ఎలక్షన్ కమీషన్ ఎందుకు అత్యంత ఉత్సాహం ప్రదర్శించిందని హైకోర్టు ప్రశ్నించింది. ఆయన ఆపాదించిన కేసులన్ని ఏడేళ్ల శిక్ష పరిది లోని వన్నారు.ఇందుకు సంబందించిన అంశంలో సుప్రీంకోర్టు వారిని టచ్ చేయవద్దని స్పష్టమై ఆదేశాలు ఇచ్చిందన్నారు. పిన్నెల్లికి నోటీసు ఇస్తే సరిపోతుంది. ఎందుకు ఉన్నతాధికారులతో బృందాలు ఏర్పాటు చేయాలా! చట్టం గురించి ఆలోచించారా? అని హైకోర్టు అసహనం ప్రదర్శిం చింది. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్ధి కౌంటింగ్ రోజు ఉండకుండా చేస్తారా, ఎన్నికల సంఘం ప్రధాన అధికారి తన పరిధికి మించి వ్యాఖ్యా నించడం సరికాదని పిన్నెల్లి తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తీసుకుని వెళ్లారు. తనపై ఉన్న తాజా కేసుల్లో ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించారు.వేసవి ప్రత్యేక సింగిల్ బెంచిలో ఆయన తరపున న్యాయవాది లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేసారు.
ఎపిలో పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం పాల్వాయిగేటు పోలింగ్ కేంద్రంలో ఈవీఎంను ధ్వంసం చేసిన ఘటనలో నేరారోపణను ఎదుర్కొం టున్న ఆ అసెంబ్లీ సెగ్మెంట్ ఎంఎల్ఏ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి ముదుస్తు బెయిల్ కోసం ఎపి హైకోర్టును ఆశ్రయించారు.పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గంలో పాల్వాయిగేటు పోలింగ్ కేంద్రంలో జరిగిన ఘటనను కేంద్రం ఎన్నికల సంఘం తీవ్రంగా పరిగణించింది. వెబ్‌క్యాస్ట్ ఆధా రంగా రాష్ట్ర ఎన్నికల సంఘం ఈ ఘటనలో కీలక పాత్ర ఎంఎల్ఏ పిన్నెల్లిదని వ్యాఖ్యానించింది. ఈనెల20న ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలీసులు పిన్నెల్లిని ఎ-1 నింది >>2

## 'రెమాల్' తుఫాను హెచ్చరిక

### రాష్ట్రంపై ప్రభావం తక్కువే

**విజయవాడ,మే23,ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడినట్లు విజయ వాడ వాతావరణ శాఖ కార్యాలయం వెల్లడిం చింది. దీని ప్రభావంతో రాబోయే రెండు రోజుల్లో ఇది ఈశాన్య దిశగా కదులుతూ శుక్రవారం ఉదయానికి వాయుగుండంగా, శనివారం సాయం త్రానికి తుపానుగా బలపడి ఈశాన్య, వాయవ్య బంగాళాఖాతానికి చేరుకునే అవకాశముందని తెలిపింది. ఉత్తర తమిళనాడు, దక్షిణ కోస్తా తీరాలకు సమీపంలో అల్పపీడనం ఉందన్నారు.ఇది వాయుగుండంగా మార్పు చెందితే క్రమంగా తుపానుగా బలపడుతుందని వాతావరణ శాఖ తెలిపింది.అదే జరిగితే దీనికి ఒమన్ సూచించిన 'రెమాల్' అనే పేరును పెట్టనున్నారు.
అయితే రేమాల్ తుఫాను ప్రభావం రాష్ట్రంపై పెద్దగా ఉండదన్నారు. ఒడిశా, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. రుతుపవనాల విస్తరణ ఈ అల్పపీడనంపై ఆధారపడి ఉంటుందని చెబుతున్నారు. సముద్రం అల్లకల్లోలంగా మార నున్న నేపథ్యంలో మత్స్యకారులు ఆదివారం వరకు సముద్రంలో చేపల వేటకు వెళ్లకూడదని విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది.
అల్పపీడనం ప్రభావం ఎపిలోను రాష్ట్రవ్యా >>2



## 11 అంతర్జాతీయ నగరాలు కనుమరుగు!

### సముద్ర తీర నగరాలకు ముంపు ముప్పు

### పర్యావరణవేత్తల హెచ్చరికలు

**న్యూఢిల్లీ, మే 23:** ప్రపంచ వ్యాప్తంగా ఉష్ణో గ్రతల్లో వస్తున్న మార్పులు, సముద్ర మట్టాలు కూడా పెరుగుతున్నాయి. దీనితో కోస్తాతీరప్రాంత నగరాలకు ముంపు ముప్పు ఎప్పుడూ ఎదురవుతోంది. రానున్న కాలంలో ప్రపంచంలోని కొన్ని దేశాలకు సంబంధించిన నగరాలు మాయం అయ్యే ప్రమాదం కూడా ఉందని వాతావారణ శాస్త్రవేత్తలు అధ్యయనంలో తేలింది. ఇప్పటికే కొన్ని నగరాలు కుచించుకునిపోతున్నాయి. సముద్రమట్టాలుపెరుగుతుండటంవల్లనే కోస్తాను మరింత కోతకు గురిచేస్తున్నాయి. ఈ ప్రభావంతో తీరప్రాంత నగరాలు మటుమాయం అవుతు న్నాయి. మరికొన్నినగరాల్లో అత్యధికంగా భూగర్భజలాలను వెలికితీయడంవల్ల ఒత్తిడిపెరిగి పోతున్నది. భూమిపై ఒత్తిడిపెరిగి కుచించుకు పోతున్నట్లు తేలింది. మొత్తం 11 నగరాలు ఈకోవకు చెందినవేనని తేలింది. ప్రపంచ ఆర్థికవేదిక అధ్యయనంలో కూడా ఈ నగరాలకు ముంపు ముప్పు మరింతగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇండోనేసియాలోని జకార్తా >>2

## ఆ వార్డుల్లో రీపోలింగ్ జరపండి

### హైకోర్టును ఆశ్రయించిన మంత్రి అంబటి, చెవిరెడ్డి

**విజయవాడ,మే23,ప్రభాతవార్తప్రతినిధి:** ఎన్నికల పోలింగ్ పై మంత్రి అంబటి రాంబాబు ఎపి హైకోర్టును ఆశ్రయించారు. సత్తెనపల్లి నియోజక వర్గంలో 236,237,253,254 వార్డుల్లో రీ పోలింగ్ నిర్వహించాలని పిటిషన్ దాఖలు చేశారు. ప్రతి వాదులుగా ఇసి, సిఇఒ సహా ఐదుమందిని చేర్చారు. ఈ పిటిషన్ను ధర్మాసనం విచారణ చేపట్టింది.ఇదే అంశంపై ఒంగోలు పార్లమెంటు వైకాంగ్రెస్ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కరరెడ్డి హైకోర్టును ఆశ్రయించారు.ఈ పిటిషన్‌ను హైకోర్టు విచారణకు స్వీకరించింది.ఈ రెండు పిటిషన్లు కలిపి హైకోర్టు సమ్మర్ వేకేషన్ ప్రత్యేక కోర్టు విచారణ జరుపు తుంది.
ఎన్నికల పోలింగ్ సమయంలో పోలీసుల సహకా రంతో టిడిపి కార్యకర్తలు పలు పోలింగ్ కేంద్రాల్లో దాడులు నిర్వహించారని, రిగ్గింగ్ చేసారని ఆయన ఆరోపించారు.ఇదే అంశంపై ఆయన ఇటీవల సిట్ బృందం విచారణ సందర్భంలో వారిని కలుసుకుని పిర్యాదు చేసారు.
ఇసికి ఈ అంశంపై ఫిర్యాదు చేసారు.ఈ క్రమంలో ఇదే అంశంపై అంబటి రాంబాబు హైకోర్టును ఆశ్రయించారు.పిటిషన్ ప్రతి వాదులుగా ఉన్న ఇసి, సిఇఒ,మరో అయిదుగురికి హైకోర్టు నోటీసులు చేసే అవకాశం ఉంటుందన్నారు. దీనిపై శుక్రవారం హైకోర్టు వేకేషన్ కోర్టు విచారణ చేపట్టే అవకాశం ఉంది.
ఇప్పటికే రాష్ట్రంలో ఎక్కడా రీపోలింగ్ నిర్వహించే పరిస్దితులు లేవని ఎపి సిఇఒ ముఖేష్‌కుమార్ మీనా ప్రకటించిన నేపథ్యంలో సత్తెనపల్లిలో రీపోలింగ్ కోరుతూ అంబటి హైకోర్టును ఆశ్రయించారు.ఆయన పిటిషన్‌పై హైకోర్టు ఎలా స్పందిస్తుందనే అంశం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

## నేటినుంచి టెన్త్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ

**విజయవాడ, మే23, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్రంలో ఈ నెల 24 నుంచి జూన్ 3 వరకు నిర్వహించనున్న పదో తరగతి అడ్వాన్స్‌డ్ సప్లి మెంటరీ పరీక్షలను నిర్వహిస్తున్నారు.మొత్తం 1,61,877 మంది హాజరుకానున్నట్లు ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకుడు దేవానందరెడ్డి తెలి పారు. శుక్రవారం ఉదయం 9:30 నుంచి మధ్యాహ్నం 12.45 వరకు పరీక్షలు ఉంటాయ న్నారు. హాల్ టిక్కెట్లును విద్యార్థులు నేరుగా డౌన్‌లోడ్ చేసుకొనేందుకు వీలుగా వెబ్‌సైట్‌లో ఉంచామని తెలిపారు.ఇప్పటికే 90శాతం వరకు వీటిని తీసుకున్నట్లు వివరించారు.పబ్లిక్ పరీక్షల్లో కొన్ని సబ్జెక్టులులో ఉత్తీర్ణులు కానివారు. కారణాం తరాల వలన పరీక్షలు రాయలేని వారికి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల్లో అవకాశం కల్పించామన్నారు. దీని వలన విద్యార్దులకు ఒక విద్యాసంవత్సరం వృధా కాకుండా వెంటనే ఇంటర్, సమాంతర కోర్సుల్లో చేరే అవకాశం ఉంటుందన్నారు.
అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు ఈ నెల 24,25,27 తేదీల్లో మొదటి, ద్వితీయ, తృతీయ భాషాసబ్జెక్టులు, 28,29,30,31 తేదీల్లో గణితం, భౌతికశాస్త్రం, జీవశాస్త్రం, సాంఘికశాస్త్రం పరీక్షలు ఉంటాయని వివరించారు. జూన్ 1,3 తేదీల్లో ఓఎస్ఎస్ పేపర్-1,2 నిర్వహిస్తున్నామని వివరిం చారు. ఈపరీక్షలు సందర్భంగా పరీక్షా కేంద్రాలవద్ద కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసామ న్నారు. పరీక్షలు రాసే విద్యార్దులు నిర్దేశిత సమ యానికల్లా ముందే ఎగ్జామ్స్ సెంటర్‌కు చేరుకోవాలన్నారు.ప్రతి పరీక్షాకేంద్రంలోను చూచి రాతకు అవకాశం ఇవ్వకుండా సాంకేతిక నిఘా ఉంటుంద న్నారు. పరీక్షా పేపరుకు సంబంధించి >>2

## కౌంటింగ్‌కు గట్టి భద్రత

### కచ్చితమైన ఫలితాలు త్వరితగతిన ప్రకటించేలా ముందస్తు ఏర్పాట్లు

### పోస్టల్ బ్యాలట్ల లెక్కింపునకు ప్రత్యేక టేబుళ్లు

### పోలీసులు నిరంతరం అప్రమత్తం

### అధికారులకు ఆదేశాలిచ్చిన సిఇఒ మీనా





గురువారం ఓట్ల లెక్కింపుపై జిల్లా కలెక్టర్లతో మాట్లాడుతున్న సిఇఒ మీనా

**విజయవాడ,మే23,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో సార్వత్రిక ఎన్నికలకు సంబంధించి వచ్చేనెల 4వ తేదీన జరగనున్న ఓట్ల లెక్కింపు కార్యక్రమానికి పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని అన్ని జిల్లాల ఎన్ని కల అధికారులను రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాలను పాటిస్తూ ఖచ్చి తమైన ఫలితాలను త్వరితగిన ప్రకటించేలా అన్ని ముందస్తు ఏర్పాట్లు ప్రణాళికా బద్ధంగా చేసుకోవా లని సూచించారు. గురువారం రాష్ట్ర సచివాలయం నుండి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులతో ఆయన వీడియో కాన్ఫరెన్సు నిర్వహించి ఓట్ల లెక్కిపునకు చేస్తున్న ఏర్పాట్లను సమీక్షించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెదురు మదురు సంఘటనల మినహా అందరి సమిష్టి కృషితో ఈనెల 13న రాష్ట్రంలో ఎన్నికలను ప్రశాం తంగా నిర్వహించడం జరిగిందన్నారు. అదే స్ఫూర్తితో వచ్చే నెల 4న జరగనున్న ఓట్ల లెక్కిపు కార్యక్రమానికి ప్రణాళికాబద్ధంగా ఏర్పాట్లు చేసుకుని విజయవంతంగా నిర్వహించాలని అన్ని జిల్లాల ఎన్నికల అధికారులను ఆయన కోరారు.
ఓట్ల లెక్కింపు కేంద్రాల వద్ద పటిష్టమైన >>2



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన కారు

## తిరుమలనుంచి వస్తూ లారీని ఢీకొన్న కారు

### ఒకరు మృతి, నలుగురికి తీవ్ర గాయాలు

**దుత్తలూరు,మే 23,ప్రభాతవార్త:** దుత్తలూరు మండలం దుత్తలూరు సమీపంలోని 565 జాతీయ రహదారిలో బుధవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే మృతి చెందగా మరో నలుగురికి తీవ్ర గాయాలయ్యాయి.ప్రకాశం జిల్లా సియస్ మండలం ఉప్పలపాడుకు చెందిన ఒక కుటుంబానికి చెందిన మొక్కు తీర్చు కునేందుకు కారులో తిరుమలకు వెళ్లారు. >>2

## అబూజ్‌మడ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్

### ఏడుగురు మావోయిస్టులు మృతి

**చర్ల, ప్రభాతవార్త :** ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని దండకారణ్యం వరుస ఎన్‌కౌంటర్‌లతో దద్దరిల్లు తోంది. నక్సల్స్‌తో శాంతి చర్చలకు తాము సిద్ధమే అని ప్రకటించిన ఛత్తీస్‌ఘడ్ హోం శాఖ మంత్రి విజయ్‌శర్మ ప్రకటించిన కొద్ది గంటల్లోనే కాల్పులు చోటు చేసుకోవడం గమనార్హం. మావోయిస్టుల కంచుకోట అయిన అబూజ్‌మడ్‌లో మావోయిస్టులు పెద్ద ఎత్తున సమావేశం అయ్యారని తెలుసుకున్న పోలీసు అధికారులు ఉమ్మడి ఆపరేషన్ చేపట్టింది. నారాయణపూర్, బీజాపూర్, దంతెవాడ జిల్లాలోని సరిహద్దులో అబుజ్‌మద్ ప్రాంతం ఉంది. ఈ ప్రాంతంలో మావోయిస్టులు సమావేశం అయ్యా రన్న దాంతో సుమారు 1000 మంది వరకు డీఆర్‌జీ, కోబ్రా, ఎస్‌టీఎఫ్ భద్రతా బలగాలు ఆపరేషన్ చేపట్టాయి. రేకవాయ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు తారసపడడంతో ఇరువురి మధ్య ఎదురుకాల్పులు జరిగాయి. ఇరువురి మధ్య కొన్ని గంటల పాటు జరిగిన కాల్పుల అనంతరం ఏడు మృతదేహాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. ఆటో మెటిక్ ఆయుధాలతోపాటు పెద్ద సంఖ్యలో మావో యిస్టుల వస్తువులను స్వాధీనం చేసుకున్నారు.

## ప్రధాని రోడ్‌షోలో ఎందుకు భద్రతా వైఫల్యం!

### రాష్ట్ర డిజిపికి సిఇసి లేఖ

**విజయవాడ,మే23,ప్రభాతవార్తప్రతినిధి:** విజయవాడలో ప్రధాని నరేంద్రమోడీ ఎన్డీఎ పక్షాల నాయకులతో రోడ్‌షో సందర్భంగా చోటు చేసుకున్న అంశాలపై వివరణ ఇవ్వాలని ఎపి డిజిపికి కేంద్ర ఎన్నికలసంఘం లేఖ రాసింది. నరేంద్ర మోడీ, ఎన్టీఎ నేతలు చంద్రబాబు,పవన్ కల్యాణ్‌తో కలిసి విజయవాడలో రోడ్‌షోను ఈ నెల8న నిర్వహించారు.బందర్‌రోడ్డులో సాగిన ఈ రోడ్డ్‌షోకుముందు, తరువాత డ్రోన్లుపైన తిరిగాయి. దాంతో అప్రమత్తమయిన పోలీసులు వాటిని ధ్వంసం చేసారు.
భద్రతా వైఫల్యం కారణంగానే ఇలా జరిగిందని పిఎంఒ వర్గాల ద్వారా కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు అందింది. పిఎం నరేంద్రమోడీతో పాటు ఎన్‌డీఎ నాయకులు పవన్‌కల్యాణ్, చంద్రబాబు ఆయన వాహనంపై ఎక్కి ఈ రోడ్డుషోలో ప్రజలకు అభివాదం చేస్తూ నగరంలో దగ్గర,దగ్గర ఆరుకిలోమీటర్లు పర్యటించారు. అనా >>2

24-5pg2exHMNWJQE.qxd:24-5pg2exHMNWJQE.qxd 1/1/02 6:28 AM Page 1





గురువారం బుద్ధపూర్ణిమ సందర్భంగా కోల్‌కతాలోని మహాబోధి సొసైటీలో ప్రార్థనలు జరిపిన బౌద్ధ సన్యాసులు

# కౌంటింగ్‌కు గట్టి భద్రత

>> బందోబస్తు ఏర్పాట్లను ముందుగానే చేసుకోవాలన్నారు. ఓట్ల లెక్కింపులో ఎటువంటి వివాదాలకు తావు లేకుండా సంబంధిత వివరాలను అంటే ఏ రోజున, ఎన్ని గంటలకు, ఎన్ని టేబుళ్లపై ఓట్ల లెక్కింపు నిర్వహించడం జరుగుతున్నది అనే వివరాలను రాతపూర్వకంగా సంబంధిత అభ్యర్థులకు, ఎన్నికల ఏజెంట్లకు ముందుగానే తెలియజేయాలన్నారు. పాత్రికేయులకు ప్రత్యేకంగా మీడియా సెంటర్లను ఏర్పాటు చేయాలన్నారు. స్ట్రాంగ్ రూమ్‌ల నుంచి ఓట్ల లెక్కింపు కేంద్రాలకు పోలింగ్ యంత్రాలను తరలించే మార్గాలు, అభ్యర్థులు, ఏజెంట్లు వెళ్లడానికి వేర్వేరు మార్గాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఎలాంటి సమస్యలు రాకుండా ఉండటానికి బారికేడ్లతో పాటు సూచికల బోర్డులను కూడా ఏర్పాటు చేసుకోవాలన్నారు. లెక్కింపు కేంద్రంలో పార్లమెంట్, అసెంబ్లీ నియోజక వర్గాలకు వేరు వేరుగా పోలింగ్ కేంద్రాల సంఖ్యను బట్టి ఓట్ల లెక్కింపు టేబుళ్లను ఏర్పాటు చేయాలన్నారు. పోస్టల్ బ్యాలెట్ల లెక్కింపునకు ప్రత్యేక టేబుళ్లను ఏర్పాటు చేయాలన్నారు. ముందుగా పోస్టల్ బ్యాలెట్ లెక్కింపు చేపట్టాలని, ఆ తదుపరే ఇవిఎంల వారీగా పోల్ అయిన ఓట్లను లెక్కించాలన్నారు. ఓట్ల లెక్కింపుకు సుశిక్షితులైన సిబ్బందిని నియమించుకోవాలని, వారికి అవసరమైన శిక్షణ కార్యక్రమాలను ముందుగానే నిర్వహించాలన్నారు. అదే విధంగా హై స్పీడ్ ఇంటర్నెట్ సౌకర్యంతో అవసరమైన కంప్యూటర్లు, ప్రింటర్స్ ను కౌంటింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. కౌంటింగ్ అధికారులు, సిబ్బంది వాహనాల పార్కింగ్‌కు ప్రత్యేక పార్కింగ్ స్థలాలను ఏర్పాటు చేసుకోవాలని, కౌంటింగ్ అధికారులు, సిబ్బంది మొబైల్ ఫోన్స్ డిపాజిట్‌కు ప్రత్యేకంగా కౌంటర్లను కూడా ముందుగానే ఏర్పాటు చేసుకోవాలన్నారు. గుర్తింపు కార్డులు లేని వ్యక్తులను, అనధికార వ్యక్తులను, ఇతరుల వాహనాలను ఎట్టి పరిస్థితుల్లో ఓట్ల లెక్కింపు జరిగే ప్రాంగాణాల్లోకి అనుమతికుంచకుండా పటిష్టమైన పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈవీఎంలను భద్రపర్చిన స్ట్రాంగ్ రూముల వద్ద కేంద్ర, రాష్ట్ర పోలీసు బలగాలతో పటిష్టమైన మూడు అంచెల భద్రత కొనసాగుతున్నదని, అయితే స్ట్రాంగ్ రూమ్‌లకు సీలు వేసిన తలుపులు, సెక్యూరిటీ కారిడార్లను కవర్ చేసేలా ఏర్పాటు చేసిన సిసి కెమెరాల పనితీరును కంట్రోల్ రూమ్‌కు అనుసంధానం చేసిన సిసి కెమెరాల పనితీరును నిరంతరం అధికారులు పర్యవేక్షిస్తుండాలన్నారు. భద్రత పర్యవేక్షణ పోలీసు అధికరులు 24 గంటలు అప్రమత్తంగా ఉండాలన్నారు. అదనపు సిఇఒలు పి.కోటేశ్వరరావు, ఎమ్.ఎన్.హరీంద్ర ప్రసాద్‌తో పాటు అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు వారి జిల్లాల నుండి ఈ వీడియో కాన్ఫరెన్సు లో పాల్గొన్నారు.

# కేసులో మరికొందరు?

>> నుంచి బమటకు వెళ్లలేదన్నారు. దర్యాప్తు సమయంలో ఎక్కడో,ఎవరి చేతి నుంచో బయటకు వెళ్లాయన్నారు.సంఘటన ఘటనకు సంబంధించి సామాజిక మాధ్యమాల్లో వచ్చే వీడియోలకు భిన్నంగా తమ వద్ద ఆధారాలున్నాయన్నారు.ఇవి పిన్నెల్లిని నేరస్తునిగా నిర్ధారిస్తున్నాయని స్పష్టం చేసారు. ఇవిఎం ధ్వంసం చేసిన ఘటనకు సంబంధించి ఇసి ఏదీ గోప్యతను పాటించలేదన్నారు. అన్ని వివరాలను బహిర్గతంగానే వెల్లడించామన్నారు.పిన్నెల్లి పాత్రపై స్పష్టమైన ఆధారాలున్నాయన్నారు.రాష్ట్రంలో ఇతర ప్రాంతాల్లో పోలింగ్ రోజున చోటు చేసుకున్న అల్లర్ల విషయంలో వచ్చిన ఫిర్యాదును ఇసి క్షుణంగా పరిశీలిస్తుందన్నారు. ఆధారాలను అనుసరించి నిందితులపై కేసుల నమోదుకు ఆదేశాలు జారీ చేసామన్నారు.కొందరిపై అదనపు సెక్షన్లతో కేసులు నమోదైనట్లు తెలిపారు. ఓట్ల లెక్కింపు రోజు ఎటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకున్నామన్నారు. ఇవిఎంలకు భద్రతను గట్టిగా ఏర్పాటు చేసామన్నారు. ఇవిఎంల భద్రత గురించి, స్ట్రాంగ్‌రూమ్‌ల పరిస్థితిపై నిఘా ఉందన్నారు. ఈ నెల 25 నుంచి స్ట్రాంగ్ రూమ్‌లను పరిశీలించేందుకు రాష్ట్రంలో పర్యటిస్తామని ఎంకే మీనా తెలిపారు.ఇప్పటికే ఎన్ని జిల్లాల్లోని స్ట్రాంగ్‌రూమ్‌లను పరిశీలించామన్నారు.రాష్ట్రంలో అల్లర్లు గురించి ప్రాథమిక దర్యాప్తు నివేదికను మాత్రమే ఇచ్చిందన్నారు. ఇసి సిట్ నివేదికపై స్పందించి నిర్ణయం తీసుకుంటుందన్నారు.సిట్ ఇంకా బృందాలుగా ఏర్పడి అల్లర్లు జరిగిన ప్రాంతాల్లో సమీక్షిస్తుందన్నారు.మాచర్ల ఘటనలో పిన్నెల్లిపై కఠినమైన సెక్షన్లతో కేసులు నమోదు చేసిందన్నారు.

**పిన్నెల్లి అరెస్ట్ అంశంపై సిఇఒకు డిజిపి కీలక నివేదిక**

ఇవిఎంల ధ్వంసం ఘటనలో కీలక నిందితునిగా ఎంఎల్‌ఏ పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అరెస్ట్ వ్యవహారంపై డిజిపి హరీష్‌కుమార్ గుప్తా కీలక నివేదికను అందజేసారు.పిన్నెల్లి అరెస్ట్‌కు 8 బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయని ఈ నివేదికలో తెలిపారు.ఆయనను త్వరలోనే ఎక్కడున్నా అరెస్ట్ చేస్తామని స్పష్టం చేసారు.ఈ కేసులో ఇతర నిందితులను అరెస్ట్ చేస్తామన్నారు. ఇక పిన్నెల్లి గుర్తించేందుకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టినట్లు ఇప్పటికి చెబుతుంది.అయితే ఆయనను తెలంగాణ రాష్ట్రంలోని అతిధి గృహంలో పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం ప్రచారంలోఉంది.

వాస్తవానికి పిన్నెల్లినే పోలీసులకు తాను ఎక్కడఉన్నది సమాచారం ఇచ్చి లొంగిపోయి నట్లు ఈ కథనాల ప్రచారం.ఇది పూర్తయిన తరువాత ఆయన అరెస్ట్ ఎలా చూపాలనే దిశలో పోలీసులు యోచిస్తున్నట్లు చెబుతున్నారు.అయితే ఇప్పటి వరకు పోలీసులు ఇంకా పిన్నెల్లి అరెస్ట్‌ను ధృవీకరించలేదు.ఈ రోజు,రేపుల్లో ఆయన అరెస్ట్‌పై పోలీసులు కీలకప్రకటన చేసేఅవకాశం ఉందంటున్నారు.మరో పక్కగా పిన్నెల్లి ముందస్తు బెయిల్ కోసం హైకోర్టులో లంచ్‌మోషన్ పిటిషన్ దాఖలు చేసారు.దీనిపై ఈ సాయంత్రానికి హైకోర్టు విచారించే అవకాశం ఉందంటున్నారు.

# హైకోర్టులో ఊరట

>> తునిగా కేసు నమోదు చేసారు.ఆయనపై ఎడేళ్ల వరకు శిక్షకు అవకాశం ఉన్న 10 ఐపిసి,ఇతర సెక్షన్లతో కేసు పరిధిలోకి తీసుకుని వచ్చారు. ఈ కేసులో ఆయన కోసం పోలీసులు ప్రత్యేక బృందాలుగా గాలింపు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో పిన్నెల్లి ముందస్తు బెయిల్ ఇవ్వాలని కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు. ఈ క్రమంలో పిన్నెల్లిని అరెస్ట్‌చేయవద్దని ఆదేశించింది.

**నాకు,నా కుటుంబానికి భద్రత కల్పించండి: పులవర్తినాని**

తనకు తన కుటుంబానికి భద్రత కల్పించాలని కోరుతూ ఎపి హైకోర్టులో తెలుగుదేశం పార్టీ నేత,చిత్తూరు జిల్లా చంద్రగిరి నియోజకవర్గ అభ్యర్థి పులవర్తి వెంకట మణి ప్రసాద్ ఎపి హైకోర్టును ఆశ్రయించారు.ఇటీవల సార్వత్రిక ఎన్నికల పోలింగ్ సందర్భంగా చంద్రగిరిలో టిడిపి,వైకాంగ్రెస్ పార్టీ నేతల నడుమ పరస్పరదాడులు జరిగాయి.దాడుల నేపథ్యంలో తనపై హత్యాయత్నం జరిగిందని పులవర్తి నాని ఆరోపించారు.టిడిపి నాయకులు ఈ అంశాన్ని ఇసికి,డిజిపికి ఫిర్యాదు చేసారు.ఆయనపై వైకాంగ్రెస్ పార్టీ ప్రత్యారోపణలు చేసింది.ఈ క్రమంలో ఇక్కడి పోలీసులు అధికారులపై బదిలీ వేటుపడింది.తాజాగా పులవర్తి నాని హైకోర్టును ఆశ్రయించి, తనకు, కుటుంబానికి రక్షణ కల్పించాలని కోరారు.పిటిషన్ విచారణ నిమిత్తం హైకోర్టు స్వీకరించింది.



గురువారం ఢిల్లీ మెట్రో రైలులో ప్రయాణించి ప్రయాణికులతో మాట్లాడిన రాహుల్ గాంధీ

# నిందితుడి అరెస్టుకోసం ఎమర్జెన్సీ వార్డుకే పోలీస్ వాహనం

రిషికేశ్, మే 23: లైంగిక వేధింపుల ఆరోపణలు ఎదుర్కొంటునన నిందితుడిని అరెస్టుచేసేందుకు పోలీస్ వాహనం ఏకంగా ఆసుపత్రిలోని ఎమర్జెన్సీ వార్డుకు దూసుకొచ్చింది. ఎయిమ్స్ రిషికేశ్‌లో ఈఘటన చోటుచేసుకుంది. దీనికి సంబంధించిన దృశ్యాలు ఇపుడు ఆన్‌లైన్‌లో వైరల్ అయ్యాయి. సర్జరీయూనిట్‌లో విధుల్లో ఉన్న సమయంలో నర్సింగ్ అధికారి తనను లైంగికంగా వేధించారంటూ రెండురోజుల క్రితం ఒక జూనియర్ డాక్టర్ ఆరోపించారు. ఆతడు తనకు అసభ్యకర సందేశాలు పంపినట్లు ఆమె పోలీసులకు ఫిర్యాదుచేసారు. ఈ ఘటనపై ఇతర వైద్యులు తీవ్రాగ్రహం వ్యక్తంచేస్తూ నిందితుడిని తొలగించాలని నిరసన తెలిపారు. ఈక్రమంలోనే నర్సింగ్ అధికారిని అరెస్టుచేసేందుకు పోలీసులు రాగా బయట ఆందోళన చేస్తున్న సిబ్బందినిచూసి తమ వాహనంతో నేరుగా ఎమర్జెన్సీ వార్డుకువెళ్లిపోయారు. అనంతరం ఆతడినిఅదుపులోకితీసుకున్నారు. పోలీస్ వాహణం లోపలికివెళుతున్న విడియోలో బెడ్లపై పేషెంట్లుకనిపించారు.ఎస్యూవీ వస్తుండగా కొందరు భద్రతా సిబ్బంది అదివెళ్లడానికి దారిని సిద్ధంచేసారు. అలాగే నిందితుడిని అరెస్టుచేసినపుడు పోలీసులు అక్కడి వైద్యులను అదుపుచేయడం ఆ దృశ్యాల్లోకనిపించాయి. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అలా ఏర్పాట్లుచేసినట్లు తెలిపారు. ఘటన నేపథ్యంలో ఎయిమ్స్ యాజమాన్యం ఆతడిపై సస్పెన్షన్ వేటువేసింది. ఆశిక్షసరిపోదని వెంటనే ఉద్యోగం నుంచి తొలగించాలన్న డిమాండ్లు వచ్చాయి.

# సప్లిమెంటరీ

>>కూడా లీక్ కాకుండా చర్యలు తీసుకున్నామన్నారు. పరీక్షలు ప్రారంభానికి ముందు నుంచి అయిపోయే అంత వరకు ఎగ్జామ్స్ సెంటర్లు దగ్గర లోగాని ఇతరప్రాంతాల్లోగాని జిరాక్స్ కేంద్రాలు మూసివేయాలని ఆదేశించామన్నారు. పరీక్షా కేంద్రాలవద్ద మంచినీరు అందుబాటులో ఉంటుందన్నారు.ఆరోగ్యకార్యకర్తలు అందుబాటులో ఉంటారని తెలిపారు.గ్రామీణ ప్రాంతాలనుంచి పరీక్ష కేంద్రాలకు వచ్చే విద్యార్థులకు ఉచిత బస్సు సదుపాయం అందుబాటులోఉంటుందని వివరించారు.

# భద్రతా వైఫల్యం!

>> హ్యాంగా వివిధ ప్రాంతాల నుంచి భారీగా కూటమి కార్యకర్తలు,పవన్,మోడీ అభిమానులు తరలివచ్చారు.ఈ సందర్భంలో రోడ్డ్‌షోను కవర్ చేసేందుకు ఆకాశంలో డ్రోన్‌లు ఎగిరాయి. ప్రధాని పర్యటనలో డ్రోనులుకు అనుమతి లేదు,దాంతో వాటిని పోలీసులు ధ్వంసం చేసారు.ఆ డ్రోన్లు ఒక ఎలక్ట్రానిక్ మీడియాకు చెందినవిగా అభిప్రాయ పడ్డారు.

SINGAM KUIL VIOLET THURSDAY
DrawDate on:23/05/24

DAY - SINGAM SERIES Dr No:240
1st Prize Rs.100000/- 156829
2nd Prize Rs.7000/- 48838
3rd Prize Rs.3500/-
00024 00714 03252 34849 52451
58377 71212 74290 78277 84159
4th Prize Rs.200/-
0606 1518 3667 3916 5611 6076 8090
8527 9133 9229
5th Prize Rs.100/-
0961 1772 2504 2528 3615 3690 4924
5612 6642 8908
6th Prize Rs.50/-
0274 1885 3202 4235 6649 7854 9238
0331 1982 3380 4694 6687 7885 9245
0525 1997 3494 4706 6744 8147 9287
0642 2022 3603 4725 6778 8154 9422
0707 2034 3634 4868 6819 8175 9507
0777 2074 3636 5263 6954 8229 9592
0897 2088 3681 5323 7122 8256 9816
1232 2245 3758 5373 7378 8384 9888
1290 2396 3820 5588 7537 8746 9957
1303 2407 3847 5833 7601 8964 9962
1319 2491 3863 5988 7614 9061
1334 2808 3967 6055 7673 9075
1345 2869 4030 6311 7712 9141
1592 3013 4077 6639 7726 9201
1723 3070 4091 6641 7776 9211

DAY - KUIL SERIES Dr No:240
1st Prize Rs.100000/- 351968
2nd Prize Rs.7000/- 32651
3rd Prize Rs.3500/-
22006 24408 33050 43074 45742
51332 56227 65344 78846 90859
4th Prize Rs.200/-
0011 1283 1606 1656 3589 3686 5524
5723 8316 9196
5th Prize Rs.100/-
3665 5226 5297 6457 6501 6566 6737
7961 9291 9319
6th Prize Rs.50/-
0256 1539 2479 3800 4874 6820 8660
0286 1601 2558 3826 4965 7030 8751
0431 1626 2579 3871 4981 7144 8995
0561 1633 2657 3874 5019 7204 8997
0745 1755 2902 3886 5188 7234 9073
0768 1827 2908 3930 5257 7543 9147
0793 1903 3101 3932 5488 7657 9283
0848 2019 3120 4030 5528 8017 9513
0902 2083 3225 4083 5578 8232 9759
0918 2089 3248 4496 5759 8295 9984
0930 2090 3518 4498 5773 8352
1226 2199 3533 4514 6125 8403
1282 2299 3567 4682 6387 8405
1296 2408 3590 4760 6433 8616
1355 2469 3738 4774 6498 8620

ROSA DEAR PLATINUM THURSDAY
DrawDate on:23/05/24

DAY - ROSA SERIES Dr No:240
1st Prize Rs.100000/- 934743
2nd Prize Rs.7000/- 03256
3rd Prize Rs.3500/-
04554 09426 22367 36399 39877
40589 44619 57197 76432 90927
4th Prize Rs.200/-
0531 0847 1097 1584 2563 3117 6040
8017 8834 9978
5th Prize Rs.100/-
0192 1366 2421 2740 4416 7244 7984
8203 8778 9223
6th Prize Rs.50/-
0037 1540 2938 4752 6188 7830 9189
0212 1602 2970 4807 6218 7921 9351
0245 1723 3019 4959 6323 7976 9355
0304 1768 3036 5052 6721 8124 9388
0417 1775 3167 5280 6839 8133 9665
0426 1991 3196 5359 7172 8134 9737
0586 2090 3232 5380 7238 8278 9773
0745 2203 3427 5468 7254 8317 9854
0860 2222 3521 5481 7297 8326 9940
1079 2369 3567 5511 7369 8355 9950
1115 2482 3584 5767 7515 8788
1125 2674 4438 5782 7607 8898
1193 2730 4492 5828 7628 8988
1324 2806 4570 5978 7779 8992
1395 2928 4742 6045 7822 9107

DAY - DEAR SERIES Dr No:240
1st Prize Rs.100000/- 627385
2nd Prize Rs.7000/- 48358
3rd Prize Rs.3500/-
05778 10886 23718 25354 31373
41749 61235 64182 69599 89723
4th Prize Rs.200/-
0095 0192 2952 2979 3019 4922 6995
7279 8241 8309
5th Prize Rs.100/-
3631 3837 6111 6336 6875 8021 8293
8939 9156 9553
6th Prize Rs.50/-
0488 1457 3049 4366 6286 7989 9080
0491 1629 3068 4610 6297 7991 9161
0506 1849 3117 4615 6524 7994 9203
0531 1876 3622 4695 6738 8161 9409
0640 1889 3666 4854 6859 8177 9427
0929 1953 3744 4904 6882 8178 9503
0962 2345 3833 4944 6891 8245 9822
0991 2351 3850 5037 6948 8521 9870
1013 2491 3908 5293 7387 8647 9943
1021 2615 3990 5637 7457 8782 9965
1044 2628 4001 5745 7463 8800
1080 2658 4136 5759 7641 8825
1115 2896 4183 6011 7806 8858
1149 2956 4249 6090 7842 8987
1187 3040 4292 6200 7880 9059

THANGAM VAIRAM GAME THURSDAY
DrawDate on:23/05/24

DAY - THANGAM SERIES Dr No:240
1st Prize Rs.100000/- 556940
2nd Prize Rs.7000/- 46901
3rd Prize Rs.3500/-
02898 06531 23549 35176 41435
55297 77717 84635 89789 94808
4th Prize Rs.200/-
0490 0602 0844 1054 1337 4950 6838
8604 8979 9615
5th Prize Rs.100/-
0475 3375 3589 3766 4090 4956 6600
6630 6834 9372
6th Prize Rs.50/-
0031 1411 2947 4651 5797 6828 8553
0265 1553 3161 4691 5842 6984 8639
0437 1711 3495 4699 5864 7161 8958
0472 2147 3724 4772 5945 7191 9043
0637 2284 3737 4905 6179 7277 9152
0646 2348 3976 4937 6249 7380 9440
0729 2379 3989 4948 6278 7592 9523
0760 2431 4111 5029 6304 7621 9533
0767 2490 4130 5106 6417 7642 9969
0849 2694 4294 5155 6418 7774 9998
0963 2705 4335 5304 6565 8239
0981 2804 4383 5385 6671 8240
1002 2846 4476 5596 6680 8315
1102 2871 4535 5612 6811 8321
1334 2929 4590 5681 6821 8540

DAY - VAIRAM SERIES Dr No:99
1st Prize Rs.50000/- 237591
2nd Prize Rs.7000/- 69617
3rd Prize Rs.3500/-
00376 15441 17757 62592 68961
71211 77881 80062 87848 95036
4th Prize Rs.200/-
0153 1490 2611 3076 3110 4290 7669
8888 9429 9948
5th Prize Rs.100/-
0636 1133 1462 2011 3890 4440 4745
5286 7924 9890
6th Prize Rs.50/-
0008 1729 3348 5067 6218 7175 9453
0015 1827 3403 5124 6261 7322 9495
0048 1900 3500 5227 6280 7373 9611
0080 1923 3576 5250 6298 7725 9618
0203 1993 3796 5332 6303 7963 9646
0286 2326 3799 5341 6420 8001 9666
0383 2339 3957 5418 6556 8075 9725
0389 2457 4215 5436 6734 8173 9834
0414 2583 4441 5520 6746 8212 9921
0452 2662 4618 5578 6774 8325 9950
0787 2679 4744 5703 6806 8563
0912 2709 4765 5709 6831 8641
1530 2982 4839 5805 6936 9230
1708 3109 4995 5850 7005 9400
1724 3246 5007 6111 7062 9440

NALLANERAM MANI GAME THURSDAY
DrawDate on:23/05/24

DAY - NALLANERAM SERIES Dr No:240
1st Prize Rs.50000/- 129804
2nd Prize Rs.7000/- 27017
3rd Prize Rs.3500/-
40138 48834 49718 63588 65408
69351 73329 73847 88161 93148
4th Prize Rs.200/-
1162 1227 1899 4977 5131 6086 6966
7769 8677 9590
5th Prize Rs.100/-
0199 0493 0821 1289 1871 2221 4228
5405 5445 7436
6th Prize Rs.50/-
0302 1319 3074 3646 5221 7310 8857
0384 1386 3124 3873 5460 7528 9096
0411 1476 3131 3997 5592 7529 9144
0425 1499 3219 4391 5744 7581 9175
0552 1584 3262 4555 5759 7618 9242
0662 1637 3264 4626 5761 7669 9419
0663 1760 3314 4726 5858 7673 9491
0741 2340 3319 4779 6304 7743 9534
0799 2458 3383 4818 6412 8014 9604
0836 2568 3401 4838 6515 8036 9987
0840 2610 3461 4870 6749 8258
0879 2617 3539 4912 6911 8331
0917 2830 3548 4974 6961 8380
1267 3007 3638 4981 7085 8532
1306 3021 3642 5092 7207 8562

DAY - MANI SERIES Dr No:99
1st Prize Rs.50000/- 237758
2nd Prize Rs.7000/- 07209
3rd Prize Rs.3500/-
02205 21764 38298 50563 54376
71516 78792 79203 85829 95561
4th Prize Rs.200/-
0530 1876 1923 4322 4597 4787 5275
5819 6450 9431
5th Prize Rs.100/-
1196 2244 2507 2738 3001 3559 5926
6260 8671 9116
6th Prize Rs.50/-
0116 2008 3702 4992 6279 7164 8920
0165 2148 3712 5005 6403 7624 8989
0535 2180 3713 5073 6465 7811 9166
0780 2405 3724 5084 6534 7837 9227
0933 2454 3777 5177 6547 7966 9245
0964 2478 3857 5242 6698 8156 9350
0970 2504 3921 5261 6717 8251 9459
0977 2760 3930 5338 6762 8462 9634
1110 2954 4022 5385 6857 8492 9678
1186 2976 4053 5406 6933 8551 9767
1228 3254 4260 5464 6937 8606
1272 3361 4799 5651 7006 8655
1286 3374 4818 5759 7015 8776
1408 3438 4958 6068 7041 8784
1536 3696 4973 6198 7053 8862

KUMARAN VISHNU FIRE THURSDAY
DrawDate on:23/05/24

DAY - KUMARAN SERIES Dr No:240
1st Prize Rs.50000/- 662824
2nd Prize Rs.7000/- 58269
3rd Prize Rs.3500/-
01545 14793 21358 25191 28313
49595 59720 72807 88418 93528
4th Prize Rs.200/-
1221 1330 1820 2776 4109 5255 5276
6116 7612 9773
5th Prize Rs.100/-
0402 0641 0799 1586 1844 1858 3870
6431 6691 7310
6th Prize Rs.50/-
0147 1676 3725 5174 6814 7926 9419
0343 1867 3781 5293 6912 7952 9446
0702 1949 3893 5295 6941 7970 9474
0792 2289 4067 5492 7138 7995 9531
0873 2384 4074 5516 7205 8177 9541
0914 2488 4077 5729 7216 8222 9636
1007 2506 4391 5850 7232 8431 9644
1105 2538 4408 5951 7409 8504 9879
1157 2897 4512 6023 7542 8537 9933
1174 3022 4530 6030 7615 8541 9972
1186 3075 4598 6165 7628 8626
1397 3185 4802 6219 7678 8764
1408 3210 4964 6249 7840 8981
1547 3433 5025 6307 7899 9114
1582 3691 5056 6402 7907 9317

DAY - VISHNU SERIES Dr No:240
1st Prize Rs.50000/- 642317
2nd Prize Rs.7000/- 73280
3rd Prize Rs.3500/-
01908 03824 03877 11169 28259
34271 47143 48169 52318 67274
4th Prize Rs.200/-
1020 2220 4372 4593 4866 5271 5724
7282 7452 9312
5th Prize Rs.100/-
0740 0802 1237 3003 6068 7698 8354
9090 9589 9634
6th Prize Rs.50/-
0010 1112 2643 4822 6025 7340 8749
0080 1240 2680 4834 6091 7413 8769
0137 1250 3070 5019 6191 7497 8797
0219 1522 3085 5082 6246 7534 8844
0335 1653 3135 5338 6376 7537 9143
0416 2005 3149 5403 6460 7906 9228
0454 2119 3233 5425 6851 7927 9259
0495 2153 3645 5525 6852 8065 9263
0497 2224 3740 5630 6882 8094 9378
0711 2262 3842 5639 6932 8114 9532
0874 2377 3933 5661 6946 8139
0990 2382 4212 5777 6978 8211
1019 2498 4238 5904 7025 8223
1073 2508 4315 5975 7171 8235
1085 2589 4805 5999 7251 8350

SWARNALAXMI LION SILVER THURSDAY
DrawDate on:23/05/24

SWARNALAXMI SERIES Dr No:240
1st Prize Rs.50000/- 173831
2nd Prize Rs.7000/- 84955
3rd Prize Rs.3500/-
16211 27629 38632 49710 51615
51924 62664 73227 84293 95534
4th Prize Rs.200/-
0709 1465 2568 4274 4408 5458 5658
6113 7531 8233
5th Prize Rs.100/-
0242 2804 3983 4015 4552 5157 5666
6654 7647 9995
6th Prize Rs.50/-
0041 1892 3461 4397 5639 6683 8928
0197 2116 3517 4454 5645 6697 9135
0334 2416 3585 4754 5679 6811 9265
0421 2557 3602 4839 5729 6835 9387
0924 2628 3666 4846 6061 7255 9431
0941 2776 3668 4869 6096 7425 9457
0953 2917 3776 4925 6111 7483 9488
1014 3070 3833 5297 6196 7668 9834
1224 3077 3940 5348 6213 7756 9871
1227 3081 3959 5410 6316 7764 9886
1248 3110 4022 5450 6324 7948
1339 3207 4098 5467 6501 7986
1432 3218 4210 5518 6507 8166
1731 3387 4265 5537 6597 8369
1811 3413 4326 5625 6606 8505

DAY - LION SERIES Dr No:99
1st Prize Rs.50000/- 237602
2nd Prize Rs.7000/- 37967
3rd Prize Rs.3500/-
15400 15801 26315 37381 48760
59296 61728 72967 83997 94358
4th Prize Rs.200/-
0946 1690 3727 4096 5204 5217 7861
7885 8157 9514
5th Prize Rs.100/-
0933 1436 2106 2305 2563 3406 4111
6137 6841 9321
6th Prize Rs.50/-
0000 1781 3669 4900 5706 7608 9393
0008 1821 3696 4963 5724 7773 9437
0138 1926 3842 4976 6312 7807 9461
0143 2032 3938 5017 6392 7907 9609
0159 2034 4033 5056 6419 8070 9625
0237 2067 4142 5110 6789 8153 9664
0381 2200 4216 5388 6845 8378 9708
0540 2390 4359 5389 7041 8453 9792
0717 2638 4516 5468 7049 8483 9866
0795 2692 4606 5499 7052 8601 9973
0944 2741 4632 5505 7086 8612
0999 2903 4683 5507 7140 8716
1010 3300 4753 5616 7170 8879
1251 3301 4772 5673 7350 8961
1584 3433 4789 5684 7478 9322

# కెమికల్ ఫ్యాక్టరీలో పేలుడు

## ఎనిమిది మందిమృతి, 25 మందికి గాయాలు

థాణె, మే 23: ముంబయి సమీపంలోని థాణేసరిహద్దులో డోంబివాలిలో ఒక ఫ్యాక్టరీలో లేచిన మంటల్లో అనేకమంది చిక్కుకున్నారు. ఎంఐడిసి ఫేజ్2లో ఉన్న కెమికల్‌ఫ్యాక్టరీనుంచి మంటలు దట్టమైన పొగలు రావడంతో అనేకమంది చిక్కుకుని ఊపిరాడక సతమతం అయ్యారు. ఆరుగురు చనిపోగా 25 మంది తీవ్ర గాయాలపాలయినట్లు తేలింది. ఫ్యాక్టరీలో మూడుసార్లు పేలుడు సంభవించిందని చెప్పిన మహారాష్ట్ర డిప్యూటిసిఎం ఇప్పటివరకూ ఎనిమిది మందిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చినట్లు తెలిపారు. అమూఏదాన్ కెమికల్ కంపెనీలో ఈ ప్రమాదంచోటుచేసుకుంది. గాయాలపాలయిన వారిని సమీపంలోని ఆసుపత్రుల్లో చేర్చి చికిత్స చేయిస్తున్నట్లు డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవిస్ తెలిపారు. ఎన్డీఆర్‌ఎఫ్, టిడిఆర్‌ఎఫ్, అగ్నిమాపక సిబ్బంది వెంటనే ప్రమాదస్థలానికి చేరుకుని సహాయక చర్యల్లో పాల్గొన్నారు. మొత్తం 15 శకటాలు మంటలను ఆర్పేందుకు కృషిచేస్తున్నాయి. మంటలు అదుపులోకి రావడానికి కనీసం నాలుగైదు గంటలకుపైగా పడుతుందని చెపుతున్నారు. ఈ మంటల ప్రభావంతో పరిసరాల్లోని ఇళ్ల కిటికీలు కూడా ధ్వంసం అయ్యాయి. పక్కనే ఉన్న మరో రెండు భవనాలకు మంటలు వ్యాపించాయి. మరో కార్‌షోరూంకు కూడా వ్యాపించినట్లు అధికారులు తెలిపారు. మధ్యాహ్నం 1.40 గంటలకు తమకు సమాచారం అందిందని వెంటనే ఆప్రాంతానికిచేరుకున్నట్లు అగ్నిమాపక శాఖ అధికారులు తెలిపారు. అనేక వాహనాలు, ఇళ్లకూడా ఈ పేలుడు ధాటికి ధ్వంసం అయ్యాయని తేలింది.

# నగరాలు కనుమరుగు!

>> నగరం ఏడాదికి 6.7 అంగుళాలచొప్పున కుచించుకుపోతోంది. దీనికి కారణం భూగర్భ జలాలను ఎక్కువ పంపించేయడంవల్లనేనని తెలుస్తోంది. 2050 నాటికి ఈ నగరం సముద్రంలోనే ఉండవచ్చని అంచనా. నైజీరియాలోని నాగోస్ నగరం కూడా ఇదే కోవకు చెందినదే. ఎక్కువగా కోస్తా కోతకు గురవుతోంది. సముద్ర మట్టాలుపెరిగిపోతున్నాయి. ప్రపంచ ఉష్ణోగ్రతల వేడి కూడా ఆఫ్రికా నగరంలోని అతిపెద్ద నగరానికి కోతముప్పు ఎదురయింది. ఇక అమెరికాలోని టెక్సాస్‌లోనిహూస్టన్‌నగరం కూడా ఇదేస్థితిలో ఉంది. ఏడాదికి రెండు అంగుళాలు చొప్పున కుచించుకునిపోతున్నట్లు నిపుణులు అంచనా వేసారు. ఇటీవల ఎదుర్కొన్న ఉపద్రవాలు కూడా ముఖ్యకారణం. హార్వే తుపాను సుమారు 1.35 లక్షల ఇళ్లను ధ్వంసంచేసింది. బంగ్లాదేశ్ లోని ధాకా నగరంకూడా కోతకు గురవుతోంది. విడుదలవుతున్న ఉద్గారాల్లో 0.3శాతం వాతావరణ మార్పులకు దోహదంచేస్తున్నాయి. బంగ్లాదేశ్ భూవిస్తీర్ణంలో 17శాతం సముద్ర వరదలతోనే నిండిపోతున్నాయి. దీనివల్ల 2050 నాటికి 18 మిలియన్ల జనాభాకు భూమిలేనిపరిస్థితి ఎదురవుతుందని అంచనా. ఇక ఇటలీలోని వెనిస్‌నగరం కూడా ఇదేకోవకు వస్తోంది. ప్రతి ఏటా కూడా 0.08 అంగుళాలు కుచించుకుని పోతున్నది. అలాగే వర్జీనియా బీచ్‌లో కూడా కోత పరిస్థితి మరింతగా ఉండటంతో రానురాను ఈ ప్రాంతం కనుమరుగయ్యే ప్రమాదంఉందని అంచనా. థాయిలాండ్‌లోని బ్యాంకాక్‌నగరం అయితే ఒక సెంటీమీటరు చొప్పునప్రతిఏటా కుచించుకుని పోతోంది. లూసియానారాష్ట్రంలోని న్యూ ఓర్లీన్స్‌కూడా ఇలాగే రెండు అంగుళాలు చొప్పున కరిగిపోతున్నట్లు శాస్త్రవేత్తలు గుర్తించారు. న్యూ ఓర్లీన్స్‌లోని కొన్ని ప్రాంతాలు సముద్రమట్టానికి 15 అడుగుల దిగువన ఉన్నాయి. నెదర్లాండ్స్‌లోని రోట్టర్‌డామ్ ఇప్పటికే సముద్రమట్టానికి దిగువన ఉంది. సముద్రమట్టం పెరిగిందంటే రానున్న కాలంలో ఈనగరం కనుమరుగవుతుందని హెచ్చరికలు కూడా ఉన్నాయి. మధ్యధరాసముద్రం ఉన్న ఈజిప్టులోని అలెగ్జాండ్రియా నగరం రెండు అడుగులమేర ఇప్పటివరకూ కుచించుకుని పోయిందని అంచనా. అలాగే అమెరికాలోని ఫ్లోరిడాకు కూడా ఈ ముంపు ముప్పుకారణంగా నగరం మరింత కోతకు గురవుతోందని, రానున్న కాలలో ఇవి అంతర్థానం అయ్యే ప్రమాదం కూడా ఉందని శాస్త్రవేత్తలు నివేదికలుఅందించారు.

# తిరుమలనుంచి వస్తూ లారీని ఢీకొన్న కారు

>> అక్కడ మొక్కు తీర్చుకొని తిరిగి వస్తుండగా దుత్తలూరు సమీపంలోని ఇటుక బట్టీల వద్దకు వచ్చేసరికి మార్కాపురం నుంచి చిత్తురుకు పాలతో వస్తున్న లారీని వేగంగా ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో కారు నడుపుతున్న సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ పాలగిరి వెంకటేశ్వర్లు రెడ్డి అక్కడికక్కడే మృతి చెందాడు. కారులో ఉన్న మృతుని భార్య మంజులత,తండ్రి సుబ్బారెడ్డి,తల్లి నారాయణమ్మ,అక్క కొడుకు అభినందన్ రెడ్డి తీవ్ర గాయాలయ్యాయి.మృతునికి గత ఐదు నెలల క్రితమే వివాహం అయినట్లు బంధువులు తెలిపారు.కారు వేగంగా ఢీకొనడంతో కారు నుజ్జు నుజ్జు అయ్యింది.వెంకటేశ్వర్లు రెడ్డి డ్రైవింగ్ సీట్లోనే ఇరుక్కుపోయాడు.పోలీసులకు సమాచారం అండడంతో ఎస్సై ఉమాశంకర్ తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని స్థానికుల సహాయంతో అతి కష్టం మీద బయటకు తీశారు.తీవ్ర గాయాలైన మిగిలిన నలుగురిని ఉదయగిరి ప్రభుత్వ వైద్యశాలకు 108లో తరలించారు.వారి పరిస్థితి విషమంగా ఉండడంతోమెరుగైన వైద్యం కోసం నెల్లూరుకు తరలించారు.జరిగిన సంఘటనపై కేసు నమోదు చేసి చేస్తున్నట్లు ఎస్సై ఉమాశంకర్ తెలిపారు.

# తుఫాను హెచ్చరిక

>> ష్టంగా నేటి నుంచి రెండు రోజుల పాటు తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురిసే అవకాశముందని భారత వాతావరణ విభాగం (ఐఎండి) సూచించింది. ఎపిలో ఇప్పటికి ఎండలు మండుతున్నాయి.

## వారం - వర్జ్యం

తేది : 24-05-2024, శుక్రవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
వైశాఖమాసం, ఉత్తరాయనం,
వసంత ఋతువు, శుక్లపక్షం,
బ.పాడ్యమి రా.7.25
అనూరాధ ఉ.10.09
వర్జ్యం మ.3.51-5.29
దు.ఉ.8.18-9.10, 2) 12.39-1.31
శుభసమయం ఉ.4.30-5.30
సా.5.40-6.20
రాహుకాలం - ఉ.10.30-12.00

## వార్తాఫలం

**మేషం :** సోదరుల నుండి కీలక సమాచారం అందుకుంటారు. ఆస్తి వివాదాలు పరిష్కారమవుతాయి.

**వృషభం :** ఊహించని ఆవకాశాలు లభిస్తాయి. స్వల్ప ధనలాభం పొందుతారు.

**మిథునం:** ప్రముఖులతో పరిచయాలు ఏర్పడతాయి. నూతన విద్యలపై ఆసక్తి కలిగివుంటారు.

**కర్కాటకం :** వృత్తి, వ్యాపారాలలో ప్రోత్సాహం లభిస్తుంది. అనుకోని విధంగా ఆర్థిక లాభాలు పొందుతారు.

**సింహం :** ప్రయాణాలు లాభసాటిగా సాగుతాయి. అనుకోని అతిథుల నుండి కీలక సమాచారం అందుకుంటారు.

**కన్య :** ఋణబాధల నుండి విముక్తి చెందుతారు. కొత్త కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**తుల :** ఆస్తి వివాదాలు పరిష్కారమై లబ్ది పొందుతారు. స్వల్ప ధనలాభ సూచనలు.

**వృశ్చికం:** పాత మిత్రులను కలిసి ఉల్లాసంగా గడుపుతారు. వస్తులాభం పొందుతారు.

**ధనుస్సు:** ఆస్తి వివాదాలు పరిష్కారమవుతాయి. బంధువుల ద్వారా విలువైన సమాచారం అందుకుంటారు.

**మకరం :**మిత్రుల సలహాలు తీసు కుంటారు ఋణాలు కొంతవరకు తీరుస్తారు. వివాదాలకు దూరంగా వుండడం చెప్పదగిన సూచన.

**కుంభం :** ఆఆకస్మిక ప్రయాణాలు లాభిస్తాయి. నూతన విద్యలపై ఆసక్తి కలిగి వుంటారు.

**మీనం :** మిత్రులను కలిసి సంతోషంగా గడుపుతారు. వాహన సౌఖ్యం పొందుతారు.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

## 'రేవ్'లో పాల్గొన్న ఇద్దరు నటుల్లో డ్రగ్స్ పాజిటివ్

**బెంగళూరు, మే 23 ,ప్రభాతవార్త ప్రతినిధి:** బెంగళూరు శివారులోని సింగేనహళ్లి అగ్రహార వద్ద జిఆర్ ఫారం హౌసులో జరిగిన రేవ్‌పార్టీకి హాజరైన తెలుగు సినీతారల్లో ఇరువురికి మాదకద్రవ్యాలను సేవించినట్లు రక్త పరీక్షల్లో నిర్ధారణ కావటంతో బెంగళూరు సిసిబి పోలీసులు ఈ ఇరువురు తారలకు నోటీసులు జారీచేసేందుకు సిద్ధమయ్యారు. బెంగళూరులో గురువారం ఈమేరకు సిసిబి పోలీసులకు తెలుగు క్యారెక్టర్ యాక్టర్ హైమ, మరో నటి ఆషి రాయ్‌ల రక్తం నమునాల పరీక్షల నివేదిక అందటంతో పోలీసు అధికారులకు ఈ ఇరువురు నటులకు నోటీసులు ఇచ్చి విచారణకు హాజరుకావాలని ఆదేశించనున్నారు. నటి హైమ హెయిర్‌ఫాలికల్ టెస్ట్‌లో పాజిటివ్ అని రిపోర్టు రావటంతో ఆమె కూడా డ్రగ్స్ తీసుకున్నట్లు రుజువైంది. ఈ రేవ్‌పార్టీలో సింథటిక్ డ్రగ్స్‌ను వాడినట్లు సమాచారం అందింది. నగర సిసిబి పోలీసులు ఇవాళ నాగబాబు, రణధీర్, సిద్ధిక్‌లను తమ కస్టడీకు తీసుకుని విచారణ జరుపుతున్నారు.

## రాష్ట్రంలో రైల్వే భద్రతా పనులు పలు రైళ్లు రద్దు

**గుంతకల్లు రైల్వే, మే 23 ప్రభాతవార్త** రాష్ట్రంలోని దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్‌లో జరుగుతున్న రైల్వే భద్రతా పనుల కారణంగా గుంటూరు-విజయవాడ-విశాఖపట్నం-గుంటూరు ప్రధాన రైలు మార్గంలో అనేక రైలు సర్వీసులను ఈ నెల 27 నుంచి జూన్ 23 వరకు రద్దు చేసినట్లు రైల్వే వర్గాలు తెలిపాయి. ఈ నెల 27 నుంచి జూన్ 22 వరకు మచిలీపట్నం నుంచి విశాఖపట్నం బయల్దేరే నెంబర్ 17219 విశాఖపట్నం ఎక్స్‌ప్రెస్‌ను రద్దు చేశారు. అలాగే ఈ నెల 28 నుంచి జూన్ 23 వరకు విశాఖపట్నం నుంచి మచిలీపట్నంకు బయల్దేరే నెంబర్ 17220 మచిలీపట్నం ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 27 నుంచి 22 వరకు గుంటూరు నుంచి విశాఖపట్నం బయల్దేరే నెంబర్ 17239 సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌ను ఈ నెల 28 నుంచి జూన్ 23 వరకు విశాఖపట్నం నుంచి గుంటూరుకు బయల్దేరే నెంబర్ 17240 సింహాద్రి ఎక్స్‌ప్రెస్ సర్వీసులను రద్దు చేశారు. ఈ నెల 27 మనుంచి 22 వరకు గుంటూరు నుంచి రాయగడకు బయల్దేరే నెంబర్ 17243 రాయగడ ఎక్స్‌ప్రెస్‌తోపాటు, ఈ నెల 28 నుంచి జూన్ 23 వరకు రాయగడ నుంచి గుంటూరుకు బయల్దేరే నెంబర్ 17244 గుంటూరు ఎక్స్‌ప్రెస్‌లను రద్దు చేశామన్నారు. విశాఖపట్నం-గుంటూరు-విశాఖపట్నంల మధ్య తిరిగే నెంబర్ 22701/02 డబుల్ డెక్కర్ ఉదయ్ ఎక్స్‌ప్రెస్ సర్వీసులను ఈ నెల 27 నుంచి 23 వరకు రద్దు చేశారు. 22708 డబుల్ డెక్కర్ ఎక్స్‌ప్రెస్‌ను, ఈ నెల 28 న ఉంచిజూన్ 23 వరకు విశాఖపట్నం నుంచి తిరుపతికి బయల్దేరే నెంబర్ 22707 ఎక్స్‌ప్రెస్‌లను రద్దు చేశామన్నారు. ఈ నెల 27 నుంచి జూన్ 23.06.2024 వరకు రాజమండ్రి-విశాఖపట్నం-రాజమండ్రిల మధ్య తిరిగే నెంబర్ 07466/67 మెమో ప్యాసింజర్ రైళ్లను రద్దు చేశారు.

## గురువుకు హోమాలు, అభిషేకాలు భక్తుల సంబరాలు

**శ్రీకాళహస్తి,మే 23 ప్రభాతవార్త** రాష్ట్రంలో ఎన్నికలు ముగిసాయి. ఫలితాల కోసం ఎదురు చూస్తున్నారు నాయకులు. అయితే ఎన్నికల్లో ఓటర్లకు వచ్చిన సొమ్ములతో పుణ్యక్షేత్రాల దర్శనాలలో ఆలయాలు కిట కిట లాడు తున్నాయి. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తీశ్వ రాయంలో రద్దీ పెరిగింది. ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని దర్శనానికి పరుగులు తీస్తున్నారు. ఇక వేసవి సెలవులతో విద్యార్థులు వారి తల్లిదండ్రులు, అన్ని పరీక్షా ఫలితాలు వెలువడటంతో భక్తి భావంతో వాయులింగేశ్వ రుని దర్శనానికి పరుగులు తీస్తున్నారు. దాంతో శ్రీకాళహస్తీశ్వరాలయం భక్తులతో కిట కిట లాడింది. శ్రీకాళహస్తీశ్వ రాలయంలో వెలసిన పరివారదేవతలకు ఒక్కొక్క రోజు ఒక్కొక్క దేవునికి పూజలు, విశేష అభిషేకాలు నిర్వహిస్తు న్నారు. పంచభూత లింగాల్లో వాయులిం గేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్న భోళాశంకరుని సన్నిధికి భక్తులు తండోపతండాలుగా కదలి వస్తున్నారు. నిత్యపూజలతో విరాలజిల్లుతున్న ఆలయంలో అడుగుపెట్టి పునీతులౌతున్నారు. కాశిలో మునక శ్రీకాళహస్తిలో అడుగుపెట్టడం ముక్తికి మార్గంగా భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తి ప్రధాన ఆలయం కంచుగడప వద్దకు అడుగుపెట్టగానే గురువు దర్శనభాగ్యం లభిస్తుంది. శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చిన భక్తులు స్వామి అమ్మవార్ల ప్రధాన ఆలయం కంచుగడప నుంచి ప్రవేశిస్తే మొదట దర్శనమిచ్చేది గురుదక్షిణామూర్తి. ఇక్కడి క్షేత్రపాలకుడు గురుదక్షిణామూర్తియే అంటారు. ఈ నేపథ్యంలో ఇక్కడ గురుసంక్రమణ సందర్భంగా ప్రత్యేక పూజలు,అభిషేకాలు నిర్వహించటం ఆనవాయితి. అలాగే ప్రతి గురువారం స్వామి వారికి షోడషాభిషేకాలు నిర్వహించటం నిత్య పూజలుగా ఏర్పాటు చేసారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిత్యం ధార్మిక కార్యక్రమాలతో పునీతమౌతుంది.

## జగన్, కెఏపాల్ ప్రకటనలు ఒకటే!



- రాష్ట్రంలో టిడిపి కూటమి విజయం ఖాయం
- చంద్రబాబు ప్రమాణ స్వీకారం అమరావతిలోనే
- నరసాపురం ఎంపి కనుమూరి రఘురామ కృష్ణరాజు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 23, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి 125 పైచిలుకు స్థానాల్లో విజయం సాధించి ప్రభుత్వం ఏర్పాటు చేయబోతుందని నరసాపురం ఎంపీ ఉండి నియోజకవర్గ టీడీపీ అభ్యర్థి కనుమూరి రఘురామ కృష్ణం రాజు (ఆర్.ఆర్.ఆర్ ) ధీమా వ్యక్తం చేశారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం, ఆత్రేయపురం మండలాల్లో గురువారం ఆయన పర్యటించారు. కోనసీమ తిరుమలగా ప్రసిద్ధి చెందిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. అలాగే రావులపాలెంకు చెందిన టీడీపీ నాయకులు, ఆత్రేయపురం మండల టీడీపీ అధ్యక్షుడు ముదునూరి వెంకట్రాజు నివాసాల్లో కొద్దిసేపు పార్టీ శ్రేణులతో కలిసి ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆత్రేయపురంలో ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్ 175 నియోజకవర్గాల్లో వైసీపీ గెలుపొందుతుందని చేసున్న ప్రకటనలపై సెటైర్స్ వేశారు. కేఏ పాల్ కూడా విశాఖపట్నంలో 10 లక్షల మెజార్టీతో ఎంపీగా గెలుస్తానని, తమ పార్టీకి 150పైన సీట్లు వస్తాయని చెబుతున్నారని, అలాగే జగన్ కూడా చెబుతున్నారని ఎద్దేవా చేశారు. వీరిద్దరూ కూడా వైజాగ్‌లో ప్రమాణ స్వీకారం చేస్తామని చెబుతున్నారని దీనిని బట్టి ప్రజలు అర్థం చేసుకోవాలన్నారు. ఖచ్చితంగా 125 పైచిలుకు స్థానాల్లో కూటమి విజయం ఖాయమన్నారు. వైసీపీ మాదిరిగా 175కి 175 స్థానాలు వస్తాయనే పిచ్చి మాటలు తాను మాట్లాడనని, వివిధ సర్వేల ప్రకారమే కూటమి గెలిచే స్థానాలను చెబుతున్నానని అన్నారు. రాత్రి 12 గంటల వరకు జరిగిన పోలింగ్ ప్రభుత్వంపై ఉన్న వ్యతిరేకతకు నిదర్శనం అన్నారు. మరి జగన్, పాల్ ప్రమాణ స్వీకారం మెంటల్ ఆసుపత్రిలో చేస్తారో, ఎక్కడ చేస్తారో వారికే తెలియాలన్నారు. వారు ముహూర్తం పెట్టుకుని చేసేది మాక్ ప్రమాణం అని ఎద్దేవా చేశారు. చంద్రబాబు నాయుడు రాష్ట్ర ముఖ్యమంత్రిగా అమరావతిలోనే ప్రమాణ స్వీకారం చేయనున్నారని, జూన్ 9వ తేదీన, మరొక రోజా అనేది ఫలితాల అనంతరం ప్రకటిస్తారని చెప్పారు. రిగ్గింగ్ ఆపడానికి మాచర్లలో పెన్నెల్లి రామకృష్ణారెడ్డి పోలింగ్ బూత్‌కి వెళ్లారని వైసిపి నేతలు చెబుతున్నారని, అలా అయితే పారిపోవాల్సిన అవసరం ఏముందని ప్రశ్నించారు. ఈవిఎం పగల గొడుతున్న వీడియోలు ఫేక్ అని అంబటి రాంబాబు అంటున్నారని, అలా అయితే నిరూపించాలని సూచించారు. ప్రజలకు వాస్తవాలు తెలుసని, ఇవన్నీ వైసీపీ ఓటమి చెందాకా కారణాలుగా చెప్పడానికి నాయకులు చేస్తున్న ప్రయత్నాలని అన్నారు. ప్రభుత్వంలో మీరు స్పీకర్‌గాని, హోంమంత్రిగాని కావచ్చు అని ఊహాగానాలు వినిపిస్తున్నాయని, విలేఖరుల ప్రశ్నకు సమాధానంగా అదంతా చంద్రబాబు ఇష్టమని అన్నారు. అవినీతికి పాల్పడిన వైసీపీ నాయకులపై చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వాడపల్లి దేవస్థానం మాజీ చైర్మన్ కరుటూరి నరసింహారావు, తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## వేసవిసెలవులతో వెంకన్న దర్శనానికి 20గంటలు



**తిరుమల,మే 23ప్రభాతవార్తప్రతినిధి:** వేసవి సెలవులు కొనసాగుతుండటంతో సెలవుల్లో దేశం నలుమూలల నుండి భక్తులు వేంకటేశ్వర స్వామి దర్శనానికి తరలివస్తున్నారు. భారీగా భక్తులు గురువారం తమిళనాడు, కర్నాటక, తెలుగురాష్ట్రాలు, మహారాష్ట్రనుండి రావడంతో తిరుమలలోని వైకుంఠమ్ 1,2 క్యూ కాంప్లెక్స్‌లు, నారాయణగిరి షెడ్లు వరకు చేరారు. సాధారణ సర్వదర్శనానికి 20గంటలు సమయం కేటాయిస్తున్నారు. సర్వదర్శనం టైమ్‌స్లాట్ టోకెన్లు భక్తులకు 10గంటలు సమయం పడుతుండగా ప్రత్యేక ప్రవేశ దర్శనాల భక్తులకు ఐదు గంటలు సమయం కేటాయిస్తున్నారు. శ్రీవారి సేవకులతో భక్తులకు నిరంతరాయంగా అన్నప్రసాదాలు, పాలు, టీ పంపిణీ చేస్తున్నారు. సాయంత్రం వరకు 48వేలమంది భక్తులకు మహాలఘు దర్శనం చేయించారు.



మెమొరాండం సమర్పిస్తున్న దృశ్యం

## మూడు సంవత్సరాల వేతనాలు వెంటనే విడుదల చేయాలి

### ఆంధ్రప్రదేశ్ విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్ అసోసియేషన్

**అమరావతి, మే 23, ప్రభాత'వార్త' :** రాష్ట్రంలో పనిచేస్తున్న బిఎల్‌ఓలకు ఇచ్చే గౌరవ వేతనం గత మూడు సంవత్సరాల నుండి ఇవ్వలేదని వెంటనే రు.18వేలు నిధులు వెంటనే విడుదల చేయాలని ఆంధ్రప్రదేశ్ విలేజ్ రెవెన్యూ ఆఫీసర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు భూపతిరాజు రవీంద్రరాజు, రాష్ట్ర ఉపాధ్యాక్షులు మిరియాల లక్ష్మి నారాయణ తదితర నేతలు కోరారు. ఈ మేరకు తాము గురువారం సచివాలయంలో రాష్ట్ర అదనపు ప్రధాన ఎన్నికల అధికారి పి కోటేశ్వరరావుకు ఈ మేరకు వినతిపత్రం అందించారు. అలాగే ఈ సాధారణ ఎన్నికల్లో ఒక్కో పోలింగ్ స్టేషన్‌లో రు.10వేలు ఖర్చులు పెట్టుకున్న బిఎల్‌వోలకు వెంటనే ఆ మొత్తం ఏమాత్రం తగ్గకుండా ఇచ్చేలా చర్యలు తీసుకోవాలన్నారు. గ్రేడ్2 విఆర్‌ఓల ప్రొబేషన్‌కు సంబంధించి గవర్నమెంట్ మెమో ఇచ్చి సుమారు మూడు నెలలవుతున్నా జిల్లా అధికారులు ఆ ప్రొబేషన్ డిక్లేర్ చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, వెంటనే వారందరికి ప్రొబేషన్ డిక్లేర్ చేయాలని సిసిఎల్ఏ అధికారులను కోరారు. 111 జిఓ 417 ఇఓ ప్రకారం కారుణ్య నియామకాల ద్వారా నియామకమైన వారికి సర్వే ట్రైనింగ్, సర్వే ఎగ్జాంస్ నిర్వహించనందున వారందరికి వెంటనే ప్రొబేషన్ డిక్లేర్ చేయాలని కోరారు. కార్యక్రమంలో అసోసియేషన్ నేతలు మిరియాల లక్ష్మి నారాయణ, బాలాజీ రెడ్డి, హనుమంతు, లక్ష్మి నారాయణలు పాల్గొన్నారు.

## కమనీయంగా వేదాద్రి యోగానంద లక్ష్మీ నరసింహస్వామి కల్యాణమహోత్సవం

**జగ్గయ్యపేట, మే 23, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం వేదాద్రి గ్రామంలో పవిత్ర కృష్ణానది ఒడ్డున కొలువుతీరిన స్వయంభూ శ్రీపంచనారసింహ క్షేత్రంలో శ్రీయోగానంద లక్ష్మీ ్మనరసింహస్వామి వారి కళ్యాణమహోత్సవం పండు వెన్నెల్లో కన్నుల పండువగా శోభాయమానంగా జరిగింది. ఆలయ వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ వెలగపూడి ఇందిరాదత్తు ఆధ్వర్యంలో బుధవారం రాత్రి గం.11లకు ఎదురు కోలోత్సవం అనంతరం గం.12లకు సర్వాంగ సుందరంగా అలంకరించిన పరిమళ పుష్పాలంకృతమైన కళ్యాణ వేదికపై శోభిల్లుతూ కొలువుతీరిన శ్రీభూనీళ రాజ్యలక్ష్మి ్మ, చెంచులక్ష్మి ్మ సమేత శ్రీయోగానంద లక్ష్మీ ్మనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవం పరాంకుశం వాసుదేవాచార్యుల యాజ్ఞికంలో దేవస్థాన అర్చకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉభయ తెలుగు రాష్ట్రాల నుండి పెద్ద సంఖ్యలో కుటుంబాలతో తరలివచ్చిన భక్తులు శ్రీస్వామివారి కళ్యాణాన్ని తిలకించి ఆనందపారవశ్యులయ్యారు. కళ్యాణాంతరం తెల్లవారుఝామున శ్రీస్వామివారికి గజవాహన సేవ నిర్వహించారు. ఈవేడుకను దేవాదాయశాఖ సహాయ కమిషనర్ కె శాంతి, కెసిపి సంస్థ నుండి శ్రీనివాస్, రామ్‌ప్రసాద్, ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను సతీమణి సామినేని విమలాభాను తదితరులు పాల్గొన్నారు. ట్రస్టీ డాక్టర్ ఇందిరాదత్తు పట్టు వస్త్రాలు, ముత్యాల తంబ్రాలు, పుష్పాలు, పూలమాలలు, కళ్యాణ పూజా సామగ్రి సమర్పించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు వాటిల్లకుండా మజ్జిగ, మంచినీరు, జల్లు స్నానాల ఏర్పాట్లను దేవస్థాన కార్యనిర్వహణాధికారిణి శిరవరపు హేమలతాదేవి పర్యవేక్షించారు. అయితే కెసిపి సిమెంట్స్ యాజమాన్యంవారు భక్తులు ప్రసాదాలు, మంచినీరు, అన్నప్రసాదం ఏర్పాటుచేశారు. కెసిపి సెక్యూరిటీ సిబ్బంది మాత్రం భక్తులపట్ల దురుసుగా ప్రవర్తించినట్లు ఆరోపణలను భుజానికెత్తుకున్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చిల్లకల్లు పోలీసులు బందోబస్తు నిర్వహించారు.



యోగానంద లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం

## నగర భక్తులకు ఆదిదంపతుల అనుగ్రహం

### - వైభవంగా గిరి ప్రదక్షణ

**ఇంద్రకీలాద్రి, మే 23, ప్రభాత'వార్త' :** వైశాఖ పౌర్ణమి సందర్భంగా గిరి ప్రదక్షణ కార్యక్రమం భక్తుల జయజయ ధ్వానాల నడుమ వైభవంగా గురువారం నిర్వహించారు. ఉదయం 5.30 గంటలకు ఘాట్‌రోడ్డు వద్ద వున్న శ్రీ కామధేను అమ్మవారి వద్ద కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం గిరి ప్రదక్షణ ప్రారంభించారు. శ్రీ కామధేను మాత అమ్మ వారి వద్దనుండి ఈ గిరి ప్రదక్షణ ప్రారంభమై కుమ్మరిపాలెం, నాలుగు స్థంబాల సెంటర్, కబేళా, సితార, పాలఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేత, నెహ్రూబొమ్మసెంటర్, బ్రాహ్మణ వీధి ద్వారా ఉదయం 9 గంటలకు మహామండపంకు చేరుకున్నారు. దారి పొడవునా భక్తులు శ్రీస్వామి అమ్మవార్లకు మంగళ హారతులతో స్వాగతం పలికి టెంకాయలు, పండ్లు,పూలు సమర్పించుకున్నారు. సుమారు 7 కిమి సాగిన ఈ యాత్ర అనంతరం భక్తులు దుర్గమ్మను దర్శించుకున్నారు.

**- దుర్గమ్మ సేవలో విఐపిలు:** దుర్గమ్మను గురువారం పలువురు విఐపిలు దర్శించుకున్నారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ సిటి రవికుమార్ దంపతులు గురువారం దుర్గమ్మను దర్శించుకున్నారు. అనంతరం వారు సాయంసంధ్యా సమయాన పంచహారతులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

- హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ యు దుర్గాప్రసాదరావు కుటుంబసభ్యులతో కలిసి దుర్గమ్మను గురువారం దర్శించుకున్నారు. రాష్ట్ర డిజిపి హరీష్‌కుమార్ గుప్తా, కుటుంబ సభ్యులతో కలిసి దుర్గమ్మను దర్శించుకున్నారు. వారికి ఇఓ కెఎస్ రామారావు దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేశారు. అనంతరం శ్రీ అమ్మవారి ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందించారు. వేదపండితులు వేదాశీర్వచనాలు పలికారు.

**- శ్రీ దక్షిణా మూర్తికి ప్రత్యేక పూజలు:** గురువారం సందర్భంగా శ్రీ మల్లేశ్వర స్వామివార్ల ఆలయంలో కొలువైవున్న శ్రీ దక్షిణామూర్తి స్వామివార్లకు అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ధూపదీప నైవేద్యాలు సమర్పించి భక్తులకు తీర్థప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో ఇఓ కెఎస్ రామారావు పాల్గొన్నారు.

**- బంగారు తాపడం పనులకు విరాళం:** దుర్గమ్మ ఆలయంలో జరిగే బంగారు తాపడం పనులకు గురువారం హైదరాబాద్‌కు చెందిన అనంతాల శంకర్ రు.2లక్షలను ఇఓకు విరాళంగా అందించారు. వారికి దుర్గమ్మ దర్శనం కల్పించిన అనంతరం ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అధికారులందించారు.



రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి యు దుర్గా ప్రసాద్ దంపతులకు దుర్గమ్మ చిత్రపటంతో సత్కరిస్తున్న దృశ్యం

వేదపండితులు వేదాశీర్వచనం పలికారు. ఈ సందర్భంగా ఇఓ కెఎస్ రామారావు మాట్లాడుతూ గురువారం నాడు రు.5లక్షల విరాళం స్వర్ణ తాపడం పనులకోసం పలువురు భక్తులు విరాళంగా సమర్పించారన్నారు.

**- వైశాఖ పౌర్ణమి ప్రత్యేకం ధ్యానం సాధన:** వైశాఖ పౌర్ణమి సందర్భంగా దుర్గమ్మ ఆలయంలో గురువారం సామూహిక ధ్యాన్యం సాధన చేసే కార్యక్రమానికి ఇఓ కెఎస్ రామారావు జ్యోతి ప్రజ్వలనం చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు భక్తులు ధ్యాన సాధన చేశారు.

# తిరుమల సమాచారం

## ఆలయంలో ప్రాయశ్చిత్తంకోసం కపిలేశ్వరునికి పత్రపుష్పయాగం



**తిరుమల,మే 23ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతిదేవస్థానమ్ ఆధ్వర్యంలో తిరుపతిలో ఉన్న ప్రముఖ శైవాలయం కపిలేశ్వరుని ఉత్సవర్లకు శాస్త్రోక్తంగా పత్రపుష్పయాగం నిర్వహించారు. గురువారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు పత్రపుష్పయాగ మహోత్సవం వేదోక్తంగా జరిగింది. ఆలయంలో అర్చకుల పరిచారకుల వల్ల... అధికార అనధికారుల వల్ల, భక్తుల వల్ల ఏదైనా తెలిసీ తెలియక లోపాలు జరిగి ఉంటే వాటికి ప్రాయశ్చిత్తంగా పత్రపుష్పయాగం నిర్వహించడం పరిపాటి. గురువారం ఉదయం కపిలేశ్వరస్వామి, కామాక్షి అమ్మవార్లను సుప్రభాతంతో మేల్కొలిపి అభిషేకం నిర్వహించారు. ఉదయం 7.30గంటల నుండి 9.30 గంటల వరకు కపిలేశ్వరస్వామి, కామాక్షి అమ్మ ఉత్సవర్లకు పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరిజలం, చెరకురసం, పంచామృత అభిషేకం, విబూది, పసుపుతో నవకలశ స్నపన తిరుమంజనం అభిషేకం చేశారు. అనంతరం చామంతి, గన్నేరు, మొగలి, సంపంగి, జాజి, రోజా, తామర, మల్లి, వృక్షి, కనకాంబరం, బిల్వపత్రం, తులసీ, పన్నీరు ఆకులతో ఉత్సవర్లకు పత్రపుష్పయాగం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణా, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాలనుండి దాతలు 3టన్నులు పుష్పాలు, పత్రాలు విరాళంగా అందించారు. 12రకాల పుష్పాలు, 6రకాల పత్రాలు ఉన్నాయి. కార్యక్రమంలో కపిలేశ్వర ఆలయ డిప్యూటీ ఇఓ దేవేంద్రబాబు, టిటిడి ఉద్యానవనవిభాగం ఉపసంచాలకుడు శ్రీనివాసులు, ఆలయ ఎఇఓ సుబ్బరాజు, సూపరింటెండెంట్ కృష్ణవర్మ, ఆలయ ఇన్‌స్పెక్టర్ బాలకృష్ణ, గృహస్థ భక్తులు పాల్గొన్నారు.

## పున్నమివేళ గరుడునిపై గోవిందుడు కటాక్షం

**తిరుమల, మే 23ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన వైశాఖమాసంలో నిండు పున్నమివేళ గురువారం రాత్రి ఏడుకొండల స్వామి గరుడునిపై అధిరోహించి భక్తులను కటాక్షించాడు. సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగించుకున్న తరువాత మలయప్ప స్వామిని విశేష ఆభరణాల అలంకృతుడ్ని చేసిన అర్చకులు ఆలయం నుండి వాహనం మండపం వద్దకు తీసుకువచ్చారు. ఇక్కడ స్వర్ణమయమైన గరుడత్మంతుని వాహనంపై కొలువుదీర్చారు. జీయంగార్లు, ఆలయ అర్చకులు వేదమంత్రోచ్ఛరణలతో గరుడ వాహనాన్ని ఆలయ మాఢవీధుల్లో ఊరేగించారు. ప్రతినెలా పౌర్ణమిన గరుడవాహనం జరిపించడం ఆనవాయితీ. ఈ వాహనసేవలో ఆలయ డిప్యూటీ ఇఓ లోకనాథం, విఎస్ఓ నందకిశోర్, ఆలయ అర్చకులు,భక్తులు పాల్గొన్నారు.



## దత్తాత్రేయ మందిరంలో వేదోక్తంగా లక్ష్మీనరసింహా సుదర్శన హోమం



**తిరుపతి,మే 23ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన వైశాఖమాసం....గురువారం ఉదయం పౌర్ణమి ఘడియల్లో మొగలిచెర్లగ్రామంలోని అవధూత దత్తాత్రేయస్వామి మందిరంలో లక్ష్మీనరసింహ సుదర్శనహోమం వైభవంగా నిర్వహించారు. ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 2గంటల వరకు దత్తాత్రేయ మందిరం వ్యవస్థాపక ధర్యకర్త పవని నాగేంద్రప్రసాద్, కౌశిక్, ఆలయ అర్చకులు ఆలయ ప్రాంగణంలో ఎంతో విశిష్టమైన ఈ హోమాన్ని శాస్త్రోక్తంగా, వేదోక్తంగా జరిపించారు. రంగారెడ్డి, ప్రకాశం, నెల్లూరుజిల్లాల నుండి భక్తులు పెద్దసంఖ్యలో నెల్లూరుజిల్లా లింగసముద్రం మండలం మొగలిచెర గ్రామంలోని దత్తాత్రేయస్వామి మందిరంకు విచ్చేసి ఈ హోమంలో పాల్గొని తమ గోత్ర నామాలతో, కుటుంబ క్షేమాన్ని, ఆయురారోగ్యాలను కాంక్షిస్తూ జరిపించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులకు అన్నప్రసాదం వితరణ జరిగింది.

## కన్నులపండువగా గోవిందరాజుని రథోత్సవం

**తిరుపతి,మే 23ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మిక నగరం తిరుపతిలోని గోవిందరాజ స్వామి ఆలయంలో జరుగుతున్న వార్షిక బ్రహ్మోత్సవాల్లో గురువారం ఉదయం రథోత్సవం అంగరంగవైభవంగా నిర్వహించారు. ఉదయం నిత్యకైంకర్యాలు ముగించుకున్న తరువాత గోవిందరాజస్వామి, శ్రీదేవిభూదేవి అమ్మవారి ఉత్సవర్లను రథోత్సవంపైకి వేంచేపుచేశారు. ఇక్కడ ప్రత్యేక పూజలు, కర్పూరహారతులిచ్చి రథాన్ని గోవింద నామాల మధ్య కదిలించారు. పెద్దసంఖ్యలో భక్తులు గుర్రాలుగా ఆలయమాఢ వీధులలో స్వామివారి రథాన్ని లాగి భక్తి పారవశ్యులయ్యారు. భక్తులు అడుగడుగునా స్వామివారికి హారతులిచ్చారు. తొమ్మిదిరోజుల గోవింద రాజుని ఉత్సవాలలో ఎనిమిదివరోజు రథోత్సవం జరిగింది. గోవిందనామ సంకీర్తనలు, తిరుపతిలోని ఆలయ మాఢవీధులు మిన్నుముట్టాయి. రథోత్సవం సందర్భంగా టిటిడి అనేక జాగ్రత్తలు తీసుకుంది. రథానికి తాళ్ళుకట్టి వీధులలో భక్తులు, టిటిడి అధికారులు అందరూ సేవకులుగా గోవిందుని సేవలో తరించారు. ఆత్మరధికుడు, శరీరమే రథం. ఇంద్రియాలే గుర్రాలు. విషయాలే వీధులు. సాయంత్రం స్వామివారికి ఊం జల్‌సేవ జరిపించారు. ఈ కార్యక్రమంలో టిటిడిపెద్ద జీయర్‌స్వామి, చిన్నజీయర్‌స్వామి, ఎఫ్ఎసి ఎఓ బాలాజీ, సిఇ నాగేశ్వరరావు, ఎస్ఇ 2 జగదీశ్వర్‌రెడ్డి, గోవిందరాజస్వామి ఆలయ డిప్యూటీ ఇఓ శాంతి, ఇఇ మల్లిఖార్జున ప్రసాద్, సూపరింటెండెంట్ నారాయణ, ఆలయ ఇన్‌స్పెక్టర్ రాధాకృష్ణ, అర్చకులు పాల్గొన్నారు.



## గోవిందుని నిలయంలో అఘోరాలు

**తిరుమల,మే 23ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని శైవభక్తులైన అగోరాలు గురువారం ఉదయం దర్శించుకున్నారు. శరీరంపై విబూది రాసుకుని రుద్రాక్షలు ధరించిన ఈ స్వాములు హరిద్వార్ నుండి తిరుమలకు వచ్చారు. ప్రతి ఏటా వైశాఖ మాసంలో అగోరాలు వెంకన్నను దర్శించుకోవడం ఆనవాయితీ.

గురువారం ఉదయం వీరంతా స్వామివారిని దర్శించు కున్నారు. రాష్ట్ర ప్రజలు భక్తివిశ్వాసాలతో మెలగుతారని, రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

ప్రజల్ని ప్రేమించలేనివాడు ఎన్నటికీ దేశభక్తుడు కాడు, కాలేడు.

- ప్రకాశం పంతులు


# చేసేవి అప్పులు..చెప్పేవి గొప్పలు!

అప్పులు ఉన్నవారి వెంట, చెప్పులు లేని వారి వెంట పోకూడదంటారు. ఎంతో అనుభవంతో పెద్దలు చెప్పిన మాటలు ఇవి. అప్పు ఆనందంతో ప్రారంభమైతే, విషాదంతో ముగుస్తుంది.ఒకసారి అప్పులు చేయడం అలవాటైతే తీర్చే ధ్యాసలేకపోతే వడ్డీలకు వడ్డీలు పెరిగిపోతాయనేది వేరే చెప్పక్కర్లేదు. వడ్డీతో వడిగల గుర్రం కూడా పరగెత్తలేదంటారు. అలాని అప్పులు చేయడం తప్పని చెప్పడం లేదు. జీవిత కాలంలో అప్పులు చేయని వారు ఉండకపోవచ్చు. ఒకసారి అప్పు చేస్తే మరో యేడాదిలో లేక ఆపై సంవత్సరమో ఇంకా కాకపోతే మరో నాలుగైదు ఏళ్లలో అప్పు తీర్చుకుంటారు. వేరే రకంగా అప్పు తీర్చేదారిలేకపోతే పొలమో, లేక ఇళ్లో ఇతర ఆస్తులు అమ్మిరుణభారం తగ్గించుకుంటారు. ఇందులో ఏమాత్రం అశ్రద్ధ చేసినా వడ్డీలను భరించలేరు. ఆస్తులు అమ్మినా అప్పులు తీరకపోతే అప్పులు ఇచ్చిన వారికి పావలో, పరకో ఇచ్చి దండం పెడతారు. దీన్నే దివాలా అంటారు. దివాలా అనేది ఒక వ్యక్తిపైనే కాదు కుటుంబంపై కూడా తీవ్ర ప్రభావం చూపుతుంది. సమాజంలో తలెత్తుకు తిరగలేని పరిస్థితులు ఏర్పడతాయి. ఒకరకంగా సమాజం నుంచి వెలివేసినట్లే అవుతుంది. ఆత్మాభిమానం ఆత్మగౌరవం ఉన్నవారు ఇది తట్టుకోవడం చాలా కష్టం. దేశవ్యాప్తంగా అన్నదాతలు ఆత్మహత్యలు చేసుకోవడానికి ఇదొక ముఖ్యకారణం. కొన్ని ప్రాంతాల్లో అప్పుల వారి ముందు తలదించుకోలేక, ఆత్మాభిమానం చంపుకోలేక కుటుంబాలు కుటుంబాలే బలవన్మరణాలకు పాల్పడుతున్నాయి. కనిపెంచిన పిల్లలు మన చేతుల మీదుగా విషమిచ్చి చంపే సమయంలో ఎంతటి మానసిక వేదనకు గురవుతారో ఊహించుకుంటేనే మనసు ద్రవించక మానదు. వ్యక్తులపైనే కాదు, సంస్థలపైన, ప్రభుత్వాలపైన అప్పు అంతటి ప్రభావం చూపిస్తుంది. ఈ వాస్తవాలు కొత్తవి కావు. పెద్దలకు తెలియనివి కూడా కాదు. ఏమి ఆలోచిస్తున్నారేమోకానీ దేశంలో తెలుగు రాష్ట్రాలతోసహా అనేక రాష్ట్రాలు ఆమాటకొస్తే కేంద్ర ప్రభుత్వం కూడా అప్పులు చేయడంలో తమకు ఎవరు సాటిరారనే విధంగా వ్యవహరిస్తున్నారు. అప్పు చేయనిదే అభివృద్ధి సాధ్యం కాదనే మాట వాస్తవం. నిర్మాణాత్మకంగా అభివృద్ధిలో అప్పులు ఎంతో కీలకపాత్ర వహిస్తాయి. కానీ అదే పనిగా అప్పుచేసి శక్తికి మించిన సహాయసాకారాలకోసం నీళ్లలా ఖర్చుపెడితే ఆ తర్వాత తీర్చేదారిలేకపోతే ఆర్థిక సంక్షోభం తప్పదు. ఎన్నో దేశాలతోపాటు ఇటీవల మన పొరుగునున్న శ్రీలంక దేశ పరిస్థితి ఏమైందో తెలియందికాదు. ఇప్పటికికూడా ఆ దేశ ఆర్థిక పరిస్థితి ఇంకా కోలుకోలేదు. ప్రజలు ఎంతటి ఇక్కట్లకు గురయ్యారో అందరికి తెలిసిందే. తెలుగు రాష్ట్రాలు అప్పుల ఊబిలో కూరుకుపోతున్నాయనేది బడ్జెట్ అంకెలే స్పష్టం చేస్తున్నాయి. యేడాదియేడాదికి అప్పులు పెరుగుతున్నాయేతప్ప తగ్గిన దాఖలాలు కన్పించలేదు. అప్పులు ఎలా పెంచుకోవాలి? ఎక్కడ దొరుతాయని ఆలోచిస్తున్నారే తప్ప ఈ అప్పుల ఊబి నుంచి ఎలా బయటపడదాం, ఎలా తగ్గించగలుగుతాం, ఇందుకు మార్గాలు ఏమున్నాయి తదితర అంశాల జోలికి పోవడం లేదు. దారిద్ర్యరేఖకు దిగువనున్న కోట్లాదిమంది బడుగు, బలహీన వర్గాలకు చేయూతను అందించాల్సిందే. అందులో మరో అభిప్రాయానికి తావులేదు. మనది సంక్షేమ ప్రభుత్వం. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేయాలి. అందులో మరోవాదనకు చోటులేదు. కానీ ఆదాయాన్ని పట్టించుకోకుండా ఇష్టానుసారంగా వాగ్దానాలు చేసి, ప్రజాధనాన్ని వెచ్చించుకుంటూపోతే ఎంతకాలం చేయగలుగుతారు? తెలంగాణ రాష్ట్రంలో అప్పులు తాజా లెక్కల ప్రకారం దాదాపు నలభైతొమ్మిదివేల కోట్ల రూపాయలకు చేరుకున్నాయి. దీనికి వడ్డీ దాదాపు యేటా పదిహేను వేల కోట్లకుపైగా కట్టాల్సి ఉంటుంది. బడ్జెట్ అంచనాలను బట్టి కూడా ఆదాయం తగ్గిపోతున్నది. గత యేడాది 2.59లక్షలకోట్లు ఆదాయం వస్తుందని లక్ష్యంగా పెట్టుకోగా చివరకు 2.49లక్షలకోట్లకే పరిమితమైంది. ఇక రాష్ట్ర ఆదాయంలో జిఎస్టీ, మద్యంపై సుంకం, అమ్మకం పన్ను, స్టాంపులు, రిజిస్ట్రేషన్‌లు (వ్యాట్)పద్దు కింద వచ్చేవే కీలకం. ఈ పన్నులు కూడా తగ్గిపోతున్నాయి. ఇప్పుడు నూతన ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలు పూర్తిచేయాలంటే ఎన్ని లక్షలకోట్లు అవసరం అవుతాయో ఆర్థిక నిపుణుల అంచనాలకే అందడం లేదు. ఆదాయం కోసం అన్వేషణ ఆరంభమైంది. తెలంగాణ ముఖ్యమంత్రి ఆదాయాన్ని పెంచుకునేందుకు ముఖ్యంగా పన్ను వసూళ్లలో జరుగుతున్న అవకతవకలను, లీకేజీలను అరికట్టి ఆదాయాన్ని మరింతగా పెంచేందుకు కసరత్తు చేస్తున్నారు. భూముల విలువను పెంచి తద్వారా రిజిస్ట్రేషన్ ద్వారా రాబడిని పెంచుకునేందుకు పరిశీలన చేస్తున్నారు. ఇక మద్యం ఆదాయమే మహాప్రసాదంగా భావిస్తూ అది లేకుంటే అభివృద్ధి లేదన్నట్టుగా పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికే ప్రత్యక్షంగానో, పరోక్షంగానో పన్నుల్లో అగ్రగామిగా ఉన్నాం. ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. ప్రజల జీవనాన్నే దుర్భరం చేస్తున్నాయి. బతుకుభారం మోయలేనంతగా పెరిగింది. ఈ పరిస్థితుల్లో ఆదాయాన్ని పెంచుకునేందుకు పన్నులు వేయడం ఏమాత్రం సమంజసంకాదు. ప్రజలపై భారం వేయకుండా అప్పులు చేయకుండా ఆదాయాన్ని పెంచుకునే మార్గాలను అన్వేషించాలి. అవినీతికి అడ్డుకట్టవేయాలి. ఇందుకు ఏ ఒత్తిడిలకు లొంగని మనోనిబ్బరం,పరిపాలనాదక్షత అంతకు మించిన త్రికరణ శుద్ధి ఉన్న అధికారులకు కీలకబాధ్యతలు అప్పగించాలి.ఇదే పరిస్థితి కొనసాగితే ఏదోఒకనాటికి అప్పులుపుట్టక, ఆదాయ, వ్యయాల మధ్యఅంతరాయం పెరిగి చేతులెత్తక తప్పదు.

> పేదరికం కారణంగా ఇంతవరకూ ఏ దేశం సమసిపోలేదు. అవినీతి కారణంగానే దేశాలు నేలమట్టమయ్యాయి.
>
> నాని పాల్కీవాలా



> స్నేహితుడిని ఎన్నుకోవడం కంటే, మారుస్తున్నప్పుడు ఎక్కువ నిదానంగా ఉండాలి.
>
> సెనెకా



# ప్రైవేట్ విద్య.. అంతా మిథ్య

**ఫీజులు ఇష్టం వచ్చినట్లు పెంచుతున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. దీనికి కూడా ఒక ప్రత్యేక కమిటీని నియమించి, రాష్ట్ర ప్రభుత్వం ఫలానా తరగతికి ఫలానా అమౌంట్ తీసుకోవాలని సూచించాలి. దాని ప్రకారమే ప్రైవేట్ పాఠశాలలు ఫీజులు తీసుకోవాలి. అలా చేసినట్లయితే ప్రైవేట్ పాఠశాల నుండి కొంత ఉపశమనం లభిస్తుందని పిల్లల తల్లిదండ్రులు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రతి జిల్లాకు జిల్లా విద్యాశాఖ అధికారి పర్యవేక్షణలో కమిటీని ఏర్పాటు చేసి, ఫీజులను నియంత్రించే ఆలోచన చేయాలి. అధిక ఫీజులు వసూలు చేస్తున్నటువంటి ప్రైవేట్ పాఠశాలల పైన కఠిన చర్యలు తీసుకోవాలి. అవసరమైతే పాఠశాలల గుర్తింపును రద్దు చేసే విధంగా చర్యలు చేపట్టాలి. అప్పుడే ఫీజుల నియంత్రణ ప్రభుత్వ ఆధీనంలో ఉంటుంది అంటున్నారు విశ్లేషకులు. ఆ దిశగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని ఆశిద్దాం.**



మోటె చిరంజీవి

నేటి బాలలే రేపటి పౌరులు. విద్యార్థుల భవిష్యత్తును తీర్చి దిద్దేది పాఠశాలలే. కానీ అలాంటి పాఠశాలలే అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తూ విద్యార్థుల భవిష్యత్తును నాశనం చేస్తున్నాయి. పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ప్రైవేటు బడులు విద్యార్థుల చదువును సంతలో సరుకుగా మార్చేశాయి. స్కూళ్లు ప్రారంభం కానున్నాయి. దోపిడీ మొదలైంది. అడ్మిషన్ తీసుకోవాలంటే డొనేషన్లని, బుక్స్‌కు సపరేట్ అని, యూనిఫామ్‌కు సపరేట్ అని, ఐఐటి ఫౌండేషన్ అయితే సపరేట్, బస్సు ఫీజు సపరేటు అని ఇలా రకరకాల పేర్లతో అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్నారు పాఠశాలల యాజమాన్యాలు. తమ విద్యార్థులను ఉన్నతమైన, నాణ్యమైన చదువులను చదివించాలని తల్లిదండ్రులు కార్పొరేట్ మోజులో పడి ప్రైవేట్ విద్యాసంస్థలకు కాసుల వసూళ్లకు అవకాశం కల్పిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలను పక్కనపెట్టి అక్రమ వసూళ్లకు తెరతీశారు. పట్టణాల్లో చదవాలంటే హాస్టలు వసతి కూడా వారికి అవసరమవుతుంది. దీంతో స్కూలు, హాస్టల్ పేరుతో ఒకటి నుంచి ఐదో తరగతి వరకు రూ. 30వేల నుంచి రూ.50వేలవరకు, ఆ తర్వాత విద్యార్థులకు పాఠశాలను బట్టి రూ. 60వేల నుంచి సుమారు లక్ష రూపాయల వరకు వసూలు చేస్తున్నారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు తాము తక్కువ కాదంటూ కొన్ని ప్రైవేట్ స్కూళ్లు ఇదే సంప్రదాయానికి దిగాయి. సాధారణ చదువులతోపాటు ఐఐటి ఫౌండేషన్ అంటూ మరికొంత నొక్కుతున్నాయి. దీంతో విద్యార్థులను స్కూళ్లలో చేర్పించేందుకు వచ్చి,వెనక్కి వెళ్లలేక చేర్పించే సాహసం చేయలేక తల్లిదండ్రులు తలలు పట్టుకుంటున్నారు. నేడు విచ్చలవిడిగా ఫీజులు వసూలు చేస్తూ, దోపిడీచేస్తూ అక్షరాలను వ్యాపారాన్ని కొనసాగిస్తున్నాయి. ప్రధానంగా కార్పొరేట్, సెమీ కార్పొరేట్ తరహా పాఠశాలలను నిర్వహిస్తున్న యాజమాన్యాల దోపిడీకి అడ్డూ అదుపు లేకుండాపోయింది. వీటిని నిరోధించాల్సిన అవసరం విద్యాశాఖ పర్యవేక్షణ లేకపోవడంతో విచ్చలవిడిగా నిబంధనలకు పాతరవేస్తున్నారు. ఈ నేపథ్యంలో విద్యార్థులు,తల్లిదండ్రులు, చైతన్యమై ప్రభుత్వ నిబంధనలు, విద్యాహక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నిబంధనలు కనుక చూసినట్లయితే సెక్షన్-6 ప్రభుత్వ నిబంధనల ప్రకారం అడ్మిషన్లు జరగాలి. సెక్షన్-11 ప్రైవేట్ యాజమాన్యాలు గవర్నింగ్ బాడీ నిర్ణయించే ఫీజు కంటే ఎక్కువ వసూలు చేయకూడదు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం విద్యార్థుల నుంచి వసూలు చేస్తున్న ఫీజుల వివరాలను నోటీసు బోర్డులో పెట్టాలి.సెక్షన్ 1,2 ప్రకారం స్కూల్ స్టాఫ్ సెలక్షన్ కమిటీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం టీచర్లను, నాన్ టీచింగ్ స్టాఫ్‌ను నియమించి వారి వివరాలు, విద్యార్హత, వారికి ఇచ్చే వేతనాల వివరాలను నోటీసు బోర్డులో పెట్టాలని చట్టంచెబుతుంది. సెక్షన్-12ప్రకారం టీచర్, విద్యార్థుల నిష్పత్తి 1:20కి మించరాదు. విద్యాహక్కు చట్టం ప్రకారం ప్రతి ప్రైవేట్ యాజమాన్యం 25శాతం సీట్లను ఎస్సీ,ఎస్టీ వికలాంగులకు, మైనార్టీలకు కేటాయించాలి. పాఠశాల యాజమాన్యాలు నోట్‌బుక్స్, యూనిఫారాలు, స్కూల్ బ్యాంకులు, ఇతర స్టేషనరీని అమ్మరాదు. ఎక్కడ కొనుగోలు చేయాలో కూడా సూచించరాదు. డి.ఎడ్ లేదా బిఈడి అర్హత ఉండాలి. ప్రైవేట్ కార్పొ



రేట్ పాఠశాలల టీచర్లు డిఎడ్ లేదా బిఈడి అర్హత ఉండి టెట్‌లో అర్హత సాధించి ఉండాలి. విద్యార్థుల ఫీజు వివరాలను ఆన్‌లైన్‌లో ఉంచాలి. జీవో నెంబర్ 42 ప్రకారం డొనేషన్లు, క్యాపిటేషన్ ఫీజులు వసూలు చేయరాదు. ఆటస్థలం తప్పనిసరిగా ఉండాలి. మున్సిపాలిటీ పరిధిలోని పాఠశాలల్లో వెయ్యి చదరపు మీటర్లు. గ్రామీణ ఇతర ప్రాంతాల్లో రెండువేల చదరపు మీటర్ల ఆటస్థలం తప్పనిసరిగా ఉండాలి.పాఠశాలను పక్కా భవనంలో నిర్వహించాలి. ప్రతి పాఠశాలలో సలహాలు, సూచలనకు ఫిర్యాదు బాక్సులు ఉండాలి. ఫీజు స్లిప్పులను చిన్నారుల చేతికి రాసి ఇస్తే జరిమానా ఉంటుంది. అభం,శుభం తెలియని చిన్నారుల చేతికి స్కూల్ ఫీజుల రసీదులు ఇస్తున్నారు పాఠశాల యాజమాన్యం. మీ అమ్మ, నాన్న ఇంకా ఫీజు చెల్లించలేదంటూ వారిని కించపరుస్తున్నారు. గతంలో చిన్నారి చేతికి రసీదు ఇచ్చిన ఓ ప్రైవేట్ స్కూలుకు చెందిన యాజమాన్యానికి భారీ ఎత్తున జరిమానా విధించింది విద్యాశాఖ. అనుమతులు లేకుండా స్కూళ్లను ప్రారంభించకూడదు. ప్రభుత్వ అనుమతితోనే ప్రారంభించాలి. ఆరు నెలల్లోపు అనుమతులు పొందాలి. ప్రభుత్వ సూచనల ప్రకారం ఫీజులు తీసుకోవాలి. 20 మంది చిన్నారులకు ఒక ఉపాధ్యాయుడు, ఒక సంరక్షకుడు ఉండాలి. రక్షణ భద్రతా, పారిశుధ్యం పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి. భవనానికి ప్రహరీ ఉండి. గాలి వెలు తురు బాగా వచ్చేలా ఉంచాలి. చిన్నారులు నిద్రపోవడానికి ప్రత్యేకంగా విశ్రాంతి గది ఉండాలి. మరుగుదొడ్లు, స్నానాల గదిలో టవలు, సబ్బులు ఉంచి పరిశుభ్రత చర్యలు పాటిం చాలి. సిసిటీవీలను అందుబాటులో ఉంచాలి. అగ్నిమాపక దళ అధికారుల నుంచి ధ్రువీకరణ పత్రం పొందాలి. ప్లే స్కూలు రోజుకు మూడు నుంచి నాలుగు గంటల్లోపు మా త్రమే నిర్వహించాలి. పిల్లలకు సంబంధించిన ఆట వస్తువు లతోనే బోధన ఉండాలి.పిల్లలకు గాయాలైనట్లయితే ప్రథమ చికిత్స కిట్టు, చిన్నపిల్లలకు అవసరమైనటువంటి మందులు అందుబాటులో ఉండాలి. వైద్యనిపుణులతో ప్రతి మూడు నెలలకు ఆరోగ్యశిబిరాలు నిర్వహించాలి. ప్రవేశపత్రం, హాజరు, ఆరోగ్య రికార్డులు, స్టాకు ఫీజు, వగైరా రికార్డులు తప్పనిసరిగా నిర్వహించాలి.ప్లేస్కూల్‌కు తప్పనిసరిగా ప్లే స్కూల్ అని బోర్డు పెట్టాలి. ప్రవేశాలు పూర్తయిన తర్వాత తల్లిదండ్రుల కమిటీని నెలలోపు నియమించాలి. ఇందులో 50 శాతం తల్లులు, 25 శాతం ఉపాధ్యాయులు, 25 శాతం తండ్రులు ఉండేలా చూడాలి. ఈకమిటీని యేటా మరుస్తుండాలి. ప్రతినెల సమావేశం ఏర్పాటు చేసి ఆ వివరాలను నమోదు చేయాలి. పిల్లలకు జంక్‌ఫుడ్‌ను అనుమతించకూడదు. పోషకాలతో కూడిన ఆహారాన్ని మాత్రమే ఇవ్వాలి. ఇటువంటి నిబంధనలు చాలా స్కూళ్లు పాటించకుండా నడుపుతున్నాయి. కొన్ని స్కూళ్లలో ఎల్‌కేజికి రూ. 1,20,000 వసూలు చేస్తున్నారని పేరెంట్స్ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నాలుగో తరగతికి రూ. 1,20,000 నుండి 1,60,000 వరకు పెంచారని చెబుతున్నారు. ఫీజులు ఇష్టం వచ్చినట్లు పెంచుతున్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. దీనికి కూడా ఒక ప్రత్యేక కమిటీని నియమించి, రాష్ట్ర ప్రభుత్వం ఫలానా తరగతికి ఫలానా అమౌంట్ తీసుకోవాలని సూచించాలి. దాని ప్రకారమే ప్రైవేట్ పాఠశాలలు ఫీజులు తీసుకోవాలి. అలా చేసినట్లయితే ప్రైవేట్ పాఠశాల నుండి కొంత ఉపశమనం లభిస్తుందని పిల్లల తల్లిదండ్రులు ఆశాభావాన్ని వ్యక్తం చేస్తున్నారు. ప్రతి జిల్లాకు జిల్లా విద్యాశాఖ అధికారి పర్యవేక్షణలో కమిటీని ఏర్పాటు చేసి, ఫీజులను నియంత్రించే ఆలోచన చేయాలి. అధిక ఫీజులు వసూలు చేస్తున్నటువంటి ప్రైవేట్ పాఠశాలల పైన కఠిన చర్యలు తీసుకోవాలి. అవసరమైతే పాఠశాలల గుర్తింపును రద్దు చేసే విధంగా చర్యలు చేపట్టాలి. అప్పుడే ఫీజుల నియంత్రణ ప్రభుత్వ ఆధీనం లో ఉంటుంది అంటున్నారు విశ్లేషకులు. ఆ దిశగా ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటుందని ఆశిద్దాం. ●

# 'గ్రేటర్'లో ఓటింగ్ ఎందుకు తగ్గింది?

పుల్లూరు వేణుగోపాల్

ఇటీవల జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో గ్రేటర్ పరిధిలోని మల్కాజిగిరి, సికింద్రాబాద్, హైదరాబాద్, చేవెళ్ల లోక్‌సభ సెగ్మెంట్ల పరిధిలో ఓటు వేసేందుకు జనం అంతగా ఆసక్తి చూపలేదు. సికింద్రాబాద్, హైదరాబాదులోని నియోజకవర్గాల్లో యాభైశాతం ఓటింగ్ కూడా నమోదు కాలేదు. మల్కాజిగిరి, చేవెళ్లలో మాత్రం 50 శాతం దాటింది. గ్రేటర్ సిటీ పరిధిలోని లోక్‌సభ సెగ్మెంట్లలో ఏ ఎన్నిక జరిగినా పోలింగ్ శాతం తగ్గుతూనే వస్తున్నది. ప్రతిసారి ఎన్నికలకు ముందే పోలింగ్ శాతం పెంచేందుకు ఎన్నికల సంఘం ఎన్నో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తున్నా, సిటీ ఓటర్లు ఓటింగ్‌పై ఆసక్తి చూపడంలేదు. సిటీలో ఓటింగ్ శాతం పెంచేందుకు ఎన్నికల కమిషన్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ల తోటి, జిల్లా అధికారులతో సమావేశాలు కూడా ఏర్పాటు చేసిపోలింగ్ శాతం పెంచేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అంతేకాకుండా ఎన్నికల సంఘం ప్రైవేట్ కంపెనీలు, సాఫ్ట్‌వేర్ సంస్థలకు సంబంధించిన యాజమాన్యాలతో చర్చలు జరిపి వారిదగ్గర పనిచేసే వారందరూ తప్పక ఓటు హక్కు వినియోగించుకునేలా చూడాలని చెప్పడం జరిగింది.ప్రతిఒక్కరూ ఓటు హక్కు వినియోగించుకునేందుకు వీలుగా పోలింగ్ రోజున ప్రభుత్వ, ప్రైవేటు సంస్థలకు, వ్యాపార సంస్థలకు లేబర్ హాలిడేగా ప్రభుత్వం సెలవు ప్రకటించడం జరిగింది. ఈసారి రాష్ట్రంలో తొలిసారి ఓటర్లు భారీఎత్తున ఓటు కోసం నమోదు చేసుకున్నారు. నూతన ఓటర్ల నమోదులో తెలంగాణలోనే అధికమని నివేదికలు తెలుపుతున్నవి. దీంతో ఈసారి పోలింగ్ శాతం గతం కంటే పెరుగుతుందని ఆశించినా ఆ అంచనాలన్నీ తలకిందులు అయ్యాయి. నిజానికి సిటీ పరిధిలో విద్యావంతులైన ఓటర్లే ఎక్కువగా ఉంటారు. మనం ఒక్కరం ఓటు వేయకపోతే జరిగేదేముంది అన్నట్లుగా వీరు పోలింగ్ రోజున బూత్‌లకు రావడంలేదు. వారాంతపు సెలవులతోపాటు ఓటింగ్ రోజు కూడా సెలవురోజుగా భావించి విహారయాత్రలకు వెళ్లడం లాంటివి పెట్టుకోవడం చేస్తున్నారు. తలరాతలను నిర్దేశించే ఓటు హక్కు వినియోగంలో పౌరుల నిర్లిప్తత ప్రజాస్వామ్య మనుగడకే అత్యంత ప్రమాదకరమైనది. ఓటర్లలో అనాసక్తితోపాటు ఇంకా చాలా కారణాలు ఓటింగ్ శాతం తగ్గడానికి కారణం అవుతున్నాయి. మల్కాజిగిరి, మేడ్చల్, కూకట్‌పల్లి, కుత్బుల్లాపూర్, ఎల్బీనగర్, ఉప్పల్ అసెంబ్లీ సెగ్మెంట్లలో ఎపి ప్రజలు ఎక్కువగా ఉంటారు. వీరంతా తమ సొంత రాష్ట్రంలోనే ఓటు వేసేందుకు వెళ్లడంతో కూడా ఆయా సెగ్మెంట్లలో ఓటింగ్ శాతం గణనీయంగా తగ్గిందని చెప్పవచ్చు. వీరంతా సెటిలర్స్ కావడంతో వారికి ఎపి, తెలంగాణ రెండు రాష్ట్రాల్లో ఓట్లు ఉండే అవకాశాలు ఉన్నాయి. ఎపిలో అసెంబ్లీ ఎన్నికలు ఉండడంతో వీరంతా ఎపిలో ఓటు వేయడానికి ఆసక్తి చూపారని చెప్పవచ్చు. అదే విధంగా హైదరాబాద్ పరిధిలోని కొన్ని ప్రాంతాల్లో చాలా తక్కువ శాతం పోలింగ్ నమోదైంది. ఎన్ని ఓటర్ చైతన్య కార్యక్రమాలు నిర్వహించినా పాతబస్తీ ఓటర్ల తీరులో మార్పు రావడం లేదు. ఇక్కడి ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకునేందుకు పెద్దగా ఆసక్తి కనపరచడంలేదు. వీటన్నింటికి తోడు ఓటరు జాబితాలో గందరగోళం, ఒక కుటుంబంలోని ఓట్లు వేర్వేరు బూతులలో ఉండడం. ఓటు వేసేందుకు ఎపిక్ కార్డుతో వచ్చిన ఓటు లేకపోవడం, పోలింగ్ స్లిప్పులు కొన్ని చోట్ల అందకపోవడం వంటివి కూడా ఓటింగ్ శాతం తగ్గడానికి కారణాలుగా చెప్పవచ్చు. ఒక రకంగా చెప్పాలంటే గ్రామీణ ప్రాంత ఓటర్లలో ఉన్న చైతన్యం సిటీ ఓటర్లలో కనిపించడం లేదని చెప్పవచ్చు. ములుగు జిల్లాలోని ఒక మండలంలోని అటవీ ప్రాంతంలోని పెనుగోలు గుట్టపైన పది గిరిజన కుటుంబాలు నివసిస్తున్నాయి. వీరిలో26 మందికి ఓటు హక్కు ఉండగా వీరిలో పదిమంది ఓటుహక్కు వినియోగించుకోవడానికి కాలినడకన 20కిలోమీటర్లు వాగులు,వంకలు, గుట్టలు దాటి వాజేడులోని పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు హక్కు వినియోగించుకున్నారు. ప్రజాస్వామ్యంలో 'ప్రజలే ప్రభువులు' వారికి అధికా రాన్ని ఇచ్చేది ఓటుహక్కు. దానిని తప్పనిసరిగా వినియోగించు కోవాలని, ఓటు విలువను గురించి మరింత చైతన్యం తీసుకువచ్చేదిశలో ఓటరు అవగాహన కార్యక్రమాల ను ఎన్నికల కమి షన్ పకడ్బందీగా నిర్వహించాలి. పోలింగ్ సెంటర్లు ఓటర్లకు అందుబాటులో ఉండేలా చూడాలి. పోలింగ్ సెంటర్‌లో ఆహ్లా దకరమైన వాతావరణం ఉండాలి. ముఖ్యంగా ఎన్నికలు వారాంతపు సెలవుల తర్వాత కాకుండా పని దినాల్లో వారం మధ్యలో పెడితే యువత పోలింగ్ రోజు ఓటుకు వచ్చే అవకాశం కలదు. దానితోపాటుగా ప్రతి మనిషికి ఆధార్ ఏ విధంగా ఉందో ఓటు కూడా దేశం మొత్తంలో ఎక్కడైనా సరే ఒకే చోట ఉండేలా చర్యలు తీసుకోవాలి. చాలా మందికి వలస వచ్చిన సిటీలో ఓట్లు ఉండడమే కాకుండా గ్రామాల్లో కూడా ఓట్లు ఉండడంతో గ్రామాల్లోనే ఓటు వేయడానికి ఆసక్తి చూపుతూ ఎన్నికల సమయంలో స్వగ్రామాలకు వెళ్లుతున్నారు. స్వస్థలంలో ఓట్లు వేస్తేనే అక్కడ ఇస్తున్న సంక్షేమ పథకాలు పోకుండా ఉంటాయనే భావనతో స్వస్థలాల్లో కూడా ఓటును నమోదు చేయించుకుంటున్నారు. ఇది కూడా నగరంలో పోలింగ్ శాతం తగ్గడానికి కారణం అవుతున్నది. ●

# ప్రజావాక్కు



### పెరుగుతున్న మాతృమరణాలు

గడచిన ఆర్థిక సంవత్సరంలో మన రాష్ట్రంలో మాతృమరణాలు 350కిదాటగా వాటిలో 90కేసులు తల్లికి సిజీరియన్ ఆపరేషన్‌చేసే సమయంలో మరణించినవే ఉన్నాయి. ఈ ఆపరేషన్లు ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఎక్కువ జరుగుతున్నాయి. ప్రైవేట్‌ఆస్పత్రుల్లో వీటి ఖర్చు చాలా ఎక్కువ అయినా ప్రాణంకోల్పోతున్నది ప్రజలే.వైద్యపరంగా అనేక కారణాలు ఉండొచ్చు.కానీ కుటుంబ సభ్యుల ఒత్తిడి మీద జరుగుతున్నది. ఆసమయంలో తల్లి ప్రసవానికి ముందు పరిస్థితి అనుకూలంగా లేక,సకాలంలో ఆస్పత్రిలో చేర్చక జరుగుతున్నాయి. స్త్రీ గర్భ నిర్ధారణ జరిగిన నుండి అన్ని రకాల ముందుజాగ్రత్తలు, వైద్యం,పోషకాహారం, పరీక్షలు అత్యవసరం. ఇటు తల్లిదండ్రులు లేదా భర్త ప్రత్యేకశ్రద్ధతోపాటు ప్రభుత్వ ఆరోగ్య శాఖ సిబ్బంది తనిఖీలు ఉండాలి. అంగన్‌వాడి శాఖ ద్వారా వచ్చే సేవలను కూడా ఉపయోగించుకోవాలి. కుటుంబంలో ఒత్తిడిలు లేకుండా తల్లిని ప్రశాంతంగా ఉంచాలి.

-బొల్లోజు మేఘనాధం, విశాఖపట్నం

### తడిసిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

**రైతులు** పండించిన వరి అకాల వర్షాలతో తడిసింది. దీంతో రైతులుఆందోళనచెందుతున్నారు. రోజులతరబడి ధ్యానాన్ని ఇప్పుడు అప్పుడు కొంటాం అని సంబంధిత అధికారులు కాలయాపన చేస్తున్నారు. ఇది సరైన పద్ధతి కాదు. రైతు అంటేనే దేశానికి వెన్నుముక అంటారు. అటువంటిది రైతులను ఇబ్బంది పెట్టడం రాష్ట్ర ప్రభుత్వానికి అంత మంచిది కాదు. రైతుపండించిన ప్రతిగింజ మద్దతు ధరకు కొనవలసిన బాధ్యత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై ఉంది. ఇకనైనా వెంటనేరైతులుపండించిన వరిధాన్యాన్నికొనుగోలు చేయాలి.

-మిద్దె సురేష్, నాగర్ కర్నూల్‌జిల్లా

### అంతా అవినీతి మయం

**మహిళల** పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిని, లైంగికంగా వేధించేవారిని తీవ్రమైన నేరాలు చేసిన వారిని ఆదరించి అక్కున చేర్చుకోవడం, వారికి శిక్షలు పడకుండా కాపాడటం, ప్రజాప్రభుత్వాలను కూలగొట్టడం, తమను వ్యతిరేకించే వారిని దర్యాప్తు సంస్థలతో ఉక్కిరిబిక్కిరి చేయడం, ధరలను పెంచి పేదవారిని ఇక్కట్లు పెట్టడం, ఇలాంటివన్నీ కూడా అవినీతి పనులే.

-ఎమ్.రాధాకృష్ణ, హైదరాబాద్

### పోస్టులు పెంచి పరీక్షలు నిర్వహించాలి

**తెలంగాణ** రాష్ట్రంలో దాదాపు దశాబ్దకాలం తర్వాత వచ్చిన నోటిఫికేషన్‌లు గ్రూప్-2, గ్రూప్-3లలో రెండు సంవత్సరాల క్రితం వచ్చిన నోటిఫికేషన్‌లో ఎన్నైతే ఖాళీలు ఉన్నాయో అవే ఖాళీలకు పరీక్షలు నిర్వహించేందుకు గాను తెలంగాణ ప్రభుత్వం సిద్ధమవుతుంది. గత ప్రభుత్వంలో పేపర్ లీకేజీలూ, వాయిదాల తర్వాత ఎంతో ఆలస్యంగా జరుగుతున్న పరీక్షలు, రాష్ట్రస్థాయిలో గ్రూప్-1తర్వాత అత్యున్నత సర్వీసులు అయినందున లక్షలాది మంది నిరుద్యోగులు పోటీపడుతున్నారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు టిఎస్‌పిఎస్‌సి బోర్డు ప్రక్షాళన కోసం జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో పిసీసీ అధ్యక్షుల హోదాలో పాల్గొన్న రేవంత్‌రెడ్డి మా ప్రభుత్వం వస్తే పోస్టులు పెంచుతాన్నారు. ఇచ్చిన హామీ మేరకు నోటిఫికేషన్లలో అదనంగా ఖాళీలు కలిపి పరీక్షలు నిర్వహించాలి.

-మఠం శివానంద స్వామి, హైదరాబాద్

### రిజిస్ట్రేషన్ ధరలు తగ్గించాలి

**తాజాగా** ప్రభుత్వం భూమి, ఇండ్ల స్థలాల రిజిస్ట్రేషన్ల ధరలు పెంచుతూ నిర్ణయంతీసుకుంది. ఇదిపేద మధ్యతరగతి ప్రజలకు ఎంతో భారం అవుతుంది. అప్పు చేసి వడ్డీలకు తెచ్చుకుని చిన్న ఇంట్లో స్థలమో పొలమో కొనాలనుకునే వారి ఆశలు అడియాశలయ్యాయి. ఒకేసారి భారీగా పెంచడం సరైన పద్ధతి కాదు. అన్ని ప్రాంతాల్లో ఒకే రేటున ఒకే తీరున పెంపు కూడా సామాన్యుడి నడ్డి విరుపే. అలాకాకుండా పేదలు మధ్యతరగతి ప్రజలు ఉన్న ప్రాంతంలో ముప్పై,నలభై శాతం రిజిస్ట్రేషన్ ధరలు పెంచాలి. మార్కెట్ విలువకు స్టాంపు డ్యూటీలో కట్టే రసుముకు మధ్య ఉన్న భారీ వ్యత్యాసాన్ని తగ్గించాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### జన్‌ధన్ యోజనకు పదేళ్లు

**ఆగస్టు** 2014న ప్రారంభించిన ప్రధాన మంత్రి జన్‌ధన్ యోజన దాదాపు దశాబ్దకాలం ప్రయాణం పూర్తి చేసుకుంది. ఈ పదేళ్లలో 46కోట్ల ఖతాలుప్రారంభిస్తే అందులో ఒక కోటి 46 లక్షల రూపాయలు జమఅయినట్టుగా నివేదిక తేటతెల్లం చేస్తున్న సందర్భంలో దీనిని ముందు అడుగుగానే చూడాలి. అంత మాత్రమేకాదు ఈ 46కోట్లఖాతాలో దాదాపు 56శాతం మహిళల పేర ఓపెన్ అయ్యాయని, అందులో 66 శాతం ఖాతాలు గ్రామీణ, మధ్య పట్టణ ప్రాంతాలలోని ఓపెన్ అయ్యాయి అని నివేదిక తెలియచేయడం పథకం సాఫల్యతను తెలియచేస్తుంది.

-భారత అవినాష్, జనగామ

# రైతు రుణమాఫీ సాహసోపేతమైన నిర్ణయం

డాక్టర్ తిరునహరి శేషు

రైతే రాజు వ్యవసాయాన్ని పండగ చేయటం రైతుని రాజుని చేయడమే మా ప్రభుత్వ ప్రాధాన్యత అని ప్రభుత్వాలు తరచూ చెప్పేమాటనే కానీ ఏడు దశాబ్దాల స్వతంత్ర భారతంలో రైతు రాజుకాకపోగా రైతు రుణగ్రస్తుడిగా మారిపోయాడు. ప్రముఖ ఆర్థికవేత్త ఆర్థర్ లూయిస్ చెప్పినట్లు భారతదేశంలోని రైతు అప్పులో పుట్టి అప్పులో పెరిగి అప్పుతోనే మరణించి అట్టి అప్పులను వారసులకు వారసత్వంగా అందిస్తున్నారనేది నేటికీ అక్షర సత్యం. వ్యవసాయం లాభసాటిగా మారకపోవడం మరొకవైపు సేద్యం ఖర్చులు పెరిగిపోవడంతో రైతులు రుణాలు చేయక తప్పని పరిస్థితి ఏర్పడుతుంది. రైతుల రుణభారం పెరగడంతో రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఎన్ఎస్ఎస్ఓ అధ్యయనంలో వెల్లడైంది. భారతదేశంలో రైతుల ఆత్మహత్యలలో మహారాష్ట్ర, కర్ణాటకల తరువాత తెలంగాణ రాష్ట్రం మూడోస్థానంలో ఉన్న నేపథ్యంలో 2022లో కాంగ్రెస్‌పార్టీ రైతుడిక్లరేషన్‌లో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే రైతులను ఆదుకోవడానికి వారిని రుణవిభక్తులను చేయడానికి రెండు లక్షల రూపాయల మేరకు రైతు రుణాలను మాఫీ చేస్తామనే హామీ ఇచ్చింది. ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు రైతుల రుణాలను మాఫీ చేయడానికి వివిధ మార్గాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్వేషిస్తుంది. ఒకేసారి 40 వేల కోట్ల రూపాయలను మాఫీ చేయడం ఒక రాష్ట్ర ప్రభుత్వానికి అంత తేలికైన విషయంకాదు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన తర్వాత రుణమాఫీ కోసం మార్గాలను అన్వేషిస్తున్న తరుణంలోనే లోక్‌సభ ఎన్నికలు రావడం ఎలక్షన్ కోడ్ అమల్లోకి రావడంతో రుణమాఫీ ప్రయత్నాలు కొనసాగలేదనే చెప్పాలి. కానీ మే 13న లోక్‌సభ ఎన్నికలు ముగిసిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన మేరకు ఆగస్టు 15లోపు రైతుల రుణాలను మాఫీ చేయడానికి, ప్రభుత్వ ప్రయత్నాలకి కేబినెట్‌లో చర్చించడానికి ఎన్నికల కమిషన్ అనుమతి ఇవ్వలేదు. లోక్‌సభ ఎన్నికల సందర్భంగా ఎన్నికల తర్వాత కూడా రాజకీయ పార్టీలు ముఖ్యంగా విపక్షాలు రైతు రుణమాఫీని ఒక రాజకీయ అంశంగా మార్చివేసినాయి. ప్రభుత్వం రుణమాఫీ చేయకుండా తప్పించుకోవడానికి ప్రయత్నిస్తుందనే సంకేతాలు ప్రజలలోకి రైతులలోకి పంపే విధంగా ప్రకటనలు విమర్శలు చేస్తున్నాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన



తర్వాత ఈ స్థాయిలో రెండులక్షల రూపాయల రైతు రుణాలు మాఫీకాలేదు. గతంలో రెండు లక్షల రూపాయల రైతు రుణాల మాఫీ సాధ్యం కాదని మాట్లాడిన వారు ప్రస్తుత ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలపై విమర్శలు చేస్తున్నారు. గత ప్రభుత్వంలో కీలక శాఖలకు మంత్రిగా వ్యవహరించిన హరీశ్‌రావు అయితే రుణమాఫీపై ఏకంగా ప్రభుత్వంపై రాజీనామా ఛాలెంజ్‌కి దిగటం రైతాంగానికి మేలు చేయదు. రైతురుణమాఫీ విషయంలో రాజకీయాలకంటే రైతు ప్రయోజనాలు ముఖ్యమనే అంశాన్ని ప్రభుత్వం, విపక్షాలు గుర్తుంచుకోవాలి. రైతు రుణమాఫీ లాంటి ఒక కీలక అంశాన్ని రాజకీయాలకు వాడుకోకుండా అందరూ ప్రభుత్వానికి సహకరించి రుణమాఫీకి అడ్డంకులు రాకుండా తమవంత కృషి చేయాల్సిన సందర్భంలో అపోహలు అపనమ్మకాలను సృష్టించడం మంచిదికాదు. ఆ విధమైన వ్యవహారం రైతు ప్రయోజనాలను దెబ్బతీస్తుందని గుర్తుంచుకోవాలి. ఒకేసారి 40వేలకోట్ల రూపాయల రైతు రుణాలను మాఫీ చేయాలని నిర్ణయం తీసుకోవటం రేవంత్ రెడ్డి ప్రభుత్వం సాహసోపేతమైన నిర్ణయమనే చెప్పాలి. తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అయిన తర్వాత రెండు పర్యాయాలు బిఆర్ఎస్ ప్రభుత్వం వాయిదాల పద్ధతిలో రైతుల లక్ష రూపాయల రుణాలు మాఫీ చేసింది. మొదటిసారి 16144 కోట్ల రూపాయలు రుణాలు మాఫీ చేస్తే రెండోసారి దరిదాపు 19వేల పైచిలుకు రుణాలు వివిధ వాయిదాలలో మాఫీ చేయడం వలన రైతులకు పెద్దగా ఉపయోగపడలేదనే చెప్పాలి.కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఒకేసారి 40 లక్షల మంది రైతులకి లబ్ధిచేకూరే విధంగా 40వేలకోట్ల రూపాయల రైతుల రుణాలను మాఫీ చేయాలనే ప్రయత్నం చేయడం ఒక విధంగా సాహసోపేతమనే చెప్పాలి. ఒకేసారి ఇంత పెద్ద మొత్తంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణాలను గతంలో ఎప్పుడూ మాఫీ చేయలేదని చెప్పాలి. రైతుల రుణవిముక్తి కోసం ప్రభుత్వం రుణాలను మాఫీ చేయడానికి ఎదురవుతున్న అడ్డంకులను అధిగమించడానికి చేస్తున్న ప్రయత్నాలు అభినందించదగినవే. రైతు రుణమాఫీ కోసం రైతు సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు దానికి ఆదాయ మార్గాలను చూపించి రిజర్వు బ్యాంకు నుండి కేంద్ర ఆర్థిక మంత్రిత్వశాఖ నుండి అనుమతులు సాధించడానికి కొంత సమయం పట్టవచ్చు. అంత మాత్రం చేత ప్రభుత్వం చిత్తశుద్ధిని శంకించాల్సిన అవసరం లేదు. కొంత ఆలస్యమైనా ప్రభుత్వం చేస్తున్న రుణమాఫీ ప్రయత్నాలకు మద్దతు తెలిపి రైతుల పక్షాన నిలబడాల్సిన బాధ్యత అందరిపైన ఉంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతు రుణమాఫీ విషయంలో ప్రతిపక్షాలకు జవాబుదారీ కాదు. రైతులకు మాత్రమే అనేవిషయాన్ని గుర్తుంచుకోవాలి. సాధ్యమైనంత తొందరగా రెండులక్షల రూపాయల రైతు రుణాలను మాఫీ చేసి రైతులను రుణవిముక్తులను చేయాలి. ●

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com




## జులై 4న బ్రిటన్
# పార్లమెంటు ఎన్నికలు

**లండన్, మే 23:** బ్రిటన్‌లో ఎన్నికలు జులై 4వ తేదీ జరుగుతాయని ప్రధాని రిషి సునక్ ప్రకటించారు. ఈసారి ఎన్నికలు ప్రధాని రిషిసునక్, లేబర్‌పార్టీకి చెందిన విపక్ష నేత కీర్‌స్టార్మర్‌లకు ప్రతిష్టాత్మకంగా మారనున్నాయి. కన్సర్వేటివ్స్‌కు ఐదోసారి బ్రిటన్ అధికారం వచ్చేవిధంగా తన కృషి ఉంటుందని ఆయన ప్రసంగంలో వెల్లడించారు. పార్లమెంటును శుక్ర వారం సస్పెండ్‌చేసి వచ్చే గురువారం లాంఛ నంగా రద్దుచేస్తున్నట్లుప్రకటిస్తారు. కేవలం రెండురోజులను మాత్రమే ఎలాంటి బిల్లులు అయినా ఆమోదింపచేసుకునేందుకు గడువు విధించారు. దీన్నిబట్టిచూస్తే కొన్ని ప్రభుత్వ బిల్లులు ఆమోదం పొందే అవకాశాలు లేవు. ప్రస్తుతరాజకీయ పరిస్థితులను అవలోకిస్తే స్కాటిష్ నేషనల్‌పార్టీ స్కాట్‌లాండ్‌లో తన పట్టునిరూపించుకునేస్థితిలో ఉంది. స్కాట్ ల్యాండ్‌కు స్వాతంత్ర్యం సిద్ధించాలనే పట్టుతో ఉంది. ఇక లిబరల్ డెమొక్రాట్లు తమ విధివిధా నాలను మరింతగా మెరుగుపరుచుకుంటు న్నారు. డెమొక్రాటిక్ యూనియనిస్ట్‌పార్టీ ఉత్తర ఐర్లాండ్‌ను బ్రిటన్‌లో కలిపే ప్రతిపాదనలు సిద్ధంచేసుకుంటున్నది. ఇక కొత్తగా వచ్చిన రిఫార్మ్ పార్టీ కన్సర్వేటివ్‌ల ఓట్లనే ఎక్కువ లాగేసుకోగలదన్న అంచనాలున్నాయి. ఏపార్టీకి మెజార్టీ రాని స్థితి ఇపుడున్నది. ఇదే కొనసాగితే బ్రిటన్‌లో సంకీర్ణ ప్రభుత్వం వచ్చే ఛాయలు ఎక్కువ ఉన్నాయి.

## ఎన్నికల ర్యాలీలో
# కూలిన వేదిక
### ఐదుగురు మృతి!

**మెక్సికో, మే 23:**మెక్సికోలో ప్రమాదం చోటు చేసుకుంది. ఓ రాజకీయ పార్టీ నిర్వహించిన ఎన్నికల సభలో అపశృతి చోటు చేసుకుంది. బలమైన గాలుల కారణంగా వేదిక ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ ఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. జూన్ 2న మెక్సికోలో అధ్యక్ష ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలో రాజకీయ నాయకులు ప్రచారాన్ని హోరెత్తించారు. ఉత్తర మెక్సికో రాష్ట్రమైన న్యూవో లియోన్‌లో అధ్యక్ష అభ్యర్థి జార్జ్ అల్వారెజ్ మేసెజ్ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేజ్‌పై ప్రసంగిస్తూ ఉండగా.. బలమైనగాలులు వీచాయి.

ఈ గాలులకు ప్రచారం కోసం వేసిన వేదిక ఒక్కసారిగా కుప్పకూలింది. ప్రమాదానికి ముందుగా గుర్తించిన స్టేజ్‌పై ఉన్న కొందరు ప్రాణాలను కాపాడుకునేందుకు వేదికపై నుంచి కిందకు దూకేశారు. అయితే, ఈ ఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పోయారు. సుమారు 50మంది గాయపడినట్లు స్థానిక అధికారులు తెలిపారు. 'దురదృష్టవశాత్తు ఐదుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. 50 మందిగాయాల పాలయ్యారు అని ఉత్తర రాష్ట్రమైన న్యూవోలియోన్ గవర్నర్ శ్యామూల్ గార్సియా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌గా ఎక్స్‌వేదికగా తెలిపారు. ఈ మేరకు మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు.




## లింక్డ్‌ఇన్, మైక్రోసాఫ్ట్ ఎగ్జిక్యూటివ్‌లకు
# రూ.28 లక్షల జరిమానా

**న్యూఢిల్లీ, మే 23:** కేంద్రంలోని కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వశాఖ సత్యానాదెళ్ల సిఇఒగా ఉన్న మైక్రోసాఫ్ట్ ప్లాట్‌ఫారాలు యాజామాన్య లబ్దిదారునిస్థాయికింద నిబంధ నలు ఉల్లంఘించినందుకుగాను లింక్డ్ఇన్‌కు 27.10 లక్షల రూపాయలు జరిమానా విధించింది. మైక్రోసాఫ్ట్ అధీనంలోని ప్రొఫెషనల్ నెట్‌వర్కింగ్ ప్లాట్‌ఫామ్, ఇతర టాప్ ఎగ్జి క్యూటివ్‌లపై ఎస్‌బిఒ నిబందనల ఉల్లంఘునకు గాను జరిమానా విధించింది. కంపెనీల చట్టం 2013 ప్రకారం ఈ జరిమానా చెల్లించాలని నోటీసులు జారీచేసింది. కంపెనీ వివరణ కోరితే ప్రస్తుతం భారత ప్రభుత్వం విధించినజరిమానా ఉత్తర్వులను పరిశీలనచేస్తున్నామని, ఏదేశంలో అయినా సరే ఆదేశాలు అమలుచేస్తున్న చట్టా లకు అనుగుణంగా నడుచుకుంటామని ప్రస్తుతం భారత ప్రభుత్వం జారీచేసిన ఉత్తర్వులు పరిశీ లనచేస్తున్నట్లు ప్రకటించింది. ఉత్తర్వులు మైక్రో సాఫ్ట్ చీఫ్ సత్య నాదెళ్లతోపాటు మరో ఎనిమిది మందిఎగ్జిక్యూటివ్‌లకు ఈజరిమానా విధించింది. ఢిల్లీ హర్యానాల కంపెనీల రిజిస్ట్రారు ఆదేశాలు జారీచేసారు. జారీచేసిన ఉత్తర్వులపై అప్పీలు చేసే అవకాశంఉందని, ప్రాంతీయ డైరెక్టర్, ఎంసిఎ లేదాహైకోర్టుల్లో అయినా అప్పీలుచేసు కునే అవకాశం ఉందని లా నిపుణులు చెప్పారు.

# రేవణ్ణ! పోలీసులకు లొంగిపో..
## ప్రజ్వల్‌ను హెచ్చరించిన దేవెగౌడ



**బెంగళూరు, మే 23:** కర్ణాటక సెక్స్ స్కాండల్ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న తన మనవడు ప్రజ్వల్ రేవణ్ణకు మాజీ ప్రధాని దేవెగౌడ గట్టి వార్నింగ్ ఇచ్చారు. ఎక్కడున్నా వెంటనే భారత్‌కు తిరిగి వచ్చి పోలీసుల ఎదుట లొంగిపోవాలని కోరారు. లేదంటే తన ఆగ్రహానికి గురికాక తప్పదంటూ ప్రముఖ సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా గట్టిగా హెచ్చరించారు. ఈ మేరకు ప్రజ్వల్ రేవణ్ణకు ఇదే నా హెచ్చరిక పేరుతో ఓ లేఖను కూడా పోస్టుకు జతచేశారు. నా సహనాన్ని పరీక్షించొద్దు. ఎక్కడున్న భారత్‌కు తిరిగి రావాలి. పోలీసుల ఎదుట లొంగిపోయి చట్టపరమైన విచారణను ఎదుర్కోవాల్సిందిగా ప్రజ్వల్‌ను హెచ్చరిస్తున్నాను. లేదంటే నా ఆగ్రహానికి గురికావాల్సి ఉంటుంది అని దేవెగౌడ ఎక్స్‌లో పేర్కొన్నారు. మే 18న స్థానిక ఆలయానికి వెళ్లినప్పుడు ప్రజ్వల్ రేవణ్ణ గురించి మీడియాతో మాట్లాడినట్లు దేవెగౌడ తన లేఖలో పేర్కొన్నారు. ప్రజ్వల్ చేసిన పని తనకు, తన కుటుంబానికి, సహచరులను, స్నేహితులను, పార్టీ కార్యకర్తలను షాక్‌కు గురిచేసినట్లు చెప్పారు. దాన్నుంచి కోలుకోవడానికి కొంత సమయం పట్టిందన్నారు. అతని ఫారెన్ ట్రిప్‌కు సంబంధించి సమాచారం తనకు పూర్తిగా తెలియదని దేవెగౌడ పేర్కొన్నారు. ఏది ఏమైనా వెంటనే భారత్‌కు తిరిగి రావాలని పోలీసుల ఎదుట లొంగిపోవాలన్నారు. ఇది విజప్తి కాదు, ఇది ప్రజ్వల్‌కు తాను చేస్తున్న హెచ్చరిక అని లేఖలో పేర్కొన్నారు. ఏప్రిల్ 26న జరిగిన కర్ణాటక లోక్‌సభ ఎన్నికల తొలి దశకు ముందు ప్రజ్వల్‌పై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు ఆరోపణలు వచ్చిన విషయం తెలిసిందే. ఆ తర్వాత అతను విదేశాలకు పారిపోయాడు. దీంతో పోలీసులు ప్రజ్వల్‌పై అరెస్ట్ వారెంట్ కూడా జారీ చేశారు. దీంతో వారం రోజుల్లో భారత్‌కు వస్తానని ప్రజ్వల్ ఎక్స్ వేదికగా స్పందించారు. అయితే ఇప్పటివరకు భారత్‌కు రాలేదు. దీంతో ప్రజ్వల్ దౌత్య పాస్‌పోర్ట్‌ను రద్దు చేయాలని కర్ణాటక ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసింది. లైంగిక ఆరోపణల కేసులో ప్రజ్వల్ రేవణ్ణపై ఇప్పటికే న్యాయస్థానం అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. ఈ క్రమంలో వెంటనే అతడి దౌత్య పాస్‌పోర్టును రద్దు చేయాలని విజప్తి చేసింది. మరోవైపు కుమారస్వామి సైతం ప్రజ్వల్‌కు ఇటీవలే కీలక విజప్తి చేశారు. తనపై హెచ్‌డి దేవెగౌడపై ఏ మాత్రం గౌరవం ఉన్నా 48 గంటల్లో స్వదేశానికి వచ్చి సిట్ ఎదుట లొంగిపోవాలని కోరారు. ఎక్కడున్నా భారత్‌కు తిరిగి వచ్చి విచారణకు హాజరుకావాలని అభ్యర్థిస్తున్నాను. ఏ తప్పు చేయకపోతే ఎందుకు భయపడుతున్నావ్? ఎన్ని రోజులు దొంగా పోలీస్ ఆట ఆడుతావు? విదేశం నుంచి వచ్చి విచారణకు సహకరించు అని విజప్తి చేశారు.

# కేజ్రీవాల్ తల్లి దండ్రులను ప్రశ్నించనున్న పోలీసులు



### స్వాతి మలివాల్ ఘటన

**న్యూఢిల్లీ, మే 23:** ఆమ్ ఆద్మీ పార్టీ రాజ్యసభ సభ్యురాలు స్వాతి మలివాల్‌పై ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ సహాయకుడు బిభవ్‌కుమార్ దాడి వ్యవహారం దేశ రాజధాని రాజకీయాలను కుదిపేస్తోంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు ముమ్మరంగా దర్యాప్తు చేస్తున్నారు. సిఎం నివాసంలోనే తనపై దాడి జరిగినట్లు ఎంపి ఫిర్యాదు చేయడంతో అక్కడి సిసిటివి దృశ్యాలను పరిశీలిస్తున్నారు. ఇదే సమయంలో కేజ్రీవాల్ తల్లిదండ్రులను కూడా పోలీసులు ప్రశ్నించనున్నట్లు తెలుస్తోంది. అనారోగ్యంతో బాధపడుతున్న తమ వృద్ధ తల్లిదండ్రులను విచారించేందుకు ఢిల్లీ పోలీసులు సిద్ధమయ్యారంటూ సిఎం నిన్న రాత్రి ఎక్స్‌లో పోస్ట్ చేశారు.

ఈ క్రమంలోనే గురువారం ఉదయం సివిల్ లైన్స్‌లోని కేజ్రీవాల్ అధికారిక నివాసానికి పోలీసులు రానున్నట్లు ఆప్ వర్గాలు వెల్లడిం చాయి. సిఎం తల్లిదండ్రులతో పాటు ఆయన సతీమణి సునీత నుంచి వాంగ్మూలం తీసుకో నున్నట్లు తెలిపాయి. అయితే సిఎం తల్లి దండ్రులను నేడు ప్రశ్నించబోమని పోలీసులు చెప్పినట్లు తెలుస్తోంది. స్వాతి మలివాల్‌పై దాడి ఘటనపై కేజ్రీవాల్ నిన్న తొలిసారిగా స్పందించిన సంగతి తెలిసిందే. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరుగుతుందని ఆశిస్తున్నా. న్యాయం జరగాలి. ఈ కేసులో రెండు కోణాలు ఉన్నాయి.

ఇరుపక్షాల వైపు నిష్పక్షపాతంగా విచారణ జరిపినప్పుడే సరైన న్యాయం అందుతుంది. ప్రస్తుతం ఈ అంశం న్యాయస్థానం పరిధిలో ఉన్నందున ఏమీ మాట్లాడలేను అని ఆయన తెలిపారు. మరోవైపు, తనపై ఉద్దేశపూర్వకంగానే ఆప్ నేతలు ఆరోపణలు చేస్తున్నారని స్వాతి దుయ్యబట్టారు. తన వ్యక్తిగత ఫొటోలు లీక్ చేసేందుకు కుట్రలు జరుగుతున్నాయని ఆమె ఆందోళన వ్యక్తం చేశారు.

## భారత్‌లో బంగ్లా ఎంపి హత్య ఘటన
# సిసిటివి దృశ్యాల్లో రికార్డయిన బ్యాగులే కీలకం!



**కోల్‌కతా, మే 23:** భారత్‌కు వచ్చిన బంగ్లాదేశ్ పార్లమెంట్ సభ్యుడు మహ్మద్ అన్వర్ ఉల్ అజీమ్ దారుణ హత్యకు గురైనట్లు ఆ దేశ ప్రభుత్వం వెల్లడించిన సంగతి తెలిసిందే. ఆయన అదృశ్యమై రోజులు గడుస్తున్నా ఇంతవరకు మృతదేహం లభ్యం కాలేదు. అయితే దర్యాప్తులో భాగంగా పలు కీలక విషయాలు వెల్లడవుతున్నాయి. బిధాన్‌నగర్, బైరక్‌పూర్ పోలిస్ బృందాలు, కేంద్ర ప్రభుత్వ బలగాలు, స్పెషల్ టాస్క్ ఫోర్స్ బృందాలు ఎంపి అదృశ్యం కేసు దర్యాప్తులో భాగమ య్యాయి. ఈ క్రమంలో వారు కోల్‌కతాలోని టౌన్‌హాల్‌కు చేరుకోగా అక్కడ రక్తపు మరకలు కనిపించాయి. కానీ, మృతదేహం ఆచూకీ మాత్రం దొరకలేదు. సమీపంలోని సిసిటివి దృశ్యాల్లో మే 13న ఆ నివాస సముదాయం లోకి అన్వర్‌తోపాటు ఇద్దరు పురుషులు, ఒక మహిళ ప్రవేశించారు. మే 13, మే 15న ఆ ముగ్గురు వేర్వేరు సమయాల్లో బయటకు వెళ్లిపోయారు. కానీ ఎంపి బయటకు వెళ్లినట్లు ఎక్కడా రికార్డు కాలేదని పోలీసులు తెలిపారు. వారిలో ఇద్దరు పెద్ద బ్యాగుల్ని వెంట తీసుకెళ్లడం కనిపించిందని చెప్పారు. వాటిల్లో ఏమున్నాయో తెలియాల్సి ఉంది. ఇదిలా ఉంటే బంగ్లాదేశ్ నుంచి వచ్చిన మహ్మద్ అన్వర్ మే 12న కోల్‌కతా శివారులో ఉన్న తన స్నేహితుడు గోపాల్ బిశ్వాస్ నివాసంలో బస చేశారు. బిశ్వాస్ వెల్లడించిన వివరాల ప్రకారం ఢిల్లీకి వెళ్లనున్నట్లు మే 13న అన్వర్ తనకు ఒక సందేశం పంపారన్నారు.

తాను ఢిల్లీకి చేరుకున్నానని, విఐపిలతో ఉండటంతో మాట్లాడటం కుదరదని మే 15న మరో మెసేజ్ చేసినట్లు చెప్పారు. ఆ నేత కుమార్తె ముమ్తారిమ్ ఫిర్దౌస్‌తో పాటు ఆయన వ్యక్తిగత సహాయకుడికి ఇలాంటి సందేశాలే వచ్చాయన్నారు. మే 16న ఎంపి ఫోన్ నుంచి పిఎకు కాల్ వచ్చింది. ఆ సమయంలో లిఫ్ట్ చేయలేకపోవడంతో వెంటనే కాల్ బ్యాక్ చేశారు. కానీ అవతలివైపు నుంచి ఎలాంటి స్పందన రాలేదు. మే 17న అన్వర్ కుమార్తె నాకు ఫోన్ చేసింది. తర్వాత నేను ఫిర్యాదు చేశాను బిశ్వాస్ తెలిపారు. ఇక ఈ ఘటనలో ఢాకా మెట్రోపాలిటన్ పోలీసులు ముగ్గురుని అరెస్టు చేశారు. వారు మహ్మద్‌తో పాటు భారత్‌కు వచ్చి ఉంటారని, హత్య తర్వాత తిరిగి బంగ్లాకు వచ్చేసి ఉంటారని ప్రాథమికంగా అంచనా వేశారు. ఎంపి మర్డర్ మిస్టరీలో మరో కీలక విషయం వెలుగులోకి వచ్చింది. బెంగాల్ సిఐడి ప్రాథమిక దర్యాప్తు ప్రకారం ఈ హత్యకు ముందే ప్రణాళిక రచించారు. ఇందుకోసం ఆయన పాత స్నేహితుడు సుమారు రూ.5 కోట్లు వెచ్చించారు అని అధికారులు తెలిపారు. ఆ మిత్రుడు అమెరికా పౌరుడని, కోల్‌కతాలో ఒక ఫ్లాట్ ఉందని చెప్పారు. ఆ ఇంటిని ఫోరెన్సిక్ బృందం పరిశీలిస్తోందని చెప్పారు.

# మహిళా సైనికులపై చిత్రహింసలు
## వెలుగులోకి హమాస్ ఉగ్రవాదుల క్రూరత్వం!



**జెరుసలేం, మే 23 :** గతేడాది అక్టోబరులో ఇజ్రాయెల్‌పై హమాస్ ఉగ్రవాదులు చేసిన దాడి తీవ్ర యుద్ధానికి దారితీసింది. అనేకమంది ఇజ్రాయెల్ పౌరులను బందీలుగా చేసుకున్న ఉగ్రవాదులు.. వారిని చిత్రహింసలకు గురిచేసి ప్రాణాలు తీస్తున్నారు. ఈ క్రమంలో ఐదుగురు మహిళా సైనికులను నిర్బంధించి, చిత్రహింసలు పెట్టిన మరికొన్ని విడియోలు తాజాగా బయటకు వచ్చాయి. ఈ దారుణ పరిస్థితులకు సంబం ధించిన విడియోలను బాధిత కుటుంబాలు విడుదల చేసినట్లు సమాచారం. దీనిపై ప్రధాని నెతన్యాహు స్పందిస్తూ.. హమాస్ అంతం తప్పదని మరోసారి హెచ్చరించారు.

హమాస్ ఉగ్రవాదులు మొత్తం 250 మందిని బందీలుగా చేసుకోగా.. అందులో ఏడుగురు మహిళా సైనికులు ఉన్నారు. వారిలో ఒకరిని గాజాలో గ్రౌండ్ ఆపరేషన్ ఇజ్రాయెల్ ఆర్మీ రక్షించింది. మరో మహిళ మాత్రం ఉగ్రవాదుల నిర్బంధంలోనే చనిపోయారు. తాజాగా ఐదుగురు ఉన్న విడియో బయటకు వచ్చింది. తమ పిల్లలు కనిపించడంతో బాధిత కుటుంబాలు ఊపిరి పీల్చుకున్నాయి. కానీ, వారు తీవ్ర గాయాలతో కనిపించడం కలిచివేసింది. ముఖాలు తీవ్ర రక్తస్రావం కావడం, అందులో కొందరు నడవలేని స్థితిలో ఉన్నారు. చేతులు, కాళ్లు, కట్టేసి లాక్కెళుతున్న దృశ్యాలు భయభ్రాంతులకు గురిచేస్తున్నాయి. తుపాకులతో శబ్దం చేస్తూ.. వారిని జీపులోకి ఎక్కిస్తునట్లు కనిపించడం సంబంధీకులను తీవ్ర కలవరపాటుకు గురిచేస్తోంది.

తాజా పరిణామాలపై ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు స్పందించారు. ఆ విడియోలు తనను షాక్‌కు గురిచేశాయన్నారు. వారిని స్వదేశానికి తీసుకువచ్చేందుకు శాయశక్తులా కృషి చేస్తామన్నారు. వారి క్రూరత్వం చూస్తుంటే హమాస్‌ను అంతం చేయాలనే తన సంకల్పాన్ని మరింత బలోపేతం చేస్తోందన్నారు. అయితే, ఈ విడియో ఎప్పటిది. వారు ఇంకా బందీలుగానే ఉన్నారా, లేదా? అనే విషయంపై స్పష్టత లేదు. వీటిపై అటు హమాస్ కూడా స్పందించింది.

అటువంటి ఆపరేషన్ చేసినప్పుడు స్వల్ప గాయాలు సహజమేనని వెల్లడించింది. వారిపై ఎటువంటి భౌతిక దాడికి పాల్పడలేదని పేర్కొంది. ఈ నేపథ్యంలో సమయం వృథా చేయొద్దని.. తక్షణమే హమాస్‌తో చర్చలు జరపాలని ప్రధాని బెంజమిన్ నెతన్యాహును బాధిత కుటుంబాలు వేడుకున్నాయి. ఆలస్యం చేస్తే వారు బతికుండే అవకాశం తక్కువని ఆందోళన వ్యక్తం చేశాయి.

# ‘పోల్’ పదనిసలు


గురువారం న్యూఢిల్లీలో రాహుల్‌గాంధీ బహిరంగసభ సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తల భారీ ప్రదర్శన దృశ్యం

## మోడీ చేస్తున్న సేవలు 22 మందికే: రాహుల్



**న్యూఢిల్లీ, మే 23:** దేవుడు పంపిస్తే దేశ ప్రజలసేవ కోసం వచ్చానని చెపుతున్న మోడీ దేశంలోకేవలం 22 మందికోసం మాత్రమే పనిచేస్తున్నారని, నిరుపేదల సంక్షేమానికి ప్రధాని మోడీచేసిందేమీ లేదని ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ విమర్శించారు. తాను జన్మతహా వచ్చినవాడిని కాదని,భగవంతుని ఆశీస్సులతో దేశప్రజల సేవకు వచ్చానని, ఆభగవంతుడే తనకు ఆశక్తిని ప్రసాదిం చాడని చెప్పే ప్రధాని ఆదాని, అంబాని శ్రేయస్సుకోసం మాత్రమే ఎక్కువ ప్రాధాన్యతనిస్తారని మండిపడ్డారు. వారు కోరితేచాలు అన్ని ప్రభుత్వ ఆస్తులుఅంటే రైల్వేలు, ఓడరేవులు, ఎయిర్ పోర్టులు అన్నీ ఇచ్చేస్తారని, అదేసమయంలో నిరుపేదలు రుణమాఫీకోరినా, రోడ్లు, ఆసుపత్రులు, విద్యావసరులు పెంచాలనికోరినా నరేంద్రమోడీ కనీసం స్పందించరని దుయ్యబట్టారు. తూర్పుఢిల్లీ నియోజకవర్గ అభ్యర్థి కన్హయ్యకుమార్‌కు మద్దతుగా దిల్‌షాద్ గార్డెన్‌లో నిర్వహించినసభలో ఆయన మాట్లాడారు. బిజెపి నిరంతరం రాజ్యాంగాన్ని మార్చాలనే చూస్తోందని రాజ్యాంగప్రతులను చించివేసి పక్కనపడేసేందుకు బిజెపి తహతహలాడుతోందన్నారు. ఈసారి లోక్‌సభ ఎన్నికలు రాజ్యాంగపరిరక్షణకోసమే జరుగుతున్నాయన్నారు. బిజెపి నాయకులు ఎప్పుడూ కూడా రాజ్యాంగం అన్నా, జాతీయ పతాకం అన్నా ఇష్టపడరని అందువల్లనే వారు ఈరెండింటినీ సమూలంగా మార్చివేసే కుట్రలతో ఉన్నారన్నారు. ఈ ఎన్నికలు భారత రాజ్యాంగపరిరక్షణకోసం జరుగుతున్న ఎన్నికలని, రాజ్యాంగం అంటే కేవలం ఒక పుస్తకం కాదని, వేలాది సంవత్సరాల సైద్ధాంతిక వార సత్వ పీఠిక అని అన్నారు. గాంధీ, అంబేద్కర్, నెహ్రూజీల ఆధ్వర్యంలో వెలువడిన రాజ్యాంగం మార్చాలనుకోవడం ఎవ్వరివల్లకాదన్నారు.మార్చాలని, లేదా రద్దుచేయాలని ప్రయత్నించినా దేశంలో కోట్లాదిమంది ప్రజల ఆగ్రహాన్ని బిజెపి చవిచూస్తుందని హెచ్చరించారు. ఆరోవిడత ఎన్నికలకు గురువారంతో ప్రచారం సమాప్తం అయింది. ఢిల్లీఎన్నికలు ఈనెల 25వ తేదీ పోలింగ్ జరుగు తుంది. ఓట్లలెక్కింపు జూన్4వ తేదీ జరుగుతుంది. ఫలితాలు వరుసవెంబడి వెల్లడి అవుతాయి.

## ఒకే వ్యక్తికోసం పనిచేసిన మోడీ సర్కార్: మనీష్ తివారి



**చండీగఢ్, మే 23:** గత పదేళ్లలో బిజెపి ప్రభుత్వం కేవలం ఒకే ఒక వ్యక్తి కోసం పనిచేసిందని కాంగ్రెస్ సీనియర్ నేత, ఆ పార్టీ చండీగఢ్ అభ్యర్థి మనీష్ తివారీ ఆరోపించారు. దేశంలోని 140 కోట్ల మంది ప్రజల బాగు కోసం పనిచేసే ప్రభుత్వం రావాలని తాము కోరుకుంటున్నామని చెప్పారు. తన లోక్‌సభ నియోజక వర్గంలో ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న తివారీ గురువారం మీడియాతో మాట్లాడారు. దేశ ప్రజలందరి కోసం పనిచేసే ప్రభుత్వాన్ని రాహుల్ గాంధీ కోరుకుంటున్నారని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల అనంతరం కేంద్రంలో విపక్ష ఇండియా కూటమి అధికార పగ్గాలు చేపడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మోడీ సర్కార్ పట్ల ప్రజల్లో వ్యతిరేకత నెలకొందని ఆయన అన్నారు.

## నయవంచనతో బీహార్‌ను నట్టేట ముంచారు
### మోడీపై ఆర్జేడి అభ్యర్థి మిసా భారతి ఫైర్




**పాట్నా, మే 23:** ప్రధాని నరేంద్ర మోడీ నయవంచనతో బీహార్‌ను నట్టేట ముంచారని పాటలీపుత్ర లోక్‌సభ నియోజకవర్గ ఆర్జేడీ అభ్యర్థి మిసా భారతి ఆరోపించారు. మోడీ పాటలీపుత్ర రావడం స్వాగతిస్తున్నామని, ఆయన రాకతో ఆపార్టీకి రావాల్సిన మరో 5,000 నుంచి 10,000 ఓట్లు రాకుండా పోతాయని అన్నారు. బీహార్‌కు ప్రత్యేక రాష్ట్ర హోదా, ప్రత్యేక ప్యాకేజ్ ప్రకటిస్తామని కాషాయ పాలకులు ఊదరగొట్టి ఉసూరుమనిపించారని చెప్పారు. బీహార్‌లో యువతకు ఉపాధి పేరిట పలు కర్మాగారాలు ప్రారంభిస్తామని గొప్పలు చెప్పారని గుర్తుచేశారు. తేజస్వి యాదవ్ యువతకు పెద్ద సంఖ్యలో ఉపాధి అవకాశాలు అందుబాటులోకి తీసుకువచ్చారని అన్నారు. 17 ఏళ్లుగా సాధ్యం కాని పనులను తేజస్వియాదవ్ 17 నెలల్లో సాధించారని చెప్పారు. తేజస్వి యాదవ్ కేవలం ఏడాదిన్నరలోనే 5 లక్షల ఉద్యోగాలను యువతకు అందించారని గుర్తుచేశారు. తేజస్వి యాదవ్ చేపట్టిన పనులతో ప్రజల్లో ఆయన పట్ల విశ్వాసం, నిలకడ ఉందని వెల్లడవుతోందని ఆమె చెప్పుకొచ్చారు.

## బిజెపి లోగోతో
# బెంగాల్ గవర్నర్ ప్రచారం
### ఎన్నికల సంఘానికి టిఎంసి ఫిర్యాదు



**కోల్‌కత్తా, మే 23:** రాష్ట్రగవర్నర్ ఆనంద్‌బోస్ రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉంటూ బిజెపి గుర్తును ధరించి ఆపార్టీకి ప్రచారంచేసారని తృణమూల్ కాంగ్రెస్ ఎన్నికల సంఘానికి ఫిర్యాదులుచేసింది. సిఇఒకు ఇచ్చిన ఫిర్యాదులో గరవ్నర్ తన ఛాతిపై బిజెపి లోగోను ధరించి కోల్‌కత్తాలోని రామ్ టెంపుల్‌లోజరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారని ఆరోపించింది. గురువారం గవర్నర్ సివి ఆనాంద్‌బోస్ రామ్‌టెంపుల్‌లోజరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్నారని, పైగా బిజెపి లోగోను ధరించి మరీ ప్రచారానికి వచ్చారని అరోపించింది. గవర్నర్ వైఖరి అప్రజాస్వామికమని, రాజ్యాంగ విలువలను అతిక్రమించినట్లయిందని అంతేకాకుండా ఈవైఖరి స్వేఛ్ఛాయుత నిష్పాక్షిక ఎన్నికలకు విఘాతం కలిగిస్తుందని ఆరోపించింది. గతంలోకూడా గవర్నర్లపై ఎన్నికల సంఘం చర్యలు తీసుకున్న సందర్భాలున్నాయని 1993లో ఎన్నికల సంఘం హిమాచల్‌ప్రదేశ్ మాజీ గవర్నర్ గుల్షేర్ అహ్మద్‌పై చర్యలు తీసుకున్నదని ఎన్నికలసంఘం చర్యల తర్వాత అహ్మద్ తన పదవికిరాజీనామాచేసారని టిఎంసి గుర్తుచేసింది. ఇటీవలే 2019లో రాజస్థాన్ గవర్నర్ కల్యాణ్‌సింగ్ నరేంద్రమోడీ ప్రధానిగా మళ్లీ ఎన్నికవుతారనిచేసిన వ్యాఖ్యలపై ఎన్నికల సంఘానికి ఫిర్యాదులు వెళ్లాయని, అలాగే రాష్ట్రపతికి కూడా ఫిర్యాదులుచేసారని గుర్తుచేసారు. ఇపుడు గవర్నర్‌కూడా నియమావళిని అతిక్రమించినందున క్రమశిక్షణ చర్యలుచేపట్టాలని కోరింది. గవర్నర్‌ను రాష్ట్రపతి నియామకం చేస్తారని, అంతేకాని కేంద్రంలో ఉన్న ప్రభుత్వ సిద్ధాంతాలు, రాజకీయ వ్యూహాలకు ప్రతినిధి కాదని టిఎంసి వెల్లడించింది. ఎన్నికలప్రక్రియలో జోక్యంచేసుకోకుండా ఆనంద్‌బోస్‌ను కట్టడిచేయాలని టిఎంసి డిమాండ్‌చేసింది.

24-5p6exHMNWJQE.qxd:24-5p6exHMNWJQE.qxd 1/1/02 6:18 AM Page 1



# చెన్నకేశవస్వామి ఆలయంలో వైభవంగా వైశాఖపూజ



వైశాఖపూజలో వేదపండితులు, భక్తులు.

**జగ్గయ్యపేట, మే 23, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని శ్రీచెన్నకేశవస్వామి ఆలయంలో గురువారం వేదపండితులు వైభవంగా వైశాఖపూజ నిర్వహించారు. పవిత్ర పాలేటి తీరంలో కొలువుతీరిన శ్రీభూదేవి సమేత చెన్నకేశవస్వామివారి గర్భాలయంలో స్వామివారికి, అమ్మవార్లకు అర్చకులు విశేష పూజలు చేసి కర్పూర నీరాజనాలర్పించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలో సనాతన ఆచారం ప్రకారం వేద పండితులు, బ్రాహ్మణులకు,

వైష్ణవులకు వేసవికాలం పురస్కరించుకుని వైశాఖ పూజలో భాగంగా మధు మామిడి ఫలాలు, ఛత్రం గొడుగు, విశనకర్ర చామరం, నూతన వస్త్రాలు, పాదరక్షలను భక్తులు సంకా భాస్కర్-విజయ దంపతులు, జ్యోతిశ్రీ, ధనశ్రీ అందజేశారు. కార్యక్రమంలో శ్రీచంద్రమౌళీశ్వ రాలయం (పెద్దశివాలయం) స్థానాచార్యులు పిల్లలమర్రి నాగకృష్ణశర్మ, భగవత్‌రామానుజ గోష్టి ప్రతినిధులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు

# ఇండియా కూటమే అధికారంలోకి వస్తుంది!

## - కాంగ్రెస్ నేత వి.హనుమంతరావు



**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మే 23, ప్రభాతవార్త :** దేశంలో ఇండియా కూటమే అధికారంలోకి రాబోతుందని మాజీ రాజ్యసభ సభ్యులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వి.హనుమంతరావు అన్నారు.ప్రజలు మార్పు కోరుకుంటున్నారన్నారని, రాహుల్ గాంధీ నాలుగువేల కిలోమీటర్ల పాదయాత్ర చేసినప్పుడే ఇండియా కూటమి గెలుపు ఖాయమని తెలిపోయిందని ఆయన అన్నారు. గురువారం రాజమండ్రిలోని మాజీ ఎంపీ జివి హర్షకుమార్‌తో కలిసి రాజీవ్‌గాంధీ కాలేజీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హనుమంతరావు మాట్లాడారు. ఇండియా కూటమిపై ప్రధానమంత్రి మోడీ చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించారు. మోడీ, అమిత్‌షాలు దేశంలో అభివృద్ధి ఏమీ చేశారో చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. ఇండియా కూటమిని విమర్శించే నైతికత ప్రధానికి లేదన్నారు. ప్రధాని మోడీ దేశంలో రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని, మద్దతు ధర ఇవ్వలేదని, రుణమాఫీ చేయలేదని వి. హనుమంతరావు విమర్శించారు. అయోధ్య ద్వారం ఇప్పినవారు స్వర్గీయ మాజీ ప్రధాని రాజీవ్‌గాంధీ అయితే ఒకమాట కూడా ఆయన గురించి బయటకు చెప్పరని, అయోధ్య జపంతోనే ఎన్నికలకు మోడీ వెళుతున్నట్లు ఆయన ఆరోపించారు. దేశంలోని బీసీలు, రైతుల గురించి మాట్లాడకుండా ఇండియా కూటమిని తిట్టడమే ధ్యేయంగా పెట్టుకున్నారని అన్నారు. దేశంలో ఇండియా కూటమి గెలుస్తుందని, రాహుల్‌గాంధీ పీఎం అవుతారని అన్నారు. ప్రధానిమోడీ పాలనలో పేదవాడు పేదవాడుగా, ధనికుడు ధనికుడిగా ఉండటమేనని అన్నారు. తిరుమల దర్శనం సందర్భంగా తెలంగాణా సీఎం రేవంత్‌రెడ్డి మాటలు కూడా స్వాగతించేలా ఉన్నాయని, తెలుగు రాష్ట్రాల ప్రజలు కలిసి మెలిసి సోదరులుగా ఉండాలన్నదే కాంగ్రెస్ పార్టీ ధ్యేయమని, తెలుగు వారంతా బాగుండాలేనేదే తన ఆకాంక్ష అని అన్నారు. రెండు రాష్ట్రాల సమస్యలు పరిష్కరించే దిశగా రేవంత్‌రెడ్డి చొరవ చూపడం హర్షణీయం అన్నారు. కొత్త ముఖ్యమంత్రిని కలిసి ఇరు రాష్ట్రాల సమస్యలపై మాట్లాడతానని రేవంత్ చెప్పడం మంచి పరిణామం అన్నారు. విదేశాలలో బ్లాక్ మనీ తెస్తామని, పేదల అకౌంట్స్‌లో వేస్తానని చెప్పిన మోడీ చివరకు ఏమి చేశారని హనుమంతరావు ప్రశ్నించారు. ఏపీ ప్రజల్లో మార్పు వచ్చిందని, కాంగ్రెస్ చేసిన ఏపీ విభజన నేపథ్యంలో ఏపీలో ప్రజలు కోపంతో ఉండేవారని ఇప్పుడు ఆ ప్రభావం ఏమీ లేదని, 2029కి కాంగ్రెస్‌కు మంచి రోజులు ఏపీలో రాబోతున్నాయని హనుమంతరావు జోస్యం చెప్పారు. షర్మిలారెడ్డి ముందుగా ఏపీకి వచ్చి ఉంటే ఏపీలో ఈసారి కూడా కొంత కాంగ్రెస్ పార్టీ మెరుగుపడేదని, అయితే సమయం లేకపోవడం వల్ల ప్రచారానికి ఇబ్బంది అయ్యిందన్నారు. షర్మిల గట్టిగానే పనిచేస్తుందని, ఏపీలో ఫలితాలు ఎవరికి మొగ్గు చూపుతాయో చెప్పడానికి హనుమంతరావు నిరాకరించారు.

అయితే షర్మిల, విజయమ్మలు బయటకు వచ్చినప్పుడే ఏపీలో కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసి ఉంటే నేడు పరిణామాలు వేరేలా ఉండేవని హనుమంతరావు అన్నారు. మాజీ ఎంపీ హర్షకుమార్ మాట్లాడుతూ దేశంలో రైతులు ప్రధాని నట్టేట ముంచారని విమర్శించారు. దేశంలో రైతుల రుణాలు 70వేల కోట్లు రుణాలు రద్దు చేస్తే, బడా పారిశ్రామిక వేత్తలకు 16 లక్షల కోట్ల రూపాయలు రద్దు చేశారని విమర్శించాచారు. సమావేశంలో నగర ప్రముఖులు రామినీడు మురళీ పాల్గొన్నారు.

# బావిలో ఈతకు వెళ్లిన యువకుడు మృతి

**జగ్గయ్యపేట, మే 23, ప్రభాతవార్త :** ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బలుసుపాడు గ్రామశివార్లలో పొలంలో గల దిగుడుబావిలో సరదాగా ఈతకు దిగిన యువకుడు కార్తీక్ నీట మునిగి మృతి చెందాడు. పెనుగంచిప్రోలు మండలం ముచ్చింతాలకు చెందిన యువకుడు కార్తీక్ ముగ్గురు స్నేహితులతో కలిసి గురువారం బలుసుపాడు వచ్చి ఇక్కడి స్నేహితులతో సరదాగా ఈతకు వెళ్ళిన సందర్భంలో ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. కార్తీక్ నీట మునిగి అడుగుకు చేరుకుని తిరిగి పైకి రాకపోవటంతో గ్రామంలోని ఈతగాళ్ళు వచ్చి ప్రయత్నించినా యువకుడి ఆచూకి లభించలేదు. దీంతో గజ ఈతగాళ్ళను రప్పించి వెదికించగా బావి అడుగున ఉన్న మృతదేహంను వెలికితీశారు. యువకుని మృతితో కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. గ్రామ సర్పంచ్ సూర్య ప్రకాష్, చిల్లకల్లు ఎస్ఐ సతీష్ మృతదేహం వెలికితీసేందుకు కృషిచేశారు. చిల్లకల్లు పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు.

## వ్యవసాయ వర్సిటీ ఆధ్వర్యంలో నేడు తెలంగాణలో విత్తన మేళా

**హైదరాబాద్, మే 23, ప్రభాతవార్త:** రానున్న ఖరీఫ్ సీజను సాగుకు సంబంధించి రైతాంగానికి విత్తనాలను అందుబాటులో తీసుకు వచ్చే లక్ష్యంతో తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం విత్తన మేళాను నిర్వహిస్తోంది. మేళాలో వివిధ రకాల పంటలకు సంబంధించిన విత్తనాలను సిద్ధంగా ఉంచుతున్నట్లు వ్యవసాయ యూనివర్సిటీ పరిశోధనా విభాగం డైరక్టర్ డాక్టర్ రఘురామిరెడ్డి తెలిపారు.

# అసమాన వాగ్గేయకారుడు అన్నమయ్య

### భీమవరంలో జరిగిన జయంతి ఉత్సవంలో పాల్గొన్న 250 మంది కళాకారులు

### అన్నమయ్య స్వరార్చన గ్రంథాన్ని ఆవిష్కరించిన గజల్ శ్రీనివాస్



అన్నమయ్య స్వరార్చన గ్రంధాన్ని ఆవిష్కరిస్తున్న గజల్ శ్రీనివాస్

**విజయవాడ,మే23,ప్రభాతవార్తప్రతినిధి:** పద కవితా పితామహుడు,మధుర వాగ్గేయకారుడు. సంకీర్తనల్లో వ్యవహారభాషా వినియోగంతో అద్భుతాలు చేసిన తాళ్ళపాక అన్నమయ్య (అన్నమాచార్య) 616 జయంతిని భీమవరంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆ సప్తగిరి శ్రీనివాసుని సంకీర్తన,ద్విశాతాధిక గళ స్వరాచ్ఛన కార్యక్రమం చేట్టారు.సుమారు 250 మంది కళాకారులు,విద్యార్థులు,వర్దిష్టువులు గురువారం విశేష స్వరార్చనలో భాగం పంచుకుని తన్మయానికి గురయ్యారు.ఈ కార్యక్రమానికి సనాతన ధార్మిక చింతనా పరుడు, ప్రపంచం గర్వించదగిన మాస్ట్రో గజల్ శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు అన్నమయ్య సంకీర్తన స్వరార్చన మహాత్ గ్రంధాన్ని ఈ సందర్భంగా ఆయన ఆవిష్కరిచారు..అనంతరం సనాతన ధర్మ ప్రచారకులు శ్రీ పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామి ఆలయ అధ్యక్షులు కంతేటి వెంకటరాజు జన్మదినం సందర్భంగా ఉద్దరాజు కాశీనాథ రాజు, బాయన చంద్రాజీ.భవన్స్ డైరెక్టర్ ఎంవీఎస్ మూర్తి తదితరులు పాల్గొన్నారు. అన్నమయ్య తెలుగువారికి వరం, పల్లెపదాలను సందర్భోచితంగా రచించారు. ఆయా సంకీర్తనలో ఆయన పొందు పర్చిన పదాలు ఆ నాటి కాలానికి చెందినవిగా కన్పించినా, ఇప్పుడు పండితులు అన్నమయ్య పదాల అర్థాలకు ప్రత్యేక నిఘంటువు ఉండాలనే పరిస్థితి.అన్నమయ్య పదాల్లో సంస్కరించబడిన తెలుగు సంస్కృత పద సంఘంగా మారిన నేపథ్యంలో అన్నమయ్య సంకీర్తనలు అందరికి సుళువుగా కంఠస్తమవుతాయి.

# కోడుమూరులో ప్రైవేటు ట్రావెల్స్ బస్సు బోల్తా

## - ఇద్దరు చిన్నారులు మృతి - డ్రైవర్ అజాగ్రత్త వల్లే ప్రమాదం - సంఘటనా స్థలాన్ని పర్యవేక్షించిన ఎస్పీ జి.క్రిష్ణకాంత్



కోడుమూరు దగ్గర ప్రైవేట్ ట్రావెల్ బస్సు బోల్తా పడిన దృశ్యం

**కోడుమూరు,మే 23, ప్రభాతవార్త :** కోడుమూరు సమీపంలో గురువారం తెల్లవారు జామున 5.30 గంటల ప్రాంతంలో ఆదోనికి చెందిన బిస్మిల్లా ప్రైవేట్ ట్రావెల్ బస్సు అదుపుతప్పి బోల్తా పడింది. ప్రతి రోజు ఆదోని నుంచి హైదరాబాద్‌కు రెగ్యూలర్‌గా ట్రావెల్స్ నడుతూ వస్తున్నారు. ఎప్పటిల్లాగే గత రాత్రి హైదరాబాద్ నుంచి ఆదోనికి తిరుగు ప్రయాణంలో ట్రావెల్ బస్సు వస్తూ ప్రమాదానికి గురైంది. ఈ బస్సులో 29 మంది ప్రయాణీకులు మరో గంటన్నర సమయంలో వారి స్వస్థలాలకు చేరాల్సి ఉండగా అంతలోనే వారిని మృత్యువు వెంటాడింది. కోడుమూరుకు మూడు కిలోమీటర్ల దూరంలో మలుపు దగ్గర ట్రావెల్స్ బస్సు అదుపు తప్పి బోల్తా పడింది. బస్సులో ప్రయాణిస్తున్నా వారిలో ఇద్దరు చిన్నారులు మైదుకూరుకు చెందిన లక్ష్మీ (13),గోవర్ధిని (8)లు అక్కడిక్కడే మృతి చెందారు. మిగిలిన 27 మందిలో ప్రయాణీకులంతా గాయాలకు గురి కాగ వారందరినీ కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వీరితో పాటు హైదరాబాద్ అమీర్‌పేటకు చెందిన భారతి,నందవరం మండలం ముగితి గ్రామానికి చెందిన గౌస్‌మోదీన్,కోసిగి గ్రామానికి చెందిన బదినిహాల్ మౌనిక, ముదగల్లు పస్పావతి, ఆదోనికి చెందిన రాజులు ఉన్నారు. అమలాపురంకు చెందిన పనిశెట్టి లక్ష్మీ,ఎమ్మిగనూరు పట్టణానికి చెందిన అన్నం వెంకట్‌రెడ్డి, రవికుమార్‌లు తీవ్ర గాయాలకు గురి కాగ వీరితో పాటు మిగతా వారిని కూడా కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రెప్పపాటు సమయంలో జరిగిన ఈ ఘోర రోడ్డు ప్రమాద సంఘటనతో ఆ మార్గం అంతా వాహనాలు గంట సేపు ఎక్కడివక్కడే నిల్చి పోయ్యాయి. ప్రమాద సంఘటనను చూసేందుకు కోడుమూరు,ప్యాలకుర్తి గ్రామ ప్రజలు భారీగా చూసేందుకు తరలివచ్చారు. ఈ సంఘటన విషయం తెలుసుకున్న వెంటనే కోడుమూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిస్థితిని సమీక్షించి ప్రమాదానికి గురైన క్షతగాత్రులను 108 వాహనాలల్లో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రలను తరలించేందుకు కోడుమూరు పరిధిలో ఉన్న 6 అంబులెన్సు వాహనాలు హుటా హుటిన ఇక్కడకు వచ్చి సేవలను అందించారు. బస్సు డ్రైవర్ అతి వేగంగా నడపడంతోనే ఈ ప్రమాదం జరిగిందని, ప్రమాదం అనంతరం డ్రైవర్ పరారయ్యారని కోడుమూరు పోలీసులు తెలిపారు. సంఘటనను పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ : కోడుమూరు పరిధిలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాద సంఘటనా విషయంను తెలుసుకున్న వెంటనే జిల్లా ఎస్పీ జి.క్రిష్ణకాంత్,కర్నూలు డిఎస్పీ విజయశేఖర్‌లు ప్రమాద సంఘటనలను పర్యవేక్షించారు.

# నేటి నుంచి ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు

### 4.26 లక్షల మంది దరఖాస్తు

### 926 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు

### జూన్ 3 వరకు కొనసాగింపు

**హైదరాబాద్, మే 23, ప్రభాతవార్త:** రాష్ట్రంలో ఇంటర్మీడియట్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలు నేటి (శుక్రవారం మే 24) నుంచి ప్రారంభం కానున్నాయి. అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకి రాష్ట్రంలో మొదటి, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 4,26,075 మంది దరఖాస్తు చేసుకున్నారు. పరీక్షల కోసం రాష్ట్ర వ్యాప్తంగా 926 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొదటి సంవత్సరం విద్యార్థులకి ఉదయం.. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకి మధ్యాహ్నం పరీక్షలను నిర్వహించనున్నారు. హాల్ టికెట్లపై ప్రిన్సిపాల్ సంతకం లేకపోయి నప్పటికీ డౌన్‌లోడ్ హాల్ టికెట్లను అనుమతించాలని పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్ ఆఫీసర్స్ (సీఎస్‌వో) లను బోర్డు కార్యదర్శి ఆదేశించారు. జూన్ 3 వరకు పరీక్షలు కొనసాగనున్నాయి. ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షల కోసం 926 కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొదటి సంవత్సరం జనరల్ విద్యార్థులు 2,54,100 మంది, ఒకేషనల్‌న విద్యార్థులు 18,896 మంది దరఖాస్తు చేసుకున్నారు.

ద్వితీయ సంవత్సరం జనరల్ విద్యార్థులు 1,37,994 మంది దరఖాస్తు చేసుకోగా.. ఒకేషనల్ విద్యార్థులు 15,085 మంది దరఖాస్తు చేసుకున్నారు. మొత్తంగా ఇంటర్ అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలకి 4,26,075 మంది దరఖాస్తు చేసుకున్నారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు ఉదయం 9 గంటల నుంచి 12 గంటల వరకు పరీక్షలను నిర్వహించనుండగా.. ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు మధ్యాహ్నం 2.30 గంటల నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు పరీక్షలను నిర్వహిస్తారు. ఇంటర్ జనరల్, ఒకేషనల్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలను జూన్ 4 నుంచి 8 వరకు నిర్వహిస్తారు. జూన్ 10న ఇంగ్లీష్ ప్రాక్టికల్ పరీక్షను మొదటి సంవత్సరం విద్యార్థులకు నిర్వహిస్తారు. జూన్ 11న ఎన్విరాన్ మెంటల్ ఎడ్యుకేషన్ పరీక్షను.. జూన్ 12న ఎథిక్స్ అండ్ హ్యూమన్ వాల్యూస్ పరీక్షను నిర్వహించనున్నారు.

# మరికొన్ని వారాల్లోనే మూడోప్రపంచ యుద్ధం!

## జ్యోతిష్కుల అంచనాలు




**న్యూఢిల్లీ, మే 23:** రెండు ప్రపంచ యుద్ధాలను చవిచూసిన ప్రపంచం ఇపుడుమూడో ప్రపంచ యుద్ధానికి సిద్ధం అవుతోందంటూ జ్యోతిష్కుల అంచనాలు పెరుగుతున్నాయి. సాధారణంగానే పలువురు జ్యోతిష్కులు ఇలాంటి అంచనాలు ప్రకటించడం సహజం నోస్ట్రాడమస్, బాబా వంగాతో సహా చాలా మంది మూడో ప్రపంచ యుద్ధం గురించి ఎప్పటికిప్పుడు సోషల్ మీడియాల్లో తమతమ అంచనాలు పోస్టు చేస్తుంటారు. ఇపుడు తాజాగా పంచ్‌కులకు చెందిన విశాల్‌కుమార్‌అనే జ్యోతిష్కుడు మూడో ప్రపంచ యుద్ధానికి కొన్ని వారాలే ఉందని, అత్యంత సమీపంలోనే మూడవ ప్రపంచ యుద్ధం వస్తున్నదంటూ తన సోషల్‌మీడియా ప్లాట్‌ఫామ్‌పై చెప్పేసాడు. జూన్ 18వ తేదీ మూడోప్రపంచ యుద్ధాన్ని ప్రేరేపించేందుకు అనువైన గ్రహ ఉద్దీపనలు కలిగి ఉందని, అయితే జూన్ పదినుంచి లేదా జూన్ 29 తేదీల్లోకూడా ప్రపంచ యుద్ధం దాపురించే సంకేతాలు కనిపిస్తున్నా యని జ్యోతిష్కుడు అంచనావేసాడు. పంచ్‌కులకు చెందిన కుమార్ తనను తానుప్రపంచ సంఘటనలనున అంచనావేసే జ్యోతిష్కుడిగా చెప్పుకున్నాడు. ప్రపంచ వ్యాప్తంగా హాట్ స్పాట్‌లలో యుద్ధపరిస్థితులకు సం బంధించి 2024 చాలా ఆందోళనక రంగా ఉంటుందని అంచనావేసాడు. మే 8వ తేదీనాటికి ఉభయ కొరియాలు, చైనా తైవాన్, ఇజ్రాయిల్‌ఇతర దేశాలతో కూడిన మధ్యప్రాచ్యం వంటి యుద్ధ రంగాల్లో అత్యంత తీవ్రత నమోదవుతుందని జ్యోతిష్కుడి అంచనా. మధ్యప్రాచ్యం, ఉక్రెయిన్ రష్యా, నాటో కూటమి ఆగ్రహాలను కూడా వ్యక్తీకరించవచ్చని అతడు వెల్లడించాడు. కుమార్ లింక్డ్‌ఇన్ ప్రొఫైల్‌ప్రకారం ఆతడు ఒక వేద జ్యోతిష్కుడిగా పరిచయం చేసుకున్నాడు. భవి ష్యత్ సంఘటనలను అంచనావేయడానికి గ్రహాల అమరికనున చూపించే చార్ట్‌లను ఉపయోగిస్తుంటాడు. ఇపుడు కుమార్ వేసిన అంచనాలు ఎంతవరకూ నిజమవుతాయో వేచి చూడాల్సిందే.

# పార్లమెంటు ఎన్నికల్లో 1,644 మంది నేరచరితులే!



**న్యూఢిల్లీ, మే 23:** దేశవ్యాప్తంగా కొనసాగుతున్న ఏడువిడతల సార్వత్రిక ఎన్నికల్లో నేరచరితులైన అభ్యర్థులు 1644 మంది ఉన్నట్లు ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక ఏడీఆర్ వెల్లడించింది. మొత్తం 8360 మంది అభ్యర్థులు బరిలో ఉంటేవారిలో 1644 మందిపై క్రిమినల్ కేసులున్నాయి. 1188 మంది అభ్యర్థులపై తీవ్ర నేరారోపణలున్నాయని, హత్య, హత్యాయత్నం, మహిళలపై నేరాలు, విద్వేషపూరిత ప్రసంగాలకు సంబంధించిన ఆరోపణలు న్నాయని ఎడిఆర్ నివేదిక వెల్లడిం చింది. మొత్తం 8360 మయంది అభ్యర్థుల్లో 8337 మంది అఫిడవిట్లను పరిశీలించినట్లు ఎడిఆర్ వివరించింది. తొలిదశ ఎన్నికల్లోమొత్తం 1618 మంది పోటీపడగా అందులో 252 మందిపై క్రిమినల్‌కేసులున్నట్లు ప్రస్తావించింది. వీటిలో 161 మందిపై తీవ్రమైన నేరారోపణలు న్నాయి. రెండోదశలో మొత్తం 1192 మంది అభ్యర్థులు పోటీపడగా 250 మందిపై క్రిమినల్ కేసులున్నాయి. వాటిలో 167 మందిపై తీవ్రస్థాయి కేసులున్నట్లు తెలిపింది. మూడోదశ ఎన్నికల్లో 1352 మంది అభ్యర్థులు పోటీచేయగా 244 మందిపై క్రిమినల్‌కేసులు ఉన్నాయి. వారిలో 172 మందిపై తీవ్రమైన అభియో గాలున్నాయి. ఏపీ తెలంగాణసహా ఇతర రాష్ట్రాల్లో జరిగిన నాలుగోదశలో అత్యధికంగా 1710 మంది అభ్యర్థులు పోటీచేస్తే వారిలో 360 మందిపై క్రిమినల్‌కేసులున్నాయి. 274 మందిపై తీవ్ర నేరారోపణలున్నాయి.

ఇక ఐదో దశలో 695 మంది అభ్యర్థులు పోటీ చేసారు. వారిలో 159 మందిపై క్రిమినల్‌కేసులున్నాయి. 122 మందిపై తీవ్రస్థాయి నేరాలున్న కేసులున్నట్లు ఎడిఆర్‌నివేదిక వెల్లడించింది. ఆరోదశలో పోటీపడే 866 మంది అభ్యర్థుల డేటా విశ్లేషించగా 180 మందిపైక్రిమినల్‌కేసులున్నాయి. వారిలో 141 మందిపై తీవ్రకేసులున్నాయని వివరించింది. చివరిదయిన ఏడోదశలో 904 మంది అభ్యర్థులు దాఖలుచేస్తే వారిలో 199 మందిపై కేసులున్నాయి. 151 మందిపై తీవ్రస్థాయి నేరాలుచేసినట్లు కేసులున్నాయని సంస్థ వెల్లడించింది. కాగా మే 25న ఆరోదశ, జూన్ ఒకటవ తేదీ తుదిదశ లోక్‌సభ ఎన్నికల పోలింగ్‌ఝుజరగనుంది. నాల్గవ తేదీ ఫలితాలు వెలువడతాయి.

# వరంగల్ ఎంజిఎంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం

### 24 గంటల్లో నివేదికకు మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశం

**హైదరాబాద్, మే 23, ప్రభాతవార్త:** వరంగల్ ఎంజిఎం ఆసుపత్రిలో విద్యుత్ సరఫరాకు సుమారు ఐదు గంటలపాటు అంతరాయం కలిగిన ఘటనపై రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ విచారణకు ఆదేశించారు. ఈ ఘటనపై మంత్రి దామోదర శాఖకు సంబంధించిన ఉన్నతాధికారులతో సమీక్షించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగిన ఘటనలో రోగులు తీవ్ర ఇబ్బందులు గురి కావడానికి బాధ్యులను గుర్తించి 24 గంటల్లో నివేదిక ఇవ్వాలని టీఎస్ఎంఎస్ఐడీసీ మేనేజింగ్ డైరెక్టర్‌ను ఆదేశించారు. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడినప్పుడు వైద్య, ఆరోగ్య సేవలకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా జనరేటర్‌ల ద్వారా సేవలు అందించేందుకు చర్యలు తీసుకో వాలన్నారు. రానున్న వర్షాకాలంలో వరంగల్ తరహా ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలనీ, రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో జనరేటర్లను ఇంజినీర్లతో తనిఖీ చేయించాలన్నారు. అవి అందుబాటులో లేని చోట్ల కొత్తవి ఏర్పాటు చేయాలని ఆదేశించారు. కాగా, ఇప్పటికే ఆసుపత్రిని పరిశీలించిన జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఎంజిఎం సూపరింటెండెంట్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

# బిసిల అణిచివేతకు ఎపి, తెలంగాణ యత్నం

**హైదరాబాద్, మే 23, ప్రభాతవార్త:** బిసిల హక్కులను కాలరాసేలా, బిసిలను అణచివేసేలా ఎపి, తెలంగాణ ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయని ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు డా.లక్ష్మణ్ అన్నారు. గురువారం పార్టీ కార్యా లయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. పశ్చిమబెంగాల్‌లో చట్టవిరుద్ధంగా ముస్లిం ఉపకులాలకు ఇచ్చిన హోదాను రద్దు చేస్తూ కలకత్తా హైకోర్టు తీర్పు నివ్వడం స్వాగతిస్తున్నట్లు పేర్కొన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం పాటుపడుతున్న మమతాబెనర్జీ ప్రభుత్వంతో పాటు కాంగ్రెస్ పార్టీ, విపక్ష పార్టీల నైజం బయటపడిందన్నారు. ఎటువంటి శాస్త్రీయ విధానాలను అవలంబించకుండా, సర్వేలు చేపట్టకుండా మూకుమ్మడిగా మతపరమైన రిజర్వేషన్లు చేపట్టి అన్యాయం చేస్తున్నారన్నారు. ఏపి, తెలంగాణలోనూ బిసి ఈ కోటా పేరుతో మతపమైన రిజర్వేషన్లు ఇవ్వడం కూడా రాజ్యాంగ విరుద్ధమే అన్నారు. కర్నాటకలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం కేటగిరి 2 బి కింద ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించి బిసిలకు అన్యాయం చేస్తున్నారన్నారు. బిసిల హక్కులను కాలరాసేలా, బిసిలను అణచివేస్తున్నారన్నారు. కేవలం మైనార్టీలను సంతృప్తిపరచడం కోసం బిసిల ప్రయోజనాలను తాకట్టుపెట్టడం దుర్మార్గం అన్నారు. కలకత్తా హైకోర్టు తీర్పును అమలు చేయమని ముఖ్యమంత్రి హోదాలో మమతాబెనర్జీ మాట్లాడటం రాజ్యాంగాన్ని అవమానపరచడమే అన్నారు. బిసిల హక్కుల పట్ల న్యాయం స్థానం ఇచ్చిన తీర్పును పశ్చిమబెంగాల్ సిఎం గౌరవించకుండా, అమలు చేయమని మాట్లాడటాన్ని ఖండిస్తున్నామన్నారు. రాజ్యాం గబద్ద పదవిలో ఉండి న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పును అమలు చేయమని మాట్లాడటాన్ని ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. రాజ్యాంగబద్ద పదవిలో ఉండి న్యాయస్థానాలు ఇచ్చిన తీర్పునకు వ్యతిరేకంగా మాట్లాడుతున్నారన్నారు. వారి తీరుతో అంబేడ్కర్ ఆత్మఘోషిస్తుందన్నారు. ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, విపక్ష పార్టీలు కోర్టు తీర్పులను కూడా రాజకీయాలకు ముడిపెడుతూ ప్రజాస్వా మ్య వ్యతిరేకులుగా మాట్లాడుతున్నా రన్నారు.


తెలంగాణలో బిసి ఈ పేరుతో నాలుగు శాతం రిజర్వేషన్లు ముస్లింలకు అదనంగా ఇవ్వడంతో పాటు బిసిలకు అన్యాయం జరుగుతోందని, అనేకసార్లు ప్రశ్నించామన్నారు. బిసిల హక్కుల రక్షణ కోసం తాము ప్రశ్నిస్తున్న రాష్ట్ర ప్రభుత్వంతో పాటు విపక్షాలు పట్టించుకోవడం లేదన్నారు. కేవలం మైనార్టీ ఓట్ల కోసం బిసిల హక్కులను కాలరాస్తూ, బిసిల ప్రయోజనాలను పణంగా పెడుతున్నారన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలు స్పందించాలన్నారు.

# రాహుల్‌గాంధీకి తెలంగాణ మామిడిపళ్ల బాక్స్ బహూకరణ



**హైదరాబాద్, మే 23, ప్రభాతవార్త:** ఢిల్లీ ఎన్నికల ప్రచారం చివరి రోజున కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ తెలంగాణ జగిత్యాల జిల్లా మల్యాల మామిడిపండ్లు బహుమతిగా అందుకున్నారు. టిపిసిసి రాష్ట్ర ఆర్గనై జింగ్ సెక్రటరీ డా.గుజ్జుల శ్రీని వాసరెడ్డి గురువారం ఢిల్లీలో తెలంగాణ భవన్‌కు వచ్చిన రాహుల్ గాంధీకి మల్యాల మామిడిపండ్ల బాక్స్‌ను అందించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా మల్యాల, ధర్మారం, చొప్పదండి, మానకొండూర్ మామిడి పళ్లకు ఢిల్లీ పురవీధుల్లో చాలా డిమాండ్ ఉంటుంది. డాక్టర్ గుజ్జుల శ్రీనివాస్‌రెడ్డి మామిడి పండ్ల పెట్టెను ఇవ్వడంతో రాహుల్ చాలా సంతోషపడుతూ వాటిని స్వీకరించారు. గుజ్జల శ్రీనివాసరెడ్డికి అభినందనలు తెలిపారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
శుక్రవారం, 24 మే, 2024



## ఇంటింటి గోవిందుడు కల్యాణంలో సిఎం రమేష్




8లో

### షిర్డీ సాయిబాబా సన్నిధిలో
## వంశీకృష్ణ శ్రీనివాస్ దంపతులు



ప్రముఖ పుణ్యక్షేత్రం షిర్డీలోని సాయిబాబా ఆలయాన్ని దక్షిణ నియోజకవర్గ కూటమి అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ , పద్మజ దంపతులు గురువారం దర్శించుకున్నారు. దీనిలో భాగంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వీరికి ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలు అందజేశారు.
ఈ సందర్భంగా వంశీకృష్ణ మాట్లాడుతూ సాయిబాబా సన్నిధికి రావడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ఈయనతోపాటు జనసేన నేతలు సునీల్, రఘు పాల్గొన్నారు.

- ప్రభాతవార్త, విశాఖపట్నం

# టెన్షన్ ... టెన్షన్

- అధికార, ప్రతిపక్ష పార్టీలలో ధీమా - జోరుగా సాగుతున్న బెట్టింగులు

**అనకాపల్లి, మే 23, ప్రభాతవార్త**

జరిగిన సార్వత్రిక ఎన్నికల ఫలితాల కోసం రాజకీయ పార్టీలే కాదు ప్రజలు కూడా ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. పోలింగ్‌కు కౌంటింగ్‌కు నడుమ 20 రోజుల వ్యవధి ఉండడంతో బరితో ఉన్న అభ్యర్థులు టెన్షన్ తట్టుకోలేక పోతున్నారు. నియోజకవర్గాల్లో కేడర్‌తో మండలాల వారీగా సమీక్షలు జరుపుతున్నారు. ఏ గ్రామంలో మనకు బాగుంది, ఎక్కడ బాగోలేదని సమీక్ష జరిపి మెజార్టీ ఎంత వస్తుందో లెక్కలు వేసుకుంటున్నారు. ఫైనల్‌గా మనమే గెలుస్తామని అభ్యర్థి ధీమాగా చెప్పడంతో కేడర్ ధైర్యంగా బెట్టింగులకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. అలాగే నోట్ల పంపిణీపై కూడా సమీక్షలు ఇరు పార్టీలు చేపట్టాయి. పంపిణీ ఏ విధంగా జరిగింది. ఇందులో కార్యకర్తలు నాయకులు చేతివాటంపై చర్చ జరిగి లాభనష్టాలు బేరీజు వేసుకుంటున్నారు. కొంత మంది అభ్యర్థులు తమకు బాగా నమ్మకస్తులైన వారితో టీమ్‌లు ఏర్పాటు చేసి ఏరియాల వారీగా, బూత్‌లో వారిగా పక్కా సమాచారం సేకరిస్తున్నారు. ఎక్కడ చూసినా ఎవరు గెలుస్తారు? వైసీపీ గెలుస్తుందని ఆ పార్టీ సాను భూతిపరులు, ఈసారి అధికారం తమదేనని కూటమి పార్టీల సానుభూతి పరులు పబ్లిక్‌లో మాట్లాడుకుంటుంటే ప్రజలు అయోమ యంలో ఉన్నారు. విచిత్రం ఏమిటంటే గతంలో ఎన్నడూ లేని విధంగా మహిళలు కూడా ఎవరు గెలుస్తారనే చర్చల్లో పాల్గొనడం విశేషం. పోటీలో ఉన్న అభ్య ర్థులు లేకపోయినప్పటికీ ద్వితీయ శ్రేణి నాయ కులు, కార్యకర్తలతో పార్టీ కార్యాలయాలు కళకళ లాడుతున్నాయి. గ్రామాలో యువకుల మధ్య వాగ్వాదాలు, స్వల్ప ఘర్షణలు కూడా చోటుచేసు కుంటున్నాయి. దీనికి తోడు ఆయా పార్టీ సోషల్ మీడియా అడ్డగోలు సర్వేలతో ప్రజలను మరింత అయోమయానికి గురి చేస్తుంది. ఈ సోషల్ మీడియా మాయాజాలం తెలియన - మిగతా 8లో

## వంశీకృష్ణకు ఘన స్వాగతం

విమానాశ్రయానికి భారీ సంఖ్యలో చేరుకున్న అభిమానులు, కార్యకర్తలు



8లో

### ప్రశాంత వాతావరణంలో
## కౌంటింగ్‌కు పటిష్ట ఏర్పాట్లు

- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించిన కలెక్టర్ మల్లికార్జున్



8లో

## వైభవంగా రెండోవిడత చందన సమర్పణ

పుణ్యస్నానాలు ఆచరించేందుకు వచ్చిన భక్తులతో కిక్కిరిసిన వరాహపుష్కరిణి



8లో

## శాస్త్రోక్తంగా నరసింహ యజ్ఞం

- ప్రపంచ శాంతి, సర్వదోష నివారణ కాంక్షిస్తూ - హరేకృష్ణ మూమెంట్ ఆధ్వర్యంలో నిర్వహణ



8లో

## రాజ్యలక్ష్మి అమ్మవారి సన్నిధిలో గంటా పూజలు



8లో

## బూత్ స్థాయి లెక్కింపు ఏజెంట్ నేతలతో సమావేశం

- వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు హాజరు



8లో

## ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు చేయండి

- అధికారుల సమావేశంలో అల్లూరి కలెక్టర్ విజయ సునీత



10లో

## కెజిహెచ్‌కు 5 బ్యాటరీ కార్లు

రోగుల రవాణా కోసం అందజేత .. ప్రారంభించిన కలెక్టర్ మల్లికార్జున్



8లో

## రామచంద్రమ్మ సారె ఊరేగింపు



10లో

## నగరంలో పోలీసుల కార్డన్‌సెర్చ్

- జోన్-2 పరిధిలో మూడు సమస్యాత్మక ప్రాంతాల్లో తనిఖీలు
- భారీగా మద్యం బాటిళ్లు స్వాధీనం



8లో

## అదుపు తప్పి.. పేపర్ లోడ్ లారీ బోల్తా

ఎన్ఏడి ఫ్లైఓవర్‌పై ఘటన.. కేసు నమోదు చేసిన ఎయిర్‌పోర్టు ట్రాఫిక్ పోలీసులు



8లో

## ఇంటింటి గోవిందుడు కల్యాణంలో సిఎం రమేష్

అనకాపల్లి, మే 23, ప్రభాతవార్త

అనకాపల్లి పట్టణం రింగ్‌రోడ్డు పెంటకోట కన్వెన్షన్ హాలులో అన్నమాచార్య వాగ్గేయ వరదాయిని నిర్వాహకులు తిమ్మాపాత్రుని చక్రవర్తి, కొణతాల సూరి అప్పారావు దంపతుల ఆధ్వర్యంలో 175వ ఇంటింటి గోవిందుడు శ్రీనివాస కల్యాణంలో అభ్యర్థి సీఎం రమేష్, మాజీ శాసనసభ్యులు గవిరెడ్డి రామానాయుడు, బీసీ సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ మల్లా సురేంద్ర, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కోట్ని బాలాజీ పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన నిర్వాహకుల్ని సీఎం రమేష్ అభినందించారు.

## షిర్డీలో వంశీకృష్ణ శ్రీనివాస్‌కి ఘన స్వాగతం

విశాఖపట్నం, మే 23, ప్రభాతవార్త

విశాఖ జనసేన పార్టీ నగర అధ్యక్షులు దక్షిణ నియోజకవర్గ కూటమి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్‌కి షిరిడీ విమానాశ్రయంలో అభిమానులు ఘన స్వాగతం పలికారు. అనంతరం మహారాష్ట్ర సంప్రదాయ పద్ధతిలో దుస్సాలువా, పుష్పగుచ్ఛం అందజేసి పెద్దఎత్తున విమానాశ్రయం నుంచి షిరిడీ సాయినాధుని మందిరం వరకు పెద్దఎత్తున ర్యాలీగా టెంపుల్ వరకు చేరుకున్నారు. ఈ సందర్భంగా వంశీకృష్ణ అభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో స్థానిక అభిమానులు 29వ వార్డు జనసేన నాయకులు మన్యాల శ్రీనివాస్ మిత్రులు, తదితరులు పాల్గొన్నారు.

## శాస్త్రోక్తంగా రెండోవిడత చందన సమర్పణ

సింహాచలం, మే 23, ప్రభాతవార్త

ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరహాలక్ష్మి నృసింహస్వామివారికి రెండవ విడత చందనం సమర్పణ ఘనంగా జరిగింది. వైశాఖ పౌర్ణమి పురస్కరించుకొని స్వామి అమ్మవార్లుకు వెకువజామున ఆరాధనతో అర్చకస్వాములు మేల్కొలిపారు. అనంతరం వైదిక స్వాములు సుప్రభాతసేవ, ప్రత్యేక పూజలు నిర్వహించారు. సుగంధద్రవ్యాలను మిళితం చేసిన మూడు మణుగులు 125 కేజీలు చందనాన్ని సమర్పించారు. ప్రతి ఏటా వైశాఖ పౌర్ణమి దేశ వ్యాప్తంగా మత్స్యకారులు తరలివస్తుంటారు. తెల్లవారు జాము నుంచి పుణ్యస్నానాలు ఆచరించేందుకు వచ్చిన భక్తులతో స్వామివారి వరహాపుష్కరిణి ,తొలి పావంచా భక్తులతో కిక్కిరిసిపోయింది. వంటలు చేసుకుని స్వామివారికి నేవద్యం సమర్పించి స్వామిని కీర్తిస్తూ తొలిపావంచా వద్ద నున్న సింహాద్రి అప్పన్నను దర్శించుకున్నారు.

## శాస్త్రోక్తంగా నరసింహ యజ్ఞం

విశాఖపట్నం, మే 23, ప్రభాతవార్త

నరసింహ జయంతి సందర్భంగా హరేకృష్ణ మూవ్మెంట్ విశాఖపట్నం ఆధ్వర్యంలో పాండురంగాపురం శ్రీ పాండురంగ స్వామి దేవస్థానంలో ఆలయ కమిటీ పిఆర్‌డబ్ల్యుపి అసోసియేషన్ ఆధ్వర్యంలో నరసింహ యజ్ఞాన్ని ఘనంగా శాస్త్రబద్ధంగా యజ్ఞకుండీని అలంకరించి వేద పండితులచే మంత్రోచ్ఛారణల మధ్య నరసింహ యజ్ఞం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. హరేకృష్ణ మూవ్మెంట్ అధ్యక్షులు నిష్కించిన భక్తదాన నరసింహస్వామి అవతారం ప్రాముఖ్యతను భక్తులకు వివరించారు. హరే నామ సంకీర్తనలతో నరసింహస్వామికి శ్రీ పాండురంగ స్వామికి మంగళ హారతులిచ్చారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమం నిర్వహణకు సహకరించిన పాండురంగాపురం ఆలయ కమిటీ పీఆర్‌డబ్ల్యుపి అసోసియేషన్ నిష్కించిన భక్తదాన అభినందించారు.

## రోగుల రవాణాకు 5 బ్యాటరీ కార్లు అందజేత

విశాఖపట్నం, మే 23, ప్రభాతవార్త:

రోగుల రవాణా కోసం 24/7 బ్యాటరీతో పనిచేసే 5 బ్యాటరీ కార్లను కింగ్ జార్జ్ ఆసుపత్రి కేజీహెచ్ కు రినెల్ (విశాఖ స్టీల్‌ప్లాంట్) అందజేసింది. డా. ఎ మల్లికార్జున, విశాఖ డైరెక్టర్ ప్రాజెక్టులు అదనపు ఛార్జ్ డైరెక్టర్ రినెల్ విశాఖ స్టీల్‌ప్లాంట్ ఎకె బాగ్చి చే లాంఛనంగా ప్రారంభించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ మలి ఇకార్పొరేట్ సంస్థ అయిన రినెల్ సిఈఆర్‌లో భాగంగా కేజీహెచ్ వైజాగ్ కోసం 5నంబర్‌లు బ్యాటరీతో నడిచే వాహనాలను అందించింది. డా ఎ మల్లికార్జున జిల్లా కలెక్టర్ , జిల్లా మేజిస్ట్రేట్ విశాఖ డైరెక్టర్ అదనపు ఛార్జ్ డైరెక్టర్ ఆపరేషన్ రినెల్ విశాఖ స్టీల్ ప్లాంట్ ఎకె బాగ్చి సంయుక్తంగా బ్యాటరీ కార్లను ప్రారంభించారు. బ్యాటరీతో నడిచే ఈ 5 కార్లు ధర దాదాపు రూ. 40 లక్షలు ఈ సందర్భంగా కలెక్టర్ ఏ. మల్లికార్జున మాట్లాడుతూ ఎంతో సేవా తత్పఊరతతో రోగులకు ఎంతగానో సహాయ పడే బ్యాటరీ కార్లను విశాల హృదయంతో ముందుకు వచ్చి కేజీహెచ్ కు అందజేసినందుకు రినెల్ విశాఖ స్టీల్ ప్లాంట్ యాజమాన్యాన్ని జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా ప్రశంసించారు. రోగులకు ఎంతగానో సహాపడే బ్యాటరీ కార్లను అందజేసినందుకు డాక్టర్ పి అశోక్ కుమార్ సూపరింటెండెంటే కేజీహెచ్ విశాఖ ఉక్కు కార్మాగారా యాజమాన్యానికి దన్యవాదాలు తెలియజేశారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ విశాఖ ఉక్కు కర్మాగారం డైరెక్టర్ రినెల్ విశాఖ స్టీల్ ప్లాంట్ కెకె బాగ్చికు ప్రత్యేక జ్ఞాపిక అందజేశారు. ఈసందర్భంగా విశాఖ ఉక్కు కర్మాగారం డైరెక్టర్ ప్రాజెక్టులు అదనపు ఛార్జ్ డైరెక్టర్ రినెల్ విశాఖ స్టీల్ ప్లాంట్ స్టీల్ ప్లాంట్ ఎకె బాగ్చి మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారం సమాజ శ్రేయస్సు కోసం ఎన్నో సంవత్సరాలుగా ప్రజలకి ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తోందని ఇటువంటి ఒక ఉదాత్తమమైన కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందని ఏ కె బాగ్చి తెలియజేసారు. అనంతరం డా. ఎ మల్లికార్జున జిల్లా కలెక్టర్ ఉక్కు కర్మాగారం డైరెక్టర్ ఎకె బాగ్చి స్వయంగా బ్యాటరీ కార్లను కేజీహెచ్ ప్రాంగణంలో నడిపారు. విశాఖ ఉక్కు కర్మాగారం కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ విభాగం ఈ కార్యక్రమాన్ని సమన్వయపరిచింది. రినెల్ కార్పొరేట్ ఎన్విరాన్మెంట్ రెస్పాన్సిబిలిటీ చొరవ కింద విశాఖలో కింగ్ చార్జి హాస్పిటల్స్‌కు పర్యావరణ అనుకూలమైన బ్యాటరీతో నడిచే వాహనాలు 3 సంఖ్యలు 6-సీటర్ వాహనాలకు విశాఖ ఉక్కు కర్మాగారం అందజేసింది. ఈ 5బ్యాటరీతో నడిచే కార్లు కేజీహెచ్ అసుపత్రిలో పేదలు వృద్ధులు వికలాంగులు గాయపడినవారు గర్భిణీ స్త్రీలు తల్లీబిడ్డ ఇతర నిరుపేదలు కేజీహెచ్ ఆవరణలో అంటే క్యాజువాలిటీ ఓపి వార్డు కు సంబంధిత విభాగాలు, వార్డులు, ల్యాబ్‌లు డయాగ్నస్టిక్ సెంటర్లు, మెడిసిన్ స్టోర్లకి నిర్దేశించిన వివిధ ప్రదేశం ప్రకారం 3 షిఫ్ట్‌లు జనరల్ షిఫ్ట్ సోమంది రోగులు వారి అటెండెంట్లు రవాణాకు బాగా సహాయపడతాయి. లబ్ధిదారులు కేజీహెచ్ వద్ద విశాఖ, ఆంధ్రప్రదేశ్ పొరుగు రాష్ట్రాలైన ఒరిస్సా ఛత్తీస్‌గఢ్ జిల్లాల నుండి ప్రతిరోజూ సుమారు 23ల మంది రోగులు చికిత్స నిమిత్తం వస్తుంటారు ప్రతిరోజు దాదాపు 1475 మంది రోగులు 27 ఎకరాల విస్తీర్ణంలో వివిధ ప్రాంతాలలో విస్తరించి ఉన్న కేజీహెచ్ వివిధ వార్డులు సూపర్ స్పెషలిటీ సౌకర్యాలు ప్రయోగశాల లు మొదలైన వాటికి ఆరోగ్య సంబంధమైన సహాయానికి వెళుతున్నారు.సిఈఎం ప్రవీణ్‌కుమార్ డాక్టర్ పి. అశోక్‌కుమార్ సూపరింటెండెంట్ కేజీహెచ్ డాక్టర్ జి. బుచ్చిరాజు ప్రిన్సిపాల్ ఆంధ్రమెడికల్ కాలేజీ సిహెచ్ శ్రీనివాసరావు, అసిస్టెంట్ డైరెక్టర్ కేజీహెచ్ డాక్టర్ ఈ వి ఆర్ రాజు ఎక్స్‌పర్ట్ అడ్వైసరీ కమిటీ మెంబర్ మినిస్ట్రీ ఆఫ్ ఎన్విరాన్మెంట్ ఫారెస్ట్ అండ్ క్లైమేట్ చేంజ్ విశాఖ ఉక్కు కర్మాగారం రినెల్ సీనియర్ అధికారులు, కేజీహెచ్ సీనియర్ వైద్యులు, తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్‌కు పటిష్ట ఏర్పాట్లు

విశాఖపట్నం, మే 23, ప్రభాతవార్త

ప్రశాంత వాతావరణంలో కౌంటింగ్ నిర్వహణకు జిల్లాలో పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు చోటు చేసుకోకుండా ముందెంచి భద్రతా ప్రమాణాలను పాటిస్తున్నామని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డా. ఎ మల్లికార్జున పేర్కొన్నారు. నిర్ణీత సమయంలోగా ఫలితాలను వెల్లడించేందుకు అనుగుణంగా ఎన్నికల కమిషన్ నిబంధనలు మేరకు ప్రణాళికాయుత చర్యలు చేపడుతున్నామని తెలిపారు. గురువారం ఉదయం రాష్ట్ర ప్రధాన అధికారి ముకేష్‌కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. కౌంటింగ్ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లు ఇతర అంశాలపై సమీక్షించారు. జిల్లా కలెక్టర్ వీసీ హాలు నుంచి జిల్లా కలెక్టర్, ఎస్ఎస్ నోడల్ అధికారి సీఎం సాయికాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, ఏడీసీ కె.ఎస్.విశ్వనాథన్, జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్ వీడియో కాన్ఫరెన్స్‌లో భాగస్వామ్యమయ్యారు. ఈసందర్భంగా కౌంటింగ్ నిర్వహణకు సంబంధించి జిల్లాలో చేపట్టిన చర్యలను జిల్లా ఎన్నికల అధికారి సీఈఓకు జిల్లా కలెక్టర్ డా. ఎ మల్లికార్జున వివరించారు. స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్ట భద్రతా ప్రమాణాలు పాటిస్తున్నామని మూడంచెల విధానంలో భద్రతా సిబ్బందిని అందుబాటులో ఉంచామని చెప్పారు. కేంద్ర బలగాలతో పాటు సుమారు 500మంది సివిల్ పోలీసులు భద్రతా చర్యలను పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు. 176సీసీ కెమెరాలు అమర్చామని, వాటిని మానిటరింగ్ రూమ్‌కు అనుసంధానం చేసి రోజువారీ పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో కౌంటింగ్ నిర్వహణకు సంబంధించి ఏయే పరిధిలో ఏడు హాళ్లు గుర్తించామని నియోజకవర్గానికి రెండేసి చొప్పున మొత్తం 98టేబుళ్లు ఏర్పాటు చేశామన్నారు. మొత్తం 140 రౌండ్లలో కౌంటింగ్ నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని వివరించారు. ప్రతి టేబుల్‌కు గాను ఒక్కో కౌంటింగ్ సూపర్ వైజర్ ఒక్కో కౌంటింగ్ సూపర్ వైజర్, ఒక్కో కౌంటింగ్ అసిస్టెంటు ఒక్కో మైక్రో అబ్జర్వర్లను నియమించనున్నామని చెప్పారు. పార్లమెంటు పరిధిలోని పోస్టల్ బ్యాలెట్ కౌంటింగ్ ప్రక్రియను మూడు రౌండ్లలోనికి గాను రెండు హాళ్లను గుర్తించామని 18టేబుల్ ను కేటాయించామని వివరించారు. 18 మంది కౌంటింగ్ అసిస్టెంట్లను మరో 18మంది మైక్రో అబ్జర్వర్లను నియమించామని పేర్కొన్నారు. జిల్లాలోని అసెంబ్లీ కు వచ్చేసరికి పార్లమెంటుతో కలిపే అన్ని ఏర్పాట్లు చేశామని అదనంగా పెందుర్తి నియోజకవర్గానికి సంబంధించి మరో మూడు రౌండ్ల పార్లమెంటు పరిధిలో పెరుగుతాయని స్పష్టం చేసారు అసెంబ్లీ పోస్టల్ 33మంది కౌంటింగ్ అసిస్టెంట్లు 33 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించామని జిల్లా కలెక్టర్ వివరించారు. సంబంధిత అధికారులకు సిబ్బందికి నిర్ణీత కాలంలో శిక్షణ ఇచ్చామని, ఇతను 25వ తేదీ విడత ర్యాండమైజేషన్, జూన్ 2న రెండవ విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను నిర్వహిస్తామని వివరించారు.

## బూత్ స్థాయి లెక్కింపు ఏజెంట్ నేతలతో సమావేశం

భీమిలి, మే 23, ప్రభాతవార్త

భీమిలి నియోజకవర్గం స్థానిక వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బూత్ స్థాయి లెక్కింపు ఏజెంట్ల నాయకుల సమావేశంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముత్తంశెట్టి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా భీమిలి నియోజకవర్గంలో అత్యధిక మెజారిటీతో గెలుస్తున్నా.. ముందుగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. అదేవిధంగా జూన్ 4వ తేదీన జరిగే ఎన్నికల లెక్కింపు సమయంలో ప్రత్యర్థులు తప్పుడు ప్రయత్నాలు చేస్తున్నారని కావున ప్రతి ఏజెంట్ ఎన్నికల లెక్కింపు సమయంలో ఎన్నికల అధికారులకు సహకరిస్తూ సమయస్ఫూర్తిగా ఉండాలని ప్రత్యర్థులు తప్పుడు ప్రయత్నాలకు పాల్పడుతారు కావున ప్రతి ఏజెంట్ ఎన్నికల లెక్కింపు సమయంలో ఎన్నికల అధికారులకు సహకరిస్తూ సమయస్ఫూర్తిగా ఉండాలని ప్రత్యర్థులు తప్పుడు ప్రయత్నాలకు పాల్పడితే సక్సెస్‌తో మేము గెలవబోతున్నాం అని ప్రచారం చేస్తున్నారని భీమిలి అవంతి శ్రీనివాస్ గెలుపు అనివార్యమన్నారు. భీమిలి నియోజకవర్గంలో ఉన్న వైసిపి ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా కొట్టగుళ్లి సుబ్బారావు జన్మదిన వేడుకలు



పాడేరు, మే 23, ప్రభాతవార్త

తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, పాడేరు బాడీకేర్ జిమ్ యజమాని కొట్టగుళ్లి సుబ్బారావు జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. పాడేరు బాడీకేర్ జిమ్‌లో యువకులు కొట్టగుళ్లి సుబ్బారావు జన్మదినం పురస్కరించుకొని అయన చేత కేకును కట్ చేయించి ఘనంగా బర్త్ డే వేడుకలు నిర్వహించారు. బర్త్ డే కేకును కట్ చేసి అక్కడ ఉన్న యువకులకు కేకును తినిపించగా యువకులంతా కలిసి సుబ్బారావుకు కేకును తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## ప్రశాంత వాతావరణంలో ఓట్ల లెక్కింపు : జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి

అనకాపల్లి, మే 23, ప్రభాతవార్త



జూన్ 4వ లేదీన అసెంబ్లీ, పార్లమెంట్ నియోజకవర్గాల ఒట్ల లెక్కింపు సజావుగా ప్రశాంత వాతావరణంలో నిర్వహంచేందుకు రాజకీయ పార్టీల అభ్యర్థులు, ఏజెంట్లు పూర్తి సహాయ సహకారాలను అందిచాలని జిల్లా కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి రవిపట్టన్ శెట్టి కోరారు. గురువారం కలెక్టరు కార్యాలయంలో ఈ విషయమై అనకాపల్లి పార్లమెంటు, జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల లో పోటీలో వున్న అభ్యర్థులు, వారి ఏజెంట్లతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ కె.వి.మురళీ కృష్ణతో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ జిల్లాలో గల అన్ని నియోజకవర్గాల ఓట్ల లెక్కింపు ఫ్యూచర్ వరల్డ్ స్కూల్‌లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పార్లమెంటు నియోజకవర్గంలో భాగమైన పెందుర్తి నియోజకవర్గం ఓట్ల లెక్కింపు విశాఖపట్నం ఆంధ్రా యూనివర్సిటీలో జరుగుతుందన్నారు. కౌంటింగ్ హాల్‌లోనికి ప్రవేశం, అసెంబ్లీ, పార్లమెంట్ టేబుళ్ల అమరిక మొదలైనవి అభ్యర్థులు, ఏజెంట్లు ముందుగా పరిశీలించుకోవచ్చని తెలిపారు. నిర్ణీత సమయాల్లో వారు వచ్చి ఏర్పాట్లను, రాక, పోకలనుగూర్చి తెలుసుకోవచ్చని చెప్పారు. కౌంటింగ్ కు హాజరయ్యే ఏజెంట్లు తప్పని సరిగా పాస్‌లు తీసుకోవాలన్నారు. సెల్ ఫోన్‌లను కేంద్రంలోనికి తీసుకు వెళ్లరాదని కనుక తమ సెల్ ఫోన్‌లు తీసుకురావద్దని చెప్పారు. అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధిత ఆర్వోలు, ఎంపీ నియోజకవర్గానికి డి.ఆర్.ఓ. పాస్‌లు మంజూరు చేస్తారని చెప్పారు. పోలీసు సూపరిటెండెంట్ కె.వి.మురళీకృష్ణ మాట్లాడుతూ మన జిల్లాలో పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని, అందరూ సంయమనం పాటించినందుకు అభినందనలు తెలిపారు. అదేవిధంగా కౌంటింగ్ ప్రక్రియ కూడా ప్రశాంతంగా జరిగేందుకు అన్ని పార్టీల వారు సహకరించాలన్నారు. ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలను అనుసరించి సుహృద్భావ వాతావరణంలో ఎటువంటి ఘర్షణలకు, హింసకు తావివ్వకుండా ఇతరుల భావోద్వేగాలను ప్రేరేపించకుండా చట్టాలను గౌరవిస్తూ, నిబంధనకు కట్టుబడి జిల్లాలో మొత్తం ఎన్నికల ప్రక్రియ శాంతియుతంగా జరగాలన్నారు. ఒకటవ తేదీ నుండి టీవీలలో ఎగ్జిట్ పోల్స్ ప్రసారమవుతాయని, ఆరోజు నుండి శాంతి భద్రతల పర్యవేక్షణకు ఫ్లాగ్ మార్చ్‌లు నిర్వహించడం జరుగుతుందన్నారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద త్రీటైర్ భద్రత వుంటుందని, మొబైల్ ఫోన్‌లు ఎవరికీ అనుమతించ బడవని చెప్పారు. కౌంటింగ్ హాలులో క్రమశిక్షణతో ఉండాలన్నారు. పికెట్లు, చెక్ పోస్టులు మరింత కట్టుదిట్టం చేస్తామని చెప్పారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎం.జాహ్నవి, జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి, ఆర్డీవోలు ఎ.చిన్నికృష్ణ, హెచ్.వి.జయరామ్, ఆర్.వోలు మనోరమ, గీతాంజలి, సత్యవాణి, అనకాపల్లి పార్లమెంటు, జిల్లాలోని ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల అభ్యర్థులు, వారి ఏజెంట్లు పాల్గొన్నారు.

## అనకాపల్లిలో 'మాబ్ ఆపరేషన్' మాక్ డ్రిల్ : జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ



అనకాపల్లి, మే 23, ప్రభాతవార్త

జూన్ 1వ తేదీన ఎగ్జిట్ పోల్స్, జూన్ 4న సార్వత్రిక ఎన్నికలు -2024 కౌంటింగ్ ఉన్న నేపథ్యంలో అనకాపల్లి జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది సమయస్ఫూర్తిగా వ్యవహరిస్తూ శాంతిభద్రతలను పరిరక్షించటమే ధ్యేయంగా అనకాపల్లి జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ సమక్షంలో ఏఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆర్మ్డ్ రిజర్వు, లా అండ్ ఆర్డర్ పోలీస్ సిబ్బందితో అనకాపల్లి పట్టణం, నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద గురువారం "మాబ్ ఆపరేషన్"మాక్ డ్రిల్" నిర్వహించారు. జిల్లా ఎస్పీ మురళీకృష్ణ మాట్లాడుతూ ఏవైనా అవాంఛనీయ సంఘటనలు పోలీసుల దృష్టికి వచ్చినప్పుడు, 144 సెక్షన్ అమల్లో ఉన్న సందర్భంలో, ప్రజల శాంతి భద్రతల దృష్ట్యా పోలీసులు ఏ విధంగా స్పందించాలి, అక్రమ జన సమూహాలను ఏ విధంగా చెదరగొట్టాలి అనే పద్ధతిలో భాగంగా అక్రమ జన సమూహాలను కంట్రోల్ చేయుటకు మొదటగా వార్నింగ్ ఇచ్చుట, అది వినకపోతే మెజిస్ట్రేట్ అనుమతితో టియర్ గ్యాస్ ప్రయోగించుట, ఉద్రిక్త పరిస్థితుల్లో తనను తాను రక్షించుకుంటూ లాఠీ చార్జ్, ఆ తర్వాత ఫైర్ డిపార్ట్మెంట్ వారితో వాటర్ కెనాన్ ప్రయోగించుట, ప్లాస్టిక్ పెల్లెట్స్ ఫైరింగ్, అప్పటికి పరిస్థితి అదుపులోకి రాని ఎడల ఫైరింగ్ చేయుట వంటివి ఈ మాక్ డ్రిల్‌లో ప్రదర్శించడం జరిగిం దన్నారు. జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తూ విధ్వంసానికి ప్రయత్నించే అల్లరి మూకలను అణచి వేసేందుకు, అత్యవసర సమయంలో పరిస్థితిని అదుపులోకి తీసుకొని వచ్చేలా ప్రత్యేక టీములు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రశాంత వాతావరణంలో ప్రజాజీవనం జరిగేలా పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉంటున్నారని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా అల్లర్లు గొడవలు సృష్టించే వ్యక్తుల పట్ల చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందని, ప్రజలకు అవగాహన కల్పించేందుకు అనకాపల్లి టౌన్ ఫోర్ రోడ్ జంక్షన్‌లో ఈ మాక్ డ్రిల్ చేయడం జరిగిందన్నారు. మాబ్ ఆపరేషన్ మాక్ డ్రిల్‌లో పాల్గొన్న పోలీస్ సిబ్బంది, ఫైర్ సర్వీస్ అధికారి నర్సింగరావు, సిబ్బందినీ అభినందించామని జిల్లా ఎస్పీ కె.వి.మురళీకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బి.విజయభాస్కర్, ఏ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎస్.అప్పలరాజు, పరవాడ సబ్ డివిజన్ డీఎస్పీ కె.వి. సత్యనారాయణ, నర్సీపట్నం సబ్ డివిజన్ డీఎస్పీ జి.ఆర్.ఆర్. మోహన్, ఎస్.బి డీఎస్పీ అప్పారావు, దిశా డీఎస్పీ ఎం.ఉపేంద్ర బాబు, ట్రైనీ డీఎస్పీ భవ్య, ఇన్స్‌పెక్టర్లు మన్మధరావు, సతీష్, శంకరరావు, శ్రీనివాసరావు, ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## 24వ తేదీ నుండి జూన్ 6వ తేదీ వరకు

### ప్రేలుడు పదార్థాల తయారీ, విక్రయం, ఉపయోగించడం నిషిద్ధం : అడిషనల్ ఎస్పీ బి.విజయ భాస్కర్

అనకాపల్లి, మే 23, ప్రభాతవార్త



ఈనెల 24వ తేదీ నుండి వచ్చేనెల 6వ తేదీ వరకు జిల్లాలో ఎటువంటి పేలుడు సామగ్రి, పదార్థాలు తయారు చేయడం, అమ్మడం, వాటిని ఉపయోగించడంపై నిషేధం విధించినట్లు అడిషనల్ ఎస్పీ బి.విజయభాస్కర్ తెలిపారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లాలోని పేలుడు పదార్థాల తయారీదార్లు, పెట్రోల్ కంపెనీల సేల్స్ మేనేజర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తయారీదారులు ఎటువంటి పేలుడు పదార్థాలను తయారు చేయరాదని, దానికి సంబంధించిన సామగ్రి, తయారు చేసిన వస్తువులు అమ్మకూడదని చెప్పారు. పేలుడు పదార్థాలను ఎవరు ఉపయోగించినా వారిపై 13 ఎక్స్ ప్లోసింగ్ యాక్ట్ ప్రకారం తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పండుగలు, ఉత్సవాలు జరిగినా పేలుడు సామగ్రి వాడకుండా నిషేదాజ్ఞను వున్నాయన్నారు. పెట్రోల్ విడిగా అమ్మకూడదని, అమ్మేవారిపై చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే మైన్స్ బ్లాస్టింగ్ జిలిటిన్ స్టిక్స్ కూడా ఇతరులు వాడరాదని, మైన్స్ వాడకం దార్లనుండి డిక్లరేషన్ తీసుకోవాలని చెప్పారు. జిల్లా రెవెన్యూ అధికారి బి.దయానిధి మాట్లాడుతూ ఊరేగింపులు, సంబరాలకు అనుమతులు లేవన్నారు. అగ్నిమాపక, మైన్స్ అధికారులు క్షేత్ర పర్యటనలు తనిఖీలు ఎక్కువ చేయాలని సూచించారు. ఎవరైనా వచ్చి పేలుడు పదార్థాలు అడిగినట్లయితే వెంటనే దగ్గరలోని పోలీసు అధికారులకు తెలియజేయాలని అమ్మకందార్లకు చెప్పారు. పై దినాలలో నిరంతర నిఘా వుండాలన్నారు. ఈ సమావేశంలో డి.ఎస్.పి. నర్సీపట్నం డి.ఆర్.ఆర్.మోహన్ జిల్లా అగ్నిమాపకాధికారి ఆర్.వి.రమణ జిల్లాలోని పెట్రోల్ కంపెనీల సేల్స్ మేనేజర్లు, పేలుడు పదార్థాల వినియోగదార్లు, తయారీదార్లు పాల్గొన్నారు.

## స్వచ్ఛ సర్వేక్షన్ అవగాహన కార్యక్రమాలలో బీచ్ వీధి వర్తకులు

(విశాఖపట్నం - ప్రభాతవార్త)



మహా విశాఖ సముద్ర తీర పరిశుభ్రతకు మేము సైతం అంటూ విశాఖ నగర బీచ్ వీధి వర్తకుల సంక్షేమ సంఘం స్వచ్ఛందంగా సహకారమందించడం అభినందనీయమని జివిఎంసి 3వ జోన్ వైద్య, ఆరోగ్య సహాయక అధికారి బి.ప్రసాద్ రావు పేర్కొన్నారు. గురువారం ఆయన జివిఎంసి కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ ఆదేశాల మేరకు విశాఖ కోస్టల్ బ్యాటరీ నుండి పార్కు హెూటల్ వరకు ఉన్న వీధి వర్తకులతో స్వచ్ఛ సర్వేక్షణపై అవగాహన కార్యక్రమాలు బీచ్ రోడ్డు అన్నమయ్య పార్కు ప్రాంతంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎ.ఎం.ఒ.హెచ్ బి.ప్రసాదరావు మాట్లాడుతూ విశాఖ సముద్ర తీర ప్రాంతం మన నగరానికి ప్రకృతి వరమని, దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. తీర ప్రాంతంలోని వీధి వ్యాపారులు విశాఖ స్వచ్ఛతకు మేము సైతం అంటూ విశాఖ స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాలలో పాల్గొనడం అభినందనీయమని, అందుకు వారికి సముద్ర తీర ప్రాంత పరిశుభ్రతపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. సుందర విశాఖ నగరానికి నిత్యం పర్యాటకులు, సందర్శకులు సందర్శిస్తున్నందున వారందరికీ ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించడంలో బీచ్ వీధి వర్తకుల వారి బాధ్యతగా భావించి బీచ్ తీరంలో వ్యర్థాలు పడవేయకుండా సందర్శకులకు అవగాహన కల్పించాలని వారికి సూచించడమైనదని ఎ.ఎం.ఒ.హెచ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మహావిశాఖ నగరపాలక సంస్థ వైద్య ఆరోగ్య శాఖ నుండి శానిటరీ సూపర్‌వైజర్ బి.సత్యనారాయణ, శానిటరీ ఇన్స్‌పెక్టర్ గోవింద్, విశాఖనగర బీచ్ వీధివర్తకుల సంక్షేమ సంఘం నుండి సిహెచ్.రమణ, గిదితురు శ్రీను, తెడ్డు శంకరరావు తదితర వీధి వర్తకులు పాల్గొన్నారు.

## ఘనంగా బీసీ సంక్షేమ సంఘం వార్షికోత్సవం

అనకాపల్లి, మే 23, ప్రభాతవార్త



ఆంధ్రప్రదేశ్ సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం 10వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనకాపల్లి పట్టణంలో విజయ రెసిడెన్సిలో సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి ఆళ్ళ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి బంధం పైడిరాజు కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు. రాష్ట్ర యూత్ కార్యదర్శి చింతకాయల కొర్లయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బండారు సోమినాయుడు, అనకాపల్లి పట్టణ అధ్యక్షుడు వేగి త్రినాధ్, పెందుర్తి నియోజకవర్గం అధ్యక్షులు సిహెచ్ రాజు, యలమంచిలి నియోజకవర్గం అధ్యక్షులు కొల్లి నాయుడు, యలమంచిలి నియోజకవర్గం మహిళ అధ్యక్షురాలు జయ, యలమంచిలి నియోజకవర్గం యూత్ అధ్యక్షురాలు లీల, యలమంచిలి నియోజకవర్గం గౌరవ అధ్యక్షురాలు లక్ష్మి, రాంబిల్లి మండల అధ్యక్షులు రాజన్న రాజు, మునగపాక మండల అధ్యక్షుడు యువ నూకరాజు, అనకాపల్లి జిల్లాకు సంబంధించిన ఆంధ్రప్రదేశ్ సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## గెద్ద పేట శ్రీ రాజ్యలక్ష్మి అమ్మవారిని దర్శించుకున్న కూటమి అభ్యర్థి గంట

భీమునిపట్నం, మే23, ప్రభాతవార్త

కోరాడ పంచాయితీ గద్దపేట గ్రామంలో 13 సంవత్సరములు తర్వాత జరుగుతున్న శ్రీ రాజ్యలక్ష్మి తల్లి అమ్మవారి పండుగకు భీమిలి నియోజకవర్గం కూటమి అభ్యర్థి గంటా శ్రీనివాసరావు విచ్చేశారు ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుల గెద్ద ప్రసాద్ రాజ్యలక్ష్మి అమ్మవారి ఆలయమునకు తీసుకువెళ్లి ఆలయంలో గంటకు ప్రత్యేక పూజలు చేయించి అమ్మవారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా గంట శ్రీ రాజ్యలక్ష్మి తల్లి అమ్మవారి పండుగ విశిష్టతను గ్రామ పెద్దల నుండి తెలుసు కొన్నారు.

## చోరీ కేసులో నిందితులు అరెస్ట్

### ఆరు ల్యాప్ టాప్‌లు, మూడు మొబైల్స్ స్వాధీనం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ నగరంలో పలు దొంగతనాల కేసుల్లో నిందితులను ద్వారకా జోన్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఎంవిపి క్రైమ్ పోలీస్ స్టేషన్లో గురువారం మధ్యాహ్నం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ద్వారకా జోన్ క్రైమ్ సీఐ సిహెచ్.శ్రీనివాసరావు వివరాలను తెలియజేసారు. నగరంలోని పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో కొన్ని రోజులుగా దొంగతనాలు జరుగుతున్నాయి. బాధితుల ఫిర్యాదు మేరకు ద్వారకా జోన్ క్రైమ్ పోలీసులు దృష్టి సారించారు. ఈ మేరకు గత 15 రోజుల్లో జరిగిన మూడు చోరీ కేసులకు సంబంధిం చిన నేరస్తులను గురువారం వెంకోజీపాలెం జంక్షన్ వద్ద పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వారి నుండి ఆరు ల్యాప్ టాప్‌లు, మూడు మొబైల్స్ స్వాధీనం చేసుకున్నారు. నేరస్తులు తమిళనాడుకి చెందిన గణేష్ శంకర్, మంజునాథన్‌లుగా పోలీసులు గుర్తించారు. 2021 నుంచి విశాఖలో నేరాలు చేస్తూ జల్సాలు చేస్తున్నట్టు విచారణలో తేల్చారు. అలాగే నిందితులు భీమిలి, ఆనందపురం పోలీస్ స్టేషన్ల పరిధిలో కూడా నేరాలు చేసి జైలు కెళ్లినట్టు గుర్తించారు. ఈ సమావేశంలో ఎంవీపీ క్రైమ్ ఎస్ఐ ఎన్.జగదీష్ పాల్గొన్నారు.

## విశాఖలో పోలీసుల కార్డన్ సెర్చ్

### జోన్-2 పరిధిలో మూడు సమస్యాత్మక ప్రాంతాల్లో తనిఖీలు -భారీగా మద్యం బాటిళ్లు స్వాధీనం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



ఎన్నికల కౌంటింగ్ నేపథ్యంలో శాంతిభద్రతల సమస్యలను దృష్టిలో పెట్టుకొని విశాఖ నగరంలో జోన్- 2 పరిధిలోని మూడు సమస్యాత్మక ప్రాంతాల్లో పోలీసులు కార్డన్ సెర్చ్ చేపట్టారు. గురువారం తెల్లవారుజామున అకస్మాత్తుగా డీసీపీ మేక సత్తిబాబు, ఏసీపీ అన్నెపు నరసింహమూర్తి, తమ సిబ్బందితో కలిసి బర్మా క్యాంప్, శ్రీనివాస్ నగర్, అల్లూరి సీతారామరాజు నగర్, తదితర ప్రాంతాల్లో కార్డన్ సెర్చ్ నిర్వహించారు. స్థానిక నూకాలమ్మ ఆలయం వద్ద ఇటీవల మహిళలపై జరిగిన దాడి సంఘటనపై రాజకీయ రంగు పులమడంతో పోలీసుల కార్డన్ సెర్చ్ ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ మేరకు బెల్ట్ షాపులు నడుపుతున్న ఇళ్లల్లో పోలీసులు తనిఖీలు చేసి భారీగా మద్యం బాటిళ్ళను, అనుమానస్పదంగా సంచరిస్తున్న కొంతమంది యువకులను, 14 బైకులను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా డీసీపీ మేకా సత్తిబాబు మీడియాతో మాట్లాడుతూ లిక్కర్ బాటిళ్లను, లూస్ పెట్రోలను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. అనుమానితులన అదుపులోకి తీసుకొని విచారిస్తున్నామన్నారు. ఎన్నికలు కోడ్ అమలులో ఉన్నందున అందరూ జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. ఈ కార్డన్ సెర్చ్‌లో డీసీపీ ఏసీపీలతో పాటు పెందుర్తి సీఐ రామకృష్ణ, ఎస్సైలు రవికుమార్, సమీర్, వరలక్ష్మి, రామకృష్ణ, అసిరి తాత, అదనపు ఎస్ఐలు సత్యనారాయణ, ఆదిరాజు, పోలీస్ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విశాఖ పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి దేవర శంకర్‌పై దాడి

### పోలీసుల కేసు నమోదు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



విశాఖ పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థి దేవర శంకర్‌పై కొందరు దాడి చేయడంతో ఎంవిపి పోలీసులు కేసు నమోదు చేశారు. శివాజీ పాలెం ప్రాంతానికి చెందిన దేవర శంకర్, విశాఖ ఎంపీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేశారు. అదే ప్రాంతానికి చెందిన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ వ్యవహారాలపై ఇటీవల వరుసగా వార్తలు రావడంతో శంకర్ అతనిని ప్రశ్నించారు. అంతే కాకుండా మూర్తి యాదవ్ పై పత్రికల్లో వచ్చిన కథనాలను సోషల్ మీడియాలో శంకర్ పోస్ట్ చేశారు. దీంతో మూర్తి యాదవ్ అనుచరులు భోగ రవిశంకర్, కొయ్య రామకృష్ణ, గొలగని స్వామి బుధవారం మధ్యాహ్నం కార్పొరేటర్ బైక్ పై దేవర శంకర్ ఇంటికి వెళ్ళారు. ఇంట్లో ఉన్న శంకర్ ను పై ముగ్గురు బయటికి పిలిచి అతనిని దూషించారు. మూర్తి యాదవ్ నే ప్రశ్నించడానికి ఎంత ధైర్యమని శంకర పై వారంతా అతని ఇంటి ముందే దాడి చేశారు. వెంటనే చుట్టుపక్కల వారు అక్కడికి చేరుకొని వారిని అడ్డుకోని పట్టుకోవడానికి ప్రయత్నించగా పై ముగ్గురు పరారయ్యారు. అయితే ఇదంతా సమీపంలోని సిసి కెమెరాల్లో రికార్డు కావడంతో సీసీ కెమెరా ఫుటేజ్ తీసుకుని పోలీస్ కమిషనర్ కార్యాలయంలో శంకర్ పిర్యాదు చేయగా ఎంవీపి పోలీసులకు సిఫారసు చేశారు. ఎంవిపి ఎంవిపి పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## అదుపుతప్పి బోల్తాపడిన పేపర్ లోడ్ లారీ

### ఎన్ఏడి ఫ్లై ఓవర్‌పై ఘటన

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

విశాఖ నగరంలోని ఎన్ఏడి జంక్షన్‌లోని ఫ్లై ఓవర్ బ్రిడ్జిపై పేపర్ లోడ్ లారీ బోల్తా పడింది. గురువారం తెల్లవారుజామున సుమారు నాలుగు గంటల సమయంలో జాతీయ రహదారి మీదుగా ఎన్ఏడి ఫ్లై ఓవర్ బ్రిడ్జిపైకి వచ్చిన పేపర్ లోడ్ లారీ అదుపుతప్పి బోల్తా పడింది. ప్రమాదం జరిగే సమయంలో ఎటువంటి వాహనాల రాకపోకలు, పాదచారులు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పిందని స్థానికులు అంటున్నారు. ఒరిస్సా నుండి గాజువాక ఆటోనగర్‌కి పేపర్ లోడ్‌కి వెళ్తుంది. ఫ్లై ఓవర్ బ్రిడ్జిపైకి వచ్చేసరికి అదుపుతప్పి బోల్తా పడినట్టు ట్రాఫిక్ పోలీసులు గుర్తించారు. ఈ సంఘటనలో స్వల్ప గాయాలతో డ్రైవర్ బయట పడ్డారు. క్రేన్‌ని తీసుకువచ్చి పోలీసులు బోల్తా పడిన లారీని సరి చేశారు. ట్రాఫిక్‌కి ఎటువంటి అంతరాయం కలగకుండా పోలీసులు చర్యలు చేపట్టారు. ఎయిర్‌పోర్ట్ ట్రాఫిక్ పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## టెన్షన్ ... టెన్షన్

7వ పేజీ తరువాయి..

ప్రజలు అదే నిజమని ఫలానా సర్వే సంస్థ ఫలానా పార్టీ గెలుస్తుందని, సదరు సర్వే సంస్థ జాతీయ స్థాయి కలదని, గతంలో ఈ సంస్థ సర్వేలు నిజమయ్యాయని అమాయకంగా నమ్మి బెట్టింగులకు పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా జూన్1న సాయంత్రం ఎగ్జిట్ పోల్స్ అంచనాలు బయటకు వస్తాయి. ఇవి జయటకు వస్తే మరింత రాజకీయ కాక పెరుగుతుంది. అభ్యర్థులలో హై టెన్షన్ మొదలు అవుతుంది. అలాగే బెట్టింగులు కూడా తారా స్థాయికి చేరుకుంటాయి. ఎన్నికలు, కౌంటింగ్, ఫలితాల నేపథ్యంలో మందు విక్రయాలు మాత్రం విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఈ ఉద్రిక్త వాతావరణంలో ఫలితాలు వెలువడిన వెంటనే పరస్పర దాడులు జరగడం ఖాయంగా కనిపిస్తుంది. ఇది అంచనా వేసిన పోలీసు యంత్రాంగం ముందస్తు చర్యలు పెద్ద ఎత్తున చేపట్టింది.

## సహజ ప్రోటీన్‌లు కలిగిన ఆహారం తీసుకోవాలి

జగదాంబ, మే 23, ప్రభాతవార్త

ప్రోటీన్ సప్లిమెంట్లు వాడే కన్నా సహజంగా ప్రోటీన్లు కలిగిన ఆహారం తీసుకోవాలని మ్యాక్స్ హెల్త్‌కేర్ క్లినికల్ న్యూట్రిషన్ అండ్ డైటెటిక్స్ రీజినల్ హెడ్ రితికా సమద్దర్ సూచించారు. 'ఆరోగ్యం ఆహారం' అనే అంశంపై జరిగిన అవగాహన సదస్సులో ఆమె మాట్లాడుతూ కండరాలు, కణజాలాలు,హార్మోన్లకోసం అత్యంత కీలకమైనది ప్రోటీన్ అని, జీర్ణక్రియ నియంత్రణలోఇది సహాయపడుతుందన్నారు. రోగనిరోధక పనితీరుకు మద్దతు ఇస్తుందన్నారు. నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్ కొత్తగా విడుదల చేసిన ఆహారమార్గదర్శకాలు శరీర ద్రవ్యరాశిని నిర్మించడానికి వాటిని ఉపయోగించకూడదని సలహా ఇస్తున్నాయన్నారు.ప్రోటీన్ సప్లిమెంట్‌లకు దూరంగా ఉండాలని, బదులుగా బాదం వంటి సహజ ప్రోటతీన్లకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. బాదం ప్రోటీన్ నిలయం అని బాదం. ప్రోటీన్, ఆరోగ్యకరమైన కొవ్వులు,ఫైబర్,విటమిన్‌ఈ మెగ్నీషియంతో సహా 15 ముఖ్యమైన పోషకాలతో నిండిన బాదం అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుందన్నారు.

# 377 గిరిజన గ్రామాల్లో పూర్తయిన దోమలు మందు పిచికారీ

## అసిస్టెంట్ మలేరియా ఆఫీసరు శ్రీనివాసరాజు

రాజవొమ్మంగి, మే 23, ప్రభాతవార్త



రంపచోడవరం నియోజకవర్గంలో గల 11 మండలాల్లో ఎంపిక చేసిన 468 గిరిజన గ్రామాల్లో దోమలు మందు పిచికారీ ప్రారంబించి 337 గ్రామాల్లో పూర్తి చేయడం జరిగిందని అసిస్టెంట్ మలేరియా అధికారి శ్రీనివాసరాజు అన్నారు. గురువారం జెడ్డంగి, రాజవొమ్మంగి ప్రభుత్వ ఆసుపత్రుల్లో ల్యాబ్‌లను ఆయన ఆకస్మిక తనిఖీలను చేసారు. రెండు పిహెచ్‌సి వైద్యులుతో రాబోయే సీజనులో చేయాల్సిన మలేరియా నివారణ ప్రణాళిక అంశాలపై చర్చించారు. రాజవొమ్మంగి పిహెచ్‌సి పరిధిలోశాంతినగర్ వద్ద జరుగుతున్న దోమలు మందు పిచికారీని పరిశీలించి సిబ్బందికి పలుసూచనలు చేసారు. అనంతరం ప్రభాతవార్తతో ఆయన మాట్లాడుతూ రంపచోడవరం, చింతూరు డివిజన్లలో గల రంపచోడవరం, మారేడుమిల్లి, వై.రామవరం, దేవీపట్నం, చింతూరు, కూనవరం, విఆర్‌పురం మండలాల్లో మలేరియా కేసులు ఎక్కువగా నమోదు అయ్యాయన్నారు. రంపచోడవరంలో 88 కేసులు, మారేడుమిల్లి మండలంలో 52 కేసులు, వై.రామవరం 14, దేవీపట్నం 33, చింతూరు 46 కేసులు, కూనవరం 12, విఆర్‌పురం మండలంలో 10 కేసులు ఉన్నట్లు తెలిపారు. ఈనెల 27 తేదీ నుండి వచ్చే నెల ఏడో తేదీ లోపు రెండు డివిజన్లలో గల 132 గిరిజన సంక్షేమ వసతి గృహాలు, ఆశ్రమపాఠశాలల్లో దోమల నివారణకు మందు పిచికారీ పూర్తి చేయడం జరుగుతుందన్నారు. మలేరియా మరణాలు ఎక్కడా నమోదు కాలేదన్నారు. రెండు డివిజన్లలో గల 29 పిహెచ్‌సిల పరిధిలో దోమలు మందు పిచికారీకి 73 బృందాలు పనిచేస్తున్నాయని అన్నారు. 29 పిహెచ్‌సిల్లో మలేరియా నిర్ధారణకు 40 వేలు రాపిడ్‌కిట్లును ఇవ్వడం జరిగిందన్నారు. రాబోయే ఐదేళ్ళలో మలేరియా నిర్మూలనకు మలేరియా అడిషినల్ డైరక్టర్ డా.సుబ్రమణ్యేశ్వరి ఆదేశాలతో ఐటిడిఏ పిఓ సూరజ్‌గనోరే వారి ఉత్వర్వులు అనుసరించి ప్రత్యేక ప్రణాళికలను సిద్ధం చేయనున్నామన్నారు. మలేరియా కేసులు వచ్చే ప్రాంతాలు గుర్తింపు, రెండో విడత దోమలు మందు పిచికారీతో బాటు అన్ని ఆశ్రమపాఠశాలల విద్యార్ధులకు వైద్యపరీక్షలు, పంచాయతీల వారీగా యాంటీలార్వా ఆపురేషన్ వంటి కార్యక్రమాలను చేయనున్నట్లు వెల్లడించారు, డిసెంబరు నెలాఖరుకు దోమతెరలు అవశ్యకతను గుర్తించి ఉన్నతస్థాయి అధికారులకు ప్రతిపాదనలను పంపుతామన్నారు. ఈకార్యక్రమంలో వైద్యులు డా.యామినిప్రియ, డా.సుష్మ, డిసి చిట్టిబాబు, సబ్‌యూనిట్ ఆఫీసరు చీడిపల్లి ప్రసాద్, టెక్నికల్ సూపర్‌వైజర్ పల్లాల సోమరాజురెడ్డి, యంపిహెచ్ఇఓ కోసూరి లక్ష్మణరావు,సుధాకర్, హెల్త్‌అసిస్టెంట్ నానిబాబు, సింగిరెడ్డి పద్ధరాజు, ఆశవర్కరు రామయ్యమ్మ, ల్యాబ్ టెక్నీషియన్లు వెంకటలక్ష్మి, సత్యనారాయణ పాల్గొన్నారు.

# నేడు మూడు మండలాల్లో విద్యుత్ అంతరాయం : ఇఇ యండి యూసప్

రాజవొమ్మంగి, మే 23, ప్రభాతవార్త

జాతీయ రహదారి విస్తరణ పనులతో బాటు విద్యుత్ లైన్లపై వ్రేలాడే చెట్ల కొమ్మలు తొలగింపు నిమిత్తం శుక్రవారం ఉదయం ఎనిమిది గంటలు నుండిమధ్యాహ్నం ఒంటి గంట వరకూ విద్యుత్ సరఫరా నిలుపుదల జరుగుతుందని ఇఇ యం.డి,యూసఫ్ తెలిపారు. వై.రామవరం, అడ్డతీగల, రాజవొమ్మంగి మండలాలకు ఈఅంతరాయం ఏర్పడుతుందన్నారు. విద్యుత్ వినయోగదారులు సహకరించాలని రాజవొమ్మంగి ఏఇ చిన్నబాబు, సబ్ఇంజనీర్ సురేష్‌కుమార్ కోరుతున్నారు.

# బాటిళ్ళలో పెట్రోలు డీజిల్ విక్రయాలు చేస్తే చర్యలు : ఎస్ఐ వెంకయ్య

రాజవొమ్మంగి, మే 23, ప్రభాతవార్త

ఎన్నికల నేపద్యంలో అల్లరు, హింసాత్మక ఘటనలు జరుగుకుండా ముందస్తులో భాగంగా జిల్లాకలెక్టర్, ఎస్పీ వారి ఉత్వర్వుల ప్రకారం బాటిళ్ళలో పెట్రోల్, డీజిల్ విక్రయాలను నిలుపుదల చేయాలని రాజవొమ్మంగి ఎస్ఐ వెంకయ్య వ్యాపారులకు తెలియజేస్తున్నారు. నిబందనలను అతిక్రమిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని అన్నారు.

# చిటికు వ్యాధి నివారణకు 15 వేలు డోసులు వ్యాక్సిన్ సిద్ధం : డా.తరుణ్‌కుమార్

రాజవొమ్మంగి, మే 23, ప్రభాతవార్త

మేకలు గొర్రెలల్లో వచ్చే చిటికె వ్యాధి బారినపడకుండా ముందస్తుగా నివారణకు ఎంట్రోఎక్సిమా అనే వ్యాక్సిన్ 15 వేలు డోసులు మండలాలని వచ్చినట్లు రాజవొమ్మంగి పశువైద్యాధికారి డా.తరుణ్‌కుమార్ తెలిపారు. ఇప్పటికే వ్యాక్సిన్ వేసే కార్యక్రమం జరుగుతుందన్నారు. మేకలు, గొర్రెలు కలిపి మండలంలో మూడు వేలు ఉన్నాయన్నారు. రైతులు ప్రతీ ఒక్కరూ ఈవ్యాక్సిన్ వేయించాలన్నారు. సమీప సచివాలయ పశువైద్య సహాయకులు వద్ద వివరాలను నమోదు చేయించుకోవాలని సూచిస్తున్నారు.

# కరుదేవపాలెంలో 104 వైద్యశిబిరం

రాజవొమ్మంగి, మే 23, ప్రభాతవార్త



కరుదేవపాలెం గ్రామంలో గురువారం 104 వైద్యశిబిరం జరిగింది. జెడ్డంగి పిహెచ్‌సి డా.యామిని ప్రియ పర్యవేక్షణలో యం.యల్.హెచ్.పి మురళి 64 మంది రోగులకు వైద్యపరీక్షలను చేసి మందులను ఇచ్చారు. ప్రతీ ఒక్కరూ కాచి చల్లార్చిన నీటి ని త్రాగాలన్నారు, వేడిగాఉన్న ఆహారాన్ని తీసుకోవాల న్నారు. ప్రతీ ఇంటి పరిసరాల్లో మురుకునీరు నిల్వ లేకుండా చూసుకోవా లన్నారు. జ్వరం పట్ల నిర్లక్ష్యం చేయకూడ దన్నారు. ఈకార్యక్రమంలో మురళి, హెచ్‌వి రమణ, హెల్త్‌అసిస్టెంట్ కోన్ల రాజబాబు, ఎఎన్ఎమ్ సింహాద్రి, 104 డిఇఓ శ్రీనివాస్, పైలెట్ శివకనకరాజు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

# ఐఐఎఫ్ఎల్ హెచ్ఎఫ్ఎల్ ఏయూఎం వృద్ధి

విశాఖపట్నం,మే 22 ప్రభాతవార్త

ఎఫ్ వై 23లో రూ.28,512కోట్లకు, ఎఫ్‌వై 24లో 35,499కోట్లు ఐఐఎఫ్ఎల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తన అసెట్ అండర్ మేనేజ్‌మెంట్ (ఏయూఎం)లో వైఓవై 25శాతం పెరిగింది. ఇది సగటు టిక్కెట్ పరిమాణ రూ.14.26 లక్షలతో భారతదేశపు అతిపెద్ద సరసమైన హౌసింగ్ ఫైనాన్స్ సంస్థగా మారింది. మే6 నాటికి ఎక్స్ఛేంజ్ రిపోర్టింగ్ ప్రకారం ,అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్స్ అథారిటీ ద్వారా 20వాతం వాటాతో ఐఐఎఫ్ఎల్ హోమ్ ఫైనాన్స్ ఎఫ్‌వై23లో రూ,712 కోట్ల నుండి ఎఫ్‌వై 24లో రూ.1017 కోట్లకు 32శాతం పెరిగింది. నికర వడ్డీ మార్జన్లు 80బేసిస్ పాయింట్లు పెరుగుపడ్డాయి. ఎఫ్‌వై 23లో 6.5శాతం నుండి ఎఫ్‌వై 24లో 7.3 శాతంకి మూలధన సమృద్ధి నిష్పత్తి 42.7 శాతంతో బలపడింది. అదనంగా స్థూల ఎన్‌పీఏ 60 బేసిస్ పాయింట్లకు పైగా మెరుగుపడింది. ఎఫ్‌వై 23లో 2.1శాతం నుండి ఎఫ్‌వై 24లో 1.5శాతం కితగ్గింది. దేశంలోని అన్ని సరసమైన హౌసింగ్ ఫైనాన్స్ కంపెనీలలో కంపెనీ అతి తక్కువ ఖర్చు ఆదాయ నిష్పత్తులను నిర్వహిస్తోంది. మోను రాత్రా, ఐఐఎఫ్ఎల్ హెచ్ఎఫ్ఎల్ మాట్లాడుతూ సరసమైన గృహ రుణాలను అందించడానకి కట్టుబడి ఉందన్నారు. ప్రత్యేకించి ఆర్థికంగా బలహీనమైన వర్గాలు తక్కువ ఆదాయ సమూహాలకు, మొదటిసారి గృహ కొనుగోలుదారులు మహిళా రుణగ్రహీతల పై దృష్టి సారిస్తుందన్నారు. మేము ఇప్పుడు భారతదేశంలో తనఖారుణ మార్కెట్‌లో గణనీయమైన భాగాన్ని నియత్రిస్తున్నామని చెప్పారు.

# శ్రీ ఆంజనేయస్వామి వారి ఆలయంలో మాన్యుసూక్తహోమం



విశాఖపట్నం, మే 23, ప్రభాతవార్త

విశాఖ మెయిన్‌రోడ్డు లో పూర్ణామార్కెట్ దరి వేంచేసిన శ్రీ ఆంజనేయస్వామివారి ఆలయంలో గురువారం మాన్యుసూక్త హోమం ఘనంగా నిర్వహించారు. వైశాఖ పౌర్ణమి నాడు ఉదయం 9గంటలకు మాన్యుసూక్త హోమం జరిగింది. రుసుము 516/-సదరు హోమం ప్రతినెల పౌర్ణమి తిధినాడు జరుగును అని, హోమం ఫలితం, నరగోషా, శత్రుగోషా, ఋణభాద, గ్రహదోషా నివారణ, కార్యసిద్ధి కలుగును అని దేవాలయ కార్యనిర్వహాణాధికారి అల్లు జగన్నాధరావు తెలిపారు. ఈ మాన్యుసూక్త హోమానికి భక్తులు హాజరయ్యారు.

# సంకీర్తనా స్వాభౌముడు అన్నమయ్య

జగదాంబ, మే 23,ప్రభాతవార్త




శృతిలయ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం ద్వారకానగర్ పౌరగ్రంధా లయంలో శృతిలయ అధ్యక్షుడు, గాయకుడు వి.ప్రభాకర్‌సారథ్యంలో అన్నమాచార్యుని జయంతి సందర్భంగా ఇటీవల నిర్వహించిన అన్నమాచార్య సంకీర్తనల పోటీల్లో నాలుగు విభాగాల్లో విజేతలైన వారికి అన్నమాచార్యుల వారి జయంతి రోజున బహుమతి ప్రధానోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని సింహాచలం దేవస్థానం పురోహితులు శ్రీమాన్ క ర్రసీతారామాచార్యులు జ్యోతి వెలిగించి ప్రారంభించారు. అనంతరం ఆయన ప్రసంగిస్తు వైశాఖ పౌర్ణమి రోజున విశాఖ నక్షత్రంలో అన్నమయ్య జన్మించారని తెలిపారు. పదకవితా పితామహునిగా అన్నమయ్య పరుగాంచి సరళమైన తెలుగు భాషలో శ్రీవంఎటేశ్వరస్వామిని కీర్తిస్తూ 32 వేల సంకీర్తనలు రచించి సవకీర్తనా సార్వభౌముడిగా అన్నమాచార్యుల వారు ప్రఖ్యాతి పొందారన్నారు.గౌరవావైస్ చాన్సలర్ సెంచూరియన్ యూనివర్శిటి ప్రొఫెసర్ జిఎస్ఎన్ రాజు మాట్లాడుతూశృతిలయ సంస్థ ద్వారా చేపడుతున్న భక్తి, సంకీర్తనా, శ్రీనివాస కళ్యాణ ఉత్సవాలను ప్రశంసించి, అభినందించారు. వంకాయలసన్యాసిరాజు, కొణతాలరాజుతదితరులు పాల్గొని ప్రసంగించారు.ఈకార్యక్రమంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఎంవి రాజశేఖర్, పి.రంగనాధాచార్యులు, సంస్థ కార్యదర్శి ఎంఎస్‌మాధవ్, ప్రోగ్రాం కన్వీనర్ సిహెచ్‌వి సత్యనారాయణ,మేడామస్తాన్‌రెడ్డి,జెఎస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక టెక్ ప్రోత్సాహ ఫీచర్స్‌ను పరిచయం చేసిన మేక్‌మైట్రిప్

విశాఖపట్నం,మే 22 ప్రభాతవార్త

భారతీయ రైల్వేలలో ప్రతి ప్రయాణ అనుభవాన్ని పెంచే ప్రయత్నంలో భాగంగా , మేక్ మై ట్రిప్, ప్రతిరైలు ప్రయాణాన్ని మెరుగుపరచడానికి సాధారణ వినియోగదారుకు సమస్య కలిగించే అంశాలను పరిష్కరించడానికి భారతదేశపు ప్రముఖ ఆన్‌లైన్ ప్రయాణ కంపెనీ టెక్ ప్రోత్సాహక ఫీచర్స్ ను ప్రకటించింది. కంపెనీ ప్రయాణికుల బుక్కింగ్ అనుభవాన్ని విలక్షణవాన్ని విలక్షణమైన దశలుగా విభజించిది. చురుకుగా టెక్నాలజీని ప్రోత్సహించే పరిష్కారాలను అన్వేషిసోంది. రైలు టికెట్స్ ను బుక్ చేయడానికి సంబంధించి వినియోగదారులకు అత్యంత ముఖ్యమైన విచారాల్లో ఒకటి నిర్ధారిత టిక్కెట్స్‌ను పొందడం ఒకటి సాధారణంగా నిర్ధారిత టిక్కెట్స్ కోసం బుకింగ్ విండో ట్రిప్‌కు ముందు 120 రోజులకు తెరవబడుతుంది. వేగంగా భర్తీ చేయబడుతుంది, తరచుగా ప్రయాణికులకు వెయిట్ లిస్ట్ టిక్కెట్స్ లభిస్తాయి. ఇది ప్రత్యేకించి తమ ప్రణాళికల గురించి ముందు నుండి అనిశ్చితంగా ఉండి పూర్తి మొత్తాన్ని ముందస్తుగా చెల్లించకూడదని ప్రాధాన్యతనిచ్చే సమూహ ప్రయాణికులకు ప్రధానమైన సవాలుగా మారింది. ఈ విషయంలో పెను మార్పులు కలిగించి మొదటిసారిగా మేక్న ట్రిప్ రైళ్ఫైసిట్ లాక్‌ఫీచర్స్ ప్రవేశపెట్టడింది. ఇది టిక్కెట్ ధరలో కేవలం 25శాతం అదనంగా చెల్లించి నిర్ధారిత టికెట్స్ పొందవచ్చు దీనిని ప్రయాణానికి 24 గంటలకు ముదందు చెల్లించవలసిందిగా రిమైండర్ సౌలభ్యం కూడా లభిస్తుంది. రైళ్లల్లో టిక్కెట్స్ ను బుక్ చేయడానికి మరోక కీలకమైన సమస్యలో నేరుగా వెళ్లేరైళ్లల్లో ప్రయాణం చేసే ప్రాధాన్యత తేదీ కోసం ఎంపిక చేసిన రైళ్లలో నిర్ధారిత టికెట్స్ ఎల్లప్పుడూ లభించవు ఇది ప్రయాణికులకు కేవలం కొన్నియ ఆప్షన్స్ నే ఇస్తుంది. మేక్ మై ట్రిప్ యొక్క కనక్టెడ్ ట్రావెల్ ఫిచర్ నిరంతరంగా బస్సు రైలు ప్రయాణాలను కలుపుతూ మొత్తం ప్రయాణ వ్యవధి లేఓవర్ సమయాన్ని పరిగణన చేస్తూ బహుళ కలయికలను అందిస్తూ దీనిని పరిష్కరించింది.

# డెయిరీ ఫామ్ లోన్‌లలోకి ప్రవేశించిన గోద్రెజ్ క్యాపిటల్

అల్లిపురం, మే 23, ప్రభాతవార్త

గోద్రెజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ ఆర్థిక సేవల విభాగం అయిన గోద్రెజ్ క్యాపిటల్, డైరీ ఫామ్ రుణాలను ప్రారంభించడంతో వ్యవసాయ రంగంలోకి ప్రవేశిస్తున్నట్లు ప్రకటించింది. క్రీమ్‌లైన్ డైరీ ప్రొడక్ట్స్ టిమిటెడ్ , ద్వారా ఈ డెయిరీతో వ్యూహాత్మక భాగస్వామ్యం ద్వారా ఏపీ, తెలంగాణ ఇతరప్రాంతాలలో నిని చిన్న డైరీ ఫామ్ యజమానులకు ఆర్థిక సహాయం గోద్రెజ్ క్యాపిటల్ అందించనుంది. గోద్రెజ్ ఇండస్ట్రీస్ గ్రూప్ డైవర్సిఫైడ్ ఫుడ్ అండ్ అగ్రి బిజినెస్ సమే ్మళనం అయిన గోద్రెజ్ ఆగ్రోవెట్‌క్ష లిమిటెడ్ అనుబంధ సంస్థ క్రీమ్‌లైన డైరీ ప్రొడక్ట్స్ లిమిటెడ్ ఇది బ్రాండ్ పేరిట తమ ఉత్పత్తులను విక్రయిస్తుంది. భారతదేశంలో పాల ఉత్పత్తుల వినియోగం క్రమంగా పెరుగుతూనే ఉంది ఇది పాడి రైతులకు అవకాశాలు సవాళ్ల రెండింటిని అందిస్తుంది. రంగంలో ఉత్పాదకతను మెరుగుపరచడానికి ఆర్థిక లబ్దిని పెంచడానికి అనువైన ఫైనాన్సింగ్‌తో ఈరైతులకు సాధికారత కల్పించడం యొక్క అవశ్యకతను గుర్తించింది. డెయిరీ ఫామ్ రుణాలతో జీఏవిఎల్ అలవాటయిందా కొద్దిగా వద్ద ఎంప్యానెల్ చేయబడిన రైతులకు పశువుల కొనుగోలు నిర్వహణ కోసం తనఖా రహిత రుణాన్ని గోద్రెజప్ క్యాపిటల్ అందిస్తుంది. పూర్తి డిజిటలైజ్ చేయబడిన ప్రక్రియవేవంతమైన మంజూరు రుణ వితరణ రెండు సంవత్సరాల వరకు సౌకర్యవంతమైన చెల్లింపు అవకాశాలతో సహా ఇతర ప్రయోజనాలతో పాటు ఋణాలను సౌకర్యవంతంగా పొందేలా యాజమానులకు ఈ లోన్ ఆఫరింగ్ ఆవకాశాలను అందిస్తుందని గోద్రెజ్ క్యాపిటెల్ ఎండి సీఈఓ మనీష్ షా చెప్పారు.

# బంగాళాఖాతంపై కొనసాగుతున్న అల్పపీడనం

## నేటికి వాయుగుండం.. తర్వాత తుఫాన్‌గా మార్పు

విశాఖపట్నం,మే 22 ప్రభాతవార్త

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం బలపడుతోంది.దాని తీవ్రత క్రమంగా పెరుగుతుంది. నేటికి వాయుగుండంగాను ఆ తర్వాత తీవ్రవాయుగుండంగాను బలపడి మధ్య బంగాళాఖాతంలో తుఫానుగా మారుతుంది. తుఫాన్‌గామరితే ఒమన్‌దేశం సూచించిన రెమాల్ గా నామకరణం చేస్తారు. ప్రస్తుతానికి ఈశాన్య దిశాన్య దిశగా కదులుతుంది అల్పపీగనం సుస్పష్టమైన అల్పపీడనంగా మారింది. ఇది మరింత బలపడుతూ ఉత్తర దిశగా ప్రయాణించే అవకాశం ఉంది. వీటి ప్రభావం ఒడిస్సా వెస్ట్ బెంగాల్ తోపాటు బంగ్లాదేశ్ పైన ఎక్కువగా ఉంటుందని వాతావరణశాఖ నిపుణులు అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం అల్పపీడనం ప్రభావం అంతా మధ్య బంగాళాఖాతంలోనే ఎక్కువ ఆప్రాంతంలోనే ఎక్కువ వర్షపాతం కురుస్తోంది. అల్పపీడనం ప్రభావంతో కోస్తాలో తేలిక పాటి వర్షాలకురుస్తాయని అంటున్నారు. విశాఖ తుఫాను హెచ్చరికలు కేంద్రం అధికారి సునంద వాతావరణ శాఖ అధికారులు, భూభాగం పైనుంచి ఏపీ వైపు గాలుల్లో వేస్తున్న నేపథ్యంలో ఉష్ణోగ్రతలకు క్రమంగా పెరుగుతున్నాయని అంటున్నారు. ఇక అల్పపీడన ప్రభావంతోఆంధ్రప్రదేశ్‌లో మూడు రోజులపాటు అక్కడక్కడా వర్షాలు పడతాయని వాతావరణశాఖ చెబుతుంది. ఉపరితల ఆవర్తన ప్రభావంతో కేరళ, తమిళనాడు పరిసరాల్లో విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. రానున్న రెండు,మూడు రోజు వరకు వర్షాలు కొనసాగుతాయని నిపుణులు చెబుతున్నారు. మే 31న కేరళలో నైరుతి రుతుపవనాలు ప్రవేశిస్తాయని వాతావరణ శాఖ చెబుతోంది. అయితే కొందరు నిపుణులు ఒకరోజు ముందు అంటే 30వ తేదీన రుతుపవనాలు కేరళలోకి ప్రవేశిస్తాయని అంచనా వేస్తున్నారు.

# ముగిసిన ఎన్‌సీసీ సమ్మర్ క్యాంప్

విశాఖపట్నం,మే 22 ప్రభాతవార్త



నౌసేనా బాగ్‌లోని కే ంద్ర విద్యాలయ 1లో ఈ నెల 17నుండి 22వరకు జరిగిన సీ క్యాడర్ కార్ప్స్ (ఎన్‌సీసీ) వేసవి శిక్షణ శిబిరం విజయవంతంగా ముగిసింది. క్యాంప్‌లో 230 మంది క్యాడెట్‌లు పాల్గొన్నారు. వీరు క్యారెక్టర్ -బిల్డింగ్, కామెరేడీ బోన్‌హోమీపై దృష్టి సారించిన శిక్షణా కార్యకలాపాల శ్రేణికి లోనయ్యారు. రియర్ అడ్మిరల్ ఎం.మురళీ మోహన్ రాజు క్యాంప్‌ఫైర్ కు ముఖ్య అతిధిగా హాజరయ్యారు. ముఖ్య అతిధి ఇంటరాక్టివ్ సెషన్‌తోపాటుగా వినోదాత్మక కార్యక్రమంలో క్యాడెట్‌లు తమ ప్రతిభను ప్రదర్శించారు. శిబిరాన్ని విజయవంతంగా పూర్తి చేసినందుకు ఎన్‌సిసి క్యాడెట్లను రియర్ అడి ్మరల్ రాజు అభినందించారు. సాయుధ దళాలలో చేరడానికి వారిని ప్రోత్సహించారు. ఈ క్యాంప్ అద్భుతమైన విజయాన్ని సాధించింది. క్యాడెట్‌లలో ఐక్యత క్రమశజక్షణ ,దేశభక్తి స్ఫూర్తిని పెంపొందించింది.

# 26న ఐఎఆర్ఎఫ్ 124వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

జగదాంబ, మే 23, ప్రభాతవార్త

ఇంటర్‌నేషనల్ అసోసియేషన్ ఫర్ రిలీజియస్ ఫ్రీడమ్ ఐఎఆర్ఎఫ్ ఆవిర్భవించి ఈనెల 26తో 124 ఏళ్ళు పూర్తిచేసుకుంది.మతసామరస్యం, మత స్వేఛ్ఛ..మానవ హక్కుల సాఫల్యానికిప్రపంచ శాంతికోసం నిర్విరామంగా కృషిచేస్తున్నఈ సంస్థ ఆవిర్భవించి 124 ఏళ్ళు పూర్తి చేసుకుంది.ఈ వేడుకలనుఈనెల 26న ఆదివారం ఉదయంపది గంటలకు డాక్టర్‌ఎల్‌బి కాలేజీ ప్రాంగణంలోగల గాంధీసెంటర్‌సెమనార్ హాల్లో విశాఖ శాఖ ఆధ్వర్యంలోప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నారు.ఈ సమావేశంలో విద్యావేత్తలు, మత పెద్దలు.. పాల్గొనిప్రపంచ శాంతి అంశంపై ప్రసంగిస్తారు. ఆచార్య మాలమోహన్‌దాస్ అధ్యఓతవహించే సమావేశానికి ఉత్సాహవంతులు పాల్గొనాలని విజ్ఞప్తిచేసారు. ఇతర వివరాలకు నరవప్రకాశరావు 9032477463లో సంప్రదించాలని కోరారు.

# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఆరిలోవ, మే 23, ప్రభాతవార్త

33/11 కెవి ఆరిలోవ ఎస్ఎస్‌లో గల 11కెవి ఆరిలోవ ఫీడర్ పైన కరెంటు తీగలపై ఉన్న చెట్లు కొమ్మలు నరికివేత, మరమ్మత్తులు పనిని చేపడుతుండడంతో శుక్రవారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు సంతపాలెం, తోటగరువు, గాంధీనగర్, బాలాజీనగర్, శ్రీహరినగర్, రవీంద్రనగర్, ముస్తఫాకాలనీ, అన్నానగర్, కైలాష్‌నగర్, పరిసర ప్రాంతాల్లో విద్యుత్‌కు అంతరాయం కలుగనున్నట్లు ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పోలాకి శ్రీనివాసరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అంతరాయానికి వినియోగదారులందరూ సహకారించాని కోరారు.

# వృత్తివిద్యా కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

ఆరిలోవ, మే 23, ప్రభాతవార్త

దయాల్‌నగర్‌లోని విద్యాకేంద్రం ఆధ్వర్యంలో నడుస్తున్న విద్యాకోర్సుల్లో భాగంగా బీకాం ఆనర్స్, బీబీఏ కోర్సులకు, అదేవిధంగా డిప్లొమా ఇంజనీరింగ్ ఎలక్ట్రానిక్స్(3 సం॥లు), బేచలర్ ఆఫ్ వొకేషనల్ కోర్సు ఎగ్రికల్చరల్ టెక్నాటజీ కోర్సులకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు కోర్సుల సమన్వయకర్త దక్షిణా మూర్తి తెలిపారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణత సాధించినవారు. అరు ్హలన్నారు. మరిన్ని వివరాలకు దయాల్‌నగర్‌లోని విద్యా కేంద్రంలోగానీ, 9963340611 నెంబరుకు సంప్రదించాలని కోరారు.

# క్షయ బారినపడకుండా ముందస్తు వ్యాక్సిన్ కార్యక్రమం : డా.యామినిప్రియ

రాజవొమ్మంగి, మే 23, ప్రభాతవార్త



క్షయ వ్యాధి బారినపడకుండా ముందస్తుగా ప్రతీ గురువారం నిర్వహించే కార్యక్రమంలో భాగంగా 178 మందికి బిసిజి వ్యాక్సిన్‌ను వైద్యసిబ్బందివేయడం జరిగిందని జెడ్డంగి పిహెచ్‌సి డా.యామిని ప్రియ తెలిపారు. పిహెచ్‌సిల పరిధిలో గల అన్ని సచివాలయాల్లో 61 మంది ముందస్తుగా రిజిస్ట్రేషన్, అప్పటికప్పుడు రిజిస్ట్రేషన్ 124 మంది రిజిస్ట్రేషన్ చేసుకోగా 178 మందికి వ్యాక్సిన్ వేసినట్లు డా.నాగార్జున వెల్లడించారు. ఈసందర్భంగా డా.యామినిప్రియమాట్లాడుతూ 18 సం.దాటి ఎత్తు, బరువు కలిగినవారు, 60 సం.దాటినవారు, పొగాకు అలవాటు, పాత క్షయవ్యాధి గ్రస్తుల కుటుంబీకులకు వారి యొక్క ఆమోదంతో ఈవ్యాక్సిన్ వేయడం జరుగుతుందన్నారు. ప్రజారోగ్య పరిరక్షణకే చేపట్టిన ఈకార్యక్రమాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో డా.యామినిప్రియ. డా.నాగార్జున, యంపిహెచ్ఇఓ కె.లక్ష్మణరావు, హెచ్‌విలు డి.చిన్నయ్యమ్మ, బి,రమణ, హెల్త్‌అసిస్టెంట్లు కంచెం శ్యామూల్, సింగిరెడ్డి పద్ధరాజు, కోన్ల రాజబాబు, యం.యల్.హెచ్‌పిలు, ఎఎన్ఎమ్‌లు, ఆశవర్కర్లు పాల్గొన్నారు.

# మెజార్టీపైనే అనుమానం..పాడేరులో టిడిపిగెలుపు పక్కా!

## టిడిపి రాష్ట్ర కార్యదర్శి, యువనేత కొట్టగుల్లి సుబ్బారావు



కొయ్యూరు, మే23, ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికలకు సంభంధించి జరిగిన పోలింగ్‌సరళినిబట్టి చూస్తే పాడేరులో టిడిపిగెలుపు ఖాయమని, అయితే మెజార్టీ ఎంతసాధిస్తామనే దాని పైనే స్పష్టత లేదని టిడిపిరాష్ట్రకార్యదర్శి, యువనేత కొట్టగుల్లిసుబ్బారావు అభిప్రాయపడ్డారు. గురువారం స్థానికవిలేకరులతో మాట్లాడుతూ పాడేరులో టిడిపి గెలుపుపై తాను అనుమానం వ్యక్తంచేస్తున్నట్టు జరిగిన ప్రచారంలో వాస్తవంలేదని, తన అభిప్రాయం వక్రీకరణ జరిగిందని ఆయన వివరణిచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో టిడిపి, బిజెపి, జనసేన కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వస్తుందని అన్ని సర్వేలు ముందునుండి చెబుతున్నాయని, ఇందులోభాగంగా పాడేరులో కూడా కూటమికి అనుకూలంగానే ఓటింగ్ జరిగిఉంటుందని తాను భావిస్తున్నానని, అయితే టిడిపినేతలు మరింత కష్టపడి మారుమూల గ్రామాల్లోకూడా ప్రచారంచేసి ఉంటే వైసిపిఓటుబ్యాంకుకు గండిపడి, టిడిపికి మెజార్టీ పెరిగిఉండేదేమోనని మాత్రమే తాను అభిప్రాయపడినట్టు తెలిపారు. అయితే ఎట్టిపరిస్థితుల్లో పాడేరులో టిడిపి గెలుపు ఖాయమని, అయితే మెజార్టీపై స్పష్టతలేనప్పటికీ 6నుండి 12వేలవరకు వస్తుందని తన వ్యక్తిగత అభిప్రాయమని కొట్టగుల్లిసుబ్బారావు తెలిపారు.

## అల్లూరిసేవాసంఘం,హెల్పింగ్‌హ్యాండ్స్ఆధ్వర్యంలో..

# మల్లవరంలో చిన్నపిల్లలకు ఉచితవైద్యశిబిరం

కొయ్యూరు, మే23, ప్రభాతవార్త



అల్లూరి గిరిజనసేవాసంఘం, హెల్పింగ్ హ్యాండ్స్ ఆధ్వర్యంలో నర్సీపట్నం ఉమానారాయణ చిన్నపిల్లల ఆసుపత్రి వైద్యులు డా.పి. మల్లిఖార్జున్ పర్యవేక్షణలో గురువారం మండలంలోని గదబపాలెం పంచాయితీ, మల్లవరంలో చిన్నపిల్లలకు ఉచితవైద్యశిబిరం నిర్వహించారు. ఈ వైద్యశిబిరంలో చుట్టుప్రక్కల గ్రామాలనుండి వచ్చిన సుమారు 100మంది చిన్నపిల్లలకు ఉచితవైద్యవరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేసారు. ఈ సంధర్భంగా వైద్యులు డా.పి.మల్లిఖార్జున్‌ను అల్లూరి గిరిజనసేవాసంఘం సభ్యులు టి.మల్లేసు, తదితరులు దుశ్శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. కాగా గ్రామంలో వైద్యశిబిరం నిర్వహించడంపట్ల గ్రామస్థులు హర్షం వ్యక్తంచేస్తున్నారు.


## న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలెను

విస్తృతమైన వార్తా సేకరణ యంత్రాంగం ఉన్న వార్త న్యూస్ నెట్‌వర్క్‌ను మరింత పటిష్టవంతంగా చేయాలనుకుంటోంది. పాఠకులకు మరింత తాజా వార్తలను అందించేందుకు విశాఖపట్నం జిల్లాలో విలేకరుల యంత్రాంగాన్ని విస్తృతపరచాలని నిర్ణయించింది. ఆసక్తివున్న యువకులకు న్యూస్ కంట్రిబ్యూటర్లయ్యే సదవకాశం కల్పిస్తోంది.

### అభ్యర్థులకు కావలసిన అర్హతలు

- 35 ఏళ్ళ లోపు వయస్సు
- స్థానికంగా నివాసం
- ఇంటర్ లేదా డిగ్రీ
- ప్రజల జీవన స్థితిగతులపై అవగాహన

### న్యూస్ కంట్రిబ్యూటర్లు కావలసిన కేంద్రాలు

చోడవరం, మాడుగుల, స్టీల్‌ప్లాంట్, పెదగంట్యాడ, ఆనందపురం, ఎన్ఎడి, పెందుర్తి, అడవివరం, విశాఖపట్నం సిటీ


అర్హులైన అభ్యర్థులు నాలుగు పాస్‌పోర్టు సైజ్ ఫోటోలతో 27-05-2024 సోమవారం ఉదయం 10 గంటలకు వార్త యూనిట్ కార్యాలయం, విశాఖపట్నంలో జరిగే రాత పరీక్ష, ఇంటర్వ్యూలకు, ఎస్.ఎస్.సి., ఇంటర్, డిగ్రీ సర్టిఫికెట్లతో హాజరుకాగలరు.

### 'వార్త' కార్యాలయము

డోర్ నెం.50-1-16/10/బి
దుర్గాగణపతి గుడి వెనుక, గవర్నమెంట్ మున్సిపల్ స్కూల్ ఎదురుగా
సీతంపేట, విశాఖపట్నం -530016, ఫోన్ : 9848306312


# ప్రపంచశాంతికి బౌద్ధమే శరణ్యం


జగదాంబ, మే 23, ప్రభాతవార్త



మల్కాపురం బుద్ధిని కంచు విగ్రహంకమిటి నిర్వహించిన బుద్ధ జయంతి కార్యక్రమం ఘనంగా జరిగింది. ముందుగా డాబిఆర్ అంబేద్కర్, గౌతంబుద్ధ విగ్రహాలకు ఝూన్సీ లక్ష్మి, కాకరపోలరావు, జి.బాబులు పుష్పాంజలి ఘటించారు. గుణపూడిబాబులు, బుద్ధ వందనం, ధమ్మ ప్రవచనంతో ఆధ్యాత్మికంగా జరిగింది. ప్రపంచ శాంతిని, స్వేచ్చను సౌభ్రాతృత్వాన్ని కోరుకునే వారు తప్పక బౌద్ధ ధమాన్ని అనుసరించాలని, బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయం కూడా అదే అని అన్నారు.ఆర్గనైజర్ సెక్రటరీ పెయ్యిల సిద్దార్థ మాట్లాడుతూ నేటి సమాజానికి బుద్ధపూర్ణిమ బౌద్ధులకు ముఖ్యమైన రోజు ఎందుకంటే ఈ రోజున, బుద్ధునిజీవితంలో మూడు ముఖ్యమైన సంఘటనలు జరిగాయి. బుద్ధిని జననం, బుద్ధిని జ్ఞానోదయం, బుద్ధుని మరణం అని తెలియచేసారు.ధర్మారావుభీమారావు మాట్లాడుతూ బౌద్ధ ధర్మ ప్రచారంకొసం మనం నిరంతరం ప్రచారం చేయాలని ప్రపంచశాంతికి బౌద్ధమే శరణ్యం అని చెప్పారు. ఈకార్యక్రమంలో ఉదయ్‌కుమార్, కామేశ్వరరావు,సిద్దార్థకిషోర్, కమల, వెంకట లక్ష్మిప్రజ్ఞ, చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# భారత నౌకదళ నౌకలు ఫిలిప్పీన్స్‌లోని మనీలా పర్యటన

విశాఖపట్నం,మే 22 ప్రభాతవార్త



భారత నౌకదళ నౌకలు ఢిల్లీ, శక్తి కిల్తాన్ దక్షిణ చైనా సముద్రానికి తూర్పు నౌకదళం యొక్క కార్యాచరణ విస్తరణలో భాగంగా ఫిలిప్పీన్స్‌లోని మనిలా పర్యటనను పూర్తి చేశాయి. పోర్ట్ కాల్‌లో భారత నౌకాదళం ఫిలిప్పీన్స్ నేవీ సిబ్బంది మధ్య సబ్జెక్ట్ మేటర్ ఎక్స్‌పర్ట్ ఎక్స్ఛేంజ్ ,స్పోర్ట్స్ ఫిక్చర్‌లు, క్రాస్ డెక్ విజిట్‌లు,సాంస్కృతిక మార్పిడి సహకార కమ్యూనిటీ ఔట్రీచ్ ప్రోగ్రామ్‌లు ఉన్నాయి.ఈస్టార్న్ ఫ్లీట్ ఓడల కమాండింగ్ అధికారి ఆర్ ఎడ్మిరన్ రాజేష్ ధంఖర్ , రెనాటో డేవిడ్, కమాండర్ ఫిలిప్పైన్‌ఫ్లీట్ (సీపిఎఫ్) వి.ఎడ్మిరన్ రోలాండో లిజోర్‌పుంజలాన్, ఆపరేషన్స్ కోసం డిప్యూటీ కమాండెంట్ ,ఫిలిప్పీన్ కోస్ట్‌గార్డ్‌లతో పరస్పరం సంభాషించారు. ఫ్లాగ్ ఆఫీసర్ ఇన్‌కమాండ్ వైస్ అడ్ ్మ టోరిబియో దులినాయన్ ఆడాసి సహకారం కోసం మార్గాలు పరస్పర ఆసక్తి ఉన్న అంశాలు ప్రాంతం వెలువల ఉన్న ప్రస్తుత భద్రతా పరిస్థితులపై విస్తృత చర్యలు కూడా నిర్వహించారు. భారతదేశం, ఫిలిప్పీన్స్ మధ్య బలమైన దౌత్య రక్షణ సంబంధాలకు పోర్టు కాల్ నిదర్శనం ఇది తన యాక్ట్ ఈస్ట్ సాగర్ విధానాలకు అనుగుణంగా ఈ ప్రాంతంలో శాంతి స్థిరత్వం కోసం భారతదేశం యొక్క నిబద్ధతకు నిదర్శనం .


## CLASSIFIEDS

VAARTHA CLASSIFIEDS

### CHANGE OF NAME

★ I, KONATHALA APPA RAO S/O KONATHALA CHINA NOOKARAJU R/O 17-2-37, GAVARAPALEM, ANAKAPALLI, changing my name from KONATHALA APPA RAO to KONATHALA KRISHNA APPA RAO S/O KONATHALA CHINA NOOKARAJU henceforth being called as KONATHALA KRISHNA APPA RAO for all purposes. (Ro.No.7987)

★ I, SANKAM YOGESWARA RAO, S/O SHANKHAM GAJESWARA RAO, R/O 14-32-121, PRIYADARSHINI COLONY, PEDAGANTYADA, VIZAG, changing my name from SANKAM YOGESWARA RAO to SHANKHAM YOGESWARA RAO S/O SHANKHAM GAJESWARA RAO henceforth being called as SHANKHAM YOGESWARA RAO for all purposes. (Ro.No.7997)

### గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో "వార్త" దినపత్రికకు ఏ విధమైన సంబంధం లేదు.

## నేడు ఐఎన్ఎస్ డేగా తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం

మాధవధార, మే 23, ప్రభాతవార్త

ఏపిఈపిడిసిఎల్ ఆపరేషన్ డివిజన్ జోన్-2 విశాఖపట్నం పవర్ షట్ డౌన్ అయిన 11కెవి ఎన్ఎడి ఫీడర్ ఎన్ఎస్‌టిఐ విభాగానికి నిర్వహణ పనుల కోసం 24న శుక్రవారం ఉదయం 8గం.ల నుండి 12గం.ల ఎన్ఎస్‌టిఎల్ విభాగంలో 33/11కెవి ఎన్ఏడి నుండి వెలువడే 11ఎన్ఎడి ఫీడర్ అంతరాయాన్ని గురించి ఐఎన్ఎస్ డేగా, హెచ్‌పిసిఎల్ ఏవియేషన్, సాకేతపురం, విమానగర్, కాకాని నగర్, ఎన్ఎడి ఏరియా తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బి.కె.నాయుడు తెలిపారు.

## అందుబాటులో పచ్చిరొట్ట, వరి విత్తనములు

### మండల వ్యవసాయ అధికారి పొలిమేర మోహనరావు

యలమంచిలి, మే 23, ప్రభాతవార్త

యలమంచిలి మండలంలో అన్ని రైతు భరోసా కేంద్రాల్లో పచ్చి రొట్ట విత్తనములు 100 క్వింటాల్ అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి పొలిమేర మోహన రావు తెలిపారు. 50% రాయితీ మీద విత్తనాలు వినియోగించుకోవాలని మండలంలోని ప్రతి రైతు భరోసా కేంద్రంలో వివరాలు నమోదు చేసి భూమి పాసు బుక్, ఆధార్ నంబర్ తెచ్చుకొని వినియోగించుకోవాలని అన్నారు. అలాగే రైతులకు వరి విత్తనములు కూడా అందరికీ అందుబాటులో ఉంటాయని ఆర్‌జిఎల్ 2537తో పాటుగా కొత్త రకం విత్తనములు ఎంటియు 1318, ఎంటియు-1061, 1064, 1224, 7026 విత్తనాలు సబ్సిడీ మీద రైతు భరోసా కేంద్రంలో ఉంటాయని కొర్ర, సామ, గంటి విత్తనములు కెవికె కొండెంపుడి వద్ద అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మండలంలో సుమారు వరి సాగు 4000 ఏకరాలు ఉండొచ్చని ఈ సంవత్సరం మంచి వర్షాలు కూడా ఉంటాయని తెలిపారు.

## వైభవంగా రాజుపేట లక్ష్మి నరసింహ స్వామి తిరుకళ్యాణం

వి.ఆర్.పురం, మే 23,ప్రభాతవార్త





మండలంలోని రాజుపేట గ్రామంలో కొలువైఉన్న శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి తిరుకళ్యాణం గురువారం శ్రీరామగిరి దేవస్థానం అర్చకులు నమ్మాల్ ఆచార్యులు వేద మంత్రోచ్చాల నడుమ ఘనంగా జరిగింది. ఉభయ దాతలు స్వామి వారి కళ్యాణ వేడుకలను దగ్గరుండి జరిపించారు. స్వామివారి తిరు కళ్యాణాన్ని కనులారా తిలకించేందుకు భక్తులు తరలివచ్చారు. ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కళ్యాణ వేడుకల్లో పుర ప్రముఖులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక లక్ష్మి నరసింహస్వామి కళా నాట్యమండలి భజన భక్త బృందం సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి :

### రేఖపల్లి సర్పంచ్ పూనెం సరోజిని

వి.ఆర్.పురం, మే 23,ప్రభాతవార్త



రానున్న వర్షాకాలంలో ఎక్కడ ఎలాంటి అపరిశుభ్రమైన వాతావరణం నెలకొనకుండా ఉండేందుకు, ప్రజలు తమ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, రేఖపల్లి సర్పంచ్ పూనెం సరోజిని ప్రజలకు సూచించారు. గురువారం రేఖపల్లి గ్రామ పంచాయితీ పరిధిలో అంతర్గత వీధులు, డ్రైనేజీలను సర్పంచ్ సరోజిని, గ్రామ పంచాయితీ కార్యదర్శి శివప్రసాద్‌లు దగ్గరుండి శుభ్రం చేపించారు. ఈ సందర్భంగా సర్పంచ్, పంచాయతీ కార్యదర్శిలు పరిశుభ్రత పాటించాలని, ఎక్కడపడితే అక్కడ చెత్తను వేయవద్దని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులు, పంచాయితీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సజావుగా ఇంటర్మీడియట్ సప్లిమెంటరీ పరీక్షలు

### జిల్లా రెవెన్యూ అధికారి బి.పద్మావతి

పాడేరు, మే23, ప్రభాతవార్త



అల్లూరి జిల్లాలో ఈ నెల 24 నుంచి జరగనున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలను సజావుగా నిర్వహించాలని జిల్లా రెవెన్యూ అధికారి బి.పద్మావతి సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలపై గురువారం డిఆర్ఓ ఛాంబరులో సమన్వయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ జిల్లాలో మే 24 నుంచి జూన్ 1వ తేదీ వరకు ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు జరుగనున్నాయని అన్నారు. ఉదయం 9గం.ల నుంచి మధ్యాహ్నం 12గం.ల వరకు ప్రథమ సంవత్సరం, మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గం.లవరకు ద్వితీయ సంవత్సరం పరీక్షలు జరుగుతాయన్నారు. ఈ సప్లిమెంటరీ పరీక్షలకు జిల్లావ్యాప్తంగా 14162 మంది విద్యార్థులు హాజరుకానున్నట్లు చెప్పారు. ఇందులో పాడేరు డివిజన్‌లో 42 కళాశాలలకు చెందిన 7417 మందికి 13 పరీక్షా కేంద్రాలు, రంపచోడవరం డివిజన్‌లో 31 కళాశాలలకు చెందిన 6745 మందికి 8 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు వివరించారు. పరీక్షల నిర్వహణ కోసం చీఫ్ సూపరింటెండెంట్లు, శాఖాధికారులు, స్క్వాడ్, రూట్ అధికారులను నియమించడం జరిగిందని తెలిపారు. ఇంటర్మీడియట్ మెయిన్ పరీక్షలు మాదిరిగానే సప్లిమెంటరీ పరీక్షలను కూడా పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. విద్యార్థులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, నిరంతరాయంగా విద్యుత్, తాగునీరు, రవాణా వంటి మౌలిక వసతులను కల్పించాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఇంటర్మీడియట్ విద్య ప్రత్యేక అధికారి ఎం.వినోద్ బాబు, జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మాజీ, గిరిజన సంక్షేమ ఉపసంచాలకులు కొండల రావు, ఆర్.టి.సి డిపో మేనేజర్ వి.శ్రీనివాస్, రవాణా శాఖ అధికారి ఎస్.లీల ప్రసాద్, సర్కిల్ ఇన్స్పెక్టర్ డి.నవీన్ కుమార్, వైద్య ఆరోగ్య శాఖ స్టేటిస్టికల్ ఆఫీసర్ జే.కైలాష్ రావు, తపాలా, విద్యుత్ తదితర శాఖలకు చెందిన అధికార ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మనమంతా చిన్నారుల పట్ల బాధ్యతగా ఉండాలి

గాజువాక, మే 23, ప్రభాతవార్త



దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని చిన్నారులను ప్రోత్సహించాలని, వారిని విద్యావంతులను చేయాలని విశాఖ జిల్లా పౌర హక్కుల సంఘం అధ్యక్షులు టి.శ్రీరామ్మూర్తి అన్నారు. మల్కాపురంలోని శాఖ గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా గురువారం బాలల స్థితిగతులపై ఆయన మాట్లాడుతూ బాలల అభివృద్ధికి, సంక్షేమానికి అంతా కృషి చేయాలని అన్నారు. వలస కూలీల పిల్లల పట్ల, అత్యంత వెనుకబడిన వర్గాల వారి పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వారికి వసతి గృహాలను విరివిగా నిర్మించాలని అన్నారు. చిన్నారులు కూడా చదువుపై దృష్టి పెట్టాలని, సమాజంలో వస్తున్న మార్పులను తెలుసుకోవాలని, ఇంటి పనులలో తల్లిదండ్రులకు సహాయ పడాలని, క్రమశిక్షణతో ఉండాలని అన్నారు. అంతకుముందు బుద్ధ పూర్ణిమ సందర్భంగా బుద్ధుని గ్రంథాలయాధికారి అజయ్ కుమార్, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి, సీనియర్ ప్రోగ్రాం అధికారి పై.అనసూయా దేవి, ప్రముఖ కవి కె.సత్తిరాజు నివాళులు అర్పించారు. అంతా గౌతమ బుద్ధుని జీవిత చరిత్రపై చర్చించారు. బొకేల తయారీ కార్యక్రమాన్ని అనసూయాదేవి ఆధ్వర్యంలో చిన్నారులు సాధన చేశారు.

## మాజీ ఎంపీ పెతకంశెట్టి అప్పలనరసింహానికి ఘననివాళి

మునగపాక, మే 23 ప్రభాతవార్త



మండలంలోని నాగులాపల్లి గ్రామంలో మాజీ ఎంపీ పెతకంశెట్టి అప్పలనరసింహం వర్ధంతిని బుధవారం నిర్వహించారు. నాగులాపల్లి పంచాయితీ కార్యాలయం వద్ద పెతకంశెట్టి అప్పలనరసింహం విగ్రహానికి బీసీ సాధికార సమితి రాష్ట్ర గవర ఐకాస మళ్ల సురేంద్ర ప్రాంతీయ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సురేంద్ర మాట్లాడుతూ నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ స్థాపించినప్పుడు విశాఖ ఉమ్మడి జిల్లాలో ఎన్టీఆర్ వెంట నడిచిన వ్యక్తి అప్పల నరసింహం అని సమితి అధ్యక్షులుగా, పురపాలక చైర్మన్, పార్లమెంట్ సభ్యులుగా, ప్రజలకు ఎనలేని సేవలందించారన్నారు. క్రమశిక్షణ కలిగిన అప్పల నరసింహం జయంతి, వర్ధంతులను నేటికీ నిర్వహిస్తూ ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడం ఆయన పట్ల ప్రజలకున్న ఆదరాభిమానాలకు నిదర్శనమన్నారు. ప్రస్తుతం అప్పలనరసింహం కుమారుడు పెతకంశెట్టి గణబాబు పశ్చిమ ఎమ్మెల్యేగా ప్రజల్లో మంచి పేరు తెచ్చుకొని, తండ్రికి తగ్గ తనయుడిగా, అప్పల నరసింహం ఖ్యాతిని ఇనుమడింపజేస్తున్నారు. నేటితరం రాజకీయ నాయకులు ఆయన నరసింహం ఆదర్శనీయుడని కొనియాడారు. టీడీపీ సీనియర్ నాయకులు పెతకంశెట్టి రాజునాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మళ్ల ఉమామహేశ్వరరావు, యల్లపు వెంకట, భాస్కరరావు, వేగి సోమేశ్వరరావు దాడి మునిసిరినాయుడు, పొలమరశెట్టి నాగు,దొడ్డి శివ, పొలమరశెట్టి నూకాలయ్య, మొల్లేటి సత్యనారాయణ, గుల్లేపల్లి సత్తిబాబు,శరగడం సత్యనారాయణ, మొరా రమేష్, కేశెట్టి కోటి, గోవాద వెంకట అప్పారావు, గోసాల గోవింద, మన్యపురావు, బొడ్డేడ అచ్చియ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో డిస్ట్రిక్ట్ లెవల్ అడ్వయిజరీ కమిటీ సంయుక్త సమావేశం

పీఎం పాలెం, మే 23, ప్రభాతవార్త



జిల్లా కలెక్టర్ వారి ఆదేశానుసారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి సమావేశ మందిరం నందు డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారి అధ్యక్షతన పిసి, పిఎన్‌డిటి యాక్ట్ డిస్ట్రిక్ట్ లెవల్ మల్టీ మెంబర్ అప్రోప్రియేట్ అథారిటీ, డిస్ట్రిక్ట్ లెవల్ అడ్వయిజరీ కమిటీ సంయుక్త సమావేశం నిర్వహించారు. డా.పి.జగదీశ్వర రావు, వారు మాట్లాడుతూ 5% ఉచిత స్కాన్స్ అన్ని ప్రైవేటు స్కానింగ్ కేంద్రాల (క్లినిక్స్, ల్యాబ్లు, హాస్పిటల్స్) నందు విధిగా చేయాలని, ఆ వివరాలను రిజిష్టర్‌లో నమోదు చేస్తూ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయంలో విధిగా సమర్పించాలని ఆదేశించారు. రెన్యువల్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాల్సిన వారు నెల మొత్తంలో గర్భిణులకు సంబంధించిన చేసిన స్కాన్స్‌లో 5% ఉచిత స్కాన్స్ వివరాలు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయంలో సమర్పించి రెన్యువల్ రిజిస్ట్రేషన్ పొందాలని ఆదేశించారు. డెకాయ్ ఆపరేషన్స్ సంబందిత అధికారులతో పకడ్బందీగా నిర్వ హించాలని ఆదేశించారు. లింగ నిర్ధారణ చట్ట రీత్యా నేరమని ఈ విషయం లో అన్ని డిపార్ట్మెంట్స్ వారు సహకరించాలని దిశ సమావేశాలలో పాల్గొని అవగాహన కలగచేయాలని పురుషునితో సమానంగా స్త్రీ నిష్పత్తిని పెంచాలని కోరారు. డా.చక్రవర్తి, పిల్లల వైద్య నిపుణులు, కేజీహెచ్ వారు మాట్లాడుతూ 5% ఉచిత స్కాన్స్ ఇంకా పెంచాలని, ఈ ఉచిత స్కాన్స్ అర్హులైన పేదవారికి అందుతున్నాయో లేదో అని తనిఖీ చేయాలని కోరారు. ఈ సమావేశంలో రాష్ట్రంలో జరిగిన పిసి, పిఎన్‌డిటి సమావేశం, మినిట్స్, కర్ణాటక టూర్ నందు గమనించిన కొన్ని విషయాలు చర్చించారు. తదుపరి ఆర్ట్ సరోగసి కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నంవారు మాట్లాడుతూ అమృత ఐవిఎం కేంద్రం వారు ఆర్ట్ లెవెల్-2, ఆర్ట్ బ్యాంకు కొరకు దరఖాస్తు చేసుకున్నారని దీని నిమిత్తం తనిఖీ బృందం వారు సదరు కేంద్రమును తే.22.05.2024 దీన తనిఖీ చేశారని తెలిపారు. డా.ఉషా ప్రసాద్, గైనకాలజిస్ట్, కెజిహెచ్, ఆర్ట్ సరోగసి సమావేశంలో చెక్ లిస్టు పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జగదీశ్వర రావు, డిస్ట్రిక్ట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్, జి.మల్లేశ్వరి, దిశ పోలీస్ స్టేషన్, డా.సుకుమార్. రేడియోలజిస్ట్, డా.ఎస్.జీవనరాణి, డా.బి.ఉమావతి, మహిళా ఆరోగ్య అధికారి, డెమో బి.నాగేశ్వర రావు, తిరుపతయ్య, సన్యాసి రాజు, డెమో విభాగ సిబ్బంది, నాగభూషణం, పాల్గొన్నారు.

## జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి ఆధ్వర్యంలో అడల్ట్ బి.సి.జి. వాక్సినేషన్ కార్యక్రమం

పీఎం పాలెం, మే 23, ప్రభాతవార్త




జిల్లా కలెక్టర్, విశాఖపట్నం వారి ఆదేశానుసారం విశాఖపట్నం జిల్లాలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారి కార్యాలయం నందు డా.పి.జగదీశ్వర వారు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి, విశాఖపట్నం వారి అధ్యక్షతన అడల్ట్ బి.సి.జి. వాక్సినేషన్ కార్యక్రమం డిస్ట్రిక్ట్ టాస్క్ ఫోర్స్ కమిటీ సమావేశం జరిగింది. డా.పి.జగదీశ్వర రావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు మాట్లాడుతూ ఈ కమిటీకి చైర్మన్ జిల్లా కలెక్టర్ వారు, కన్వీనర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వారు మెంబెర్లుగా సూపరింటెండెంట్ కేజీహెచ్, ఎపివివిపి, డాల్టో, డిఓ, సిఎంఓహెచ్, పల్మనాలజీ, హెఓడి, విశాఖపట్నం, డిపిఆర్ఓ, డిపిఓ, డిఎల్‌డిఓ, ఏడి డ్రగ్స్ కంట్రోల్, డిఈఎంఓ, విఎస్పీ, మెడికల్ ఆఫీసర్, పోలియో సర్వేలెన్స్ యూనిట్, 2 ఎన్జీవోస్, డిపిఎంఓ, ఎన్‌హెచ్ఎం, డిఎంఓ, డిపిహెచ్ఎన్ఓ, సీనియర్ మెడికల్ అధికారులు, పిఓ-యుఎన్‌డిపి, ఎస్ఓ విశాఖపట్నం ఈ విధంగా 20 మంది మెంబర్లతో టాస్క్ ఫోర్స్ సమావేశం జరిగిందని డా.పి.జగదీశ్వర వారు తెలిపారు. ఈ అడల్ట్ బి.సి.జి.వాక్సినేషన్‌కు 6 ప్రాముఖ్యతలు గల వారికి 18 సం.లు దాటిన వారు, టి.బి.కి చికిత్స తీసుకుని తగ్గిన తర్వాత వారికీ, వారి కాంటాక్ట్స్‌కి, 18 కంటే బిఎంఐ తక్కువ ఉన్నవారికి, 60 సం.లు దాటిన వారికి, పొగాకు అలవాటు ఉన్నవారికి, మధుమేహ వ్యాధి గ్రస్తులు తప్పని సరిగా ఈ వాక్సిన్ వేసుకోవాల్సిందిగా తెలిపారు. డిస్ట్రిక్ట్ పంచాయితీ అధికారి వారికి కోరుతూ పంచాయితీ సెక్రటరీస్ ద్వారా అన్ని పంచాయితీలలో జూన్ 2వ వారం నుండి త్వరితగతిన వాక్సిన్ వేసుకునే విధంగా హెల్త్ సిబ్బందికి సహకరించాలని కోరారు. అదేవిధంగా అడిషనల్ డైరెక్టర్ డ్రగ్ కంట్రోల్ వారిని తమ డ్రగ్ ఇన్‌స్పెక్టర్‌ల ద్వారా వాక్సిన్ పోటేన్సి మొదలగు విషయాలు సహకరించాలని కోరారు. తదుపరి డా.పూర్ణేంద్ర బాబు వారు మాట్లాడుతూ అడల్ట్ బి.సి.జి.వాక్సిన్ త్వరిత గతిన అందరు వేసుకోవాలని ఏ విధమైనటువంటి భయానికి లోను కావాల్సిన అవసరం లేదని, ఇది టి.బి. రాకుండా చేస్తుందని ఇది 18సం.లు దాటిన వారందరూ వేసుకోవచ్చునని లైన్ డిపార్ట్‌మెంట్స్ వారందరూ సహకరించాలని కోరారు. తదుపరి డా జీవన రాణి, మాట్లాడుతూ అడల్ట్ బి.సి.జి. వాక్సిన్ 60సం.లు దాటిన వారం దరితో పాటు 18సం.లు దాటిన వారు కూడా అదనంగా ఒక డోసు వాక్సిన్ వేసుకోవాలని, ఇది అన్ని ఆరోగ్య కేంద్రములలో అందుబాటులో ఉంటుందని ఉచితంగా వేస్తారని తెలిపారు. తదుపరి విజయ్ కుమార్ ఎడి డ్రగ్ కంట్రోల్ మాట్లాడుతూ వారి పరిధిలో గల 6 గురు డ్రగ్ ఇన్స్‌పెక్టర్స్‌ను ఈ ప్రోగ్రంలో పాల్గొనే విధంగా చేస్తానని తెలిపారు. వాక్సిన్ బ్యాచ్ నంబర్, ఎక్స్పైర్ తేది నమోదు చేసుకుని అందరికి వాక్సిన్ అందేలా చూడాలని తెలిపారు. తదుపరి పిఓ, యుఎన్‌డిపి కమలాకర్ భట్టు మాట్లాడుతూ వాక్సిన్ ఎవిన్ 2014లోనే ప్రారంభం అయిందని 2018లో అమలులోకి వచ్చిందని ఇది కోల్డ్ చైన్ సిస్టం మైంటైన్ చేస్తూ డిజిటల్ డేటా టి.బి. విన్ అనే పోర్టల్‌లో రియల్ టైం డేటా బేస్ అందుబాటులో ఉంటుందని తెలిపారు. బి.నాగేశ్వర రావు, డెమో, డా.బి.ఉమావతి, జిల్లా నోడల్ అధికారి, పాల్గొన్నారు.

## బీసీజీ వ్యాక్సిన్ వేయించుకోవాలి : డా. ప్రశాంతి

పీఎం పాలెం, మే 23, ప్రభాతవార్త



మధురవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని గురువారం టీబీ వ్యాధి నిర్మూలనకోసం బీసీజీ టీకాను దగ్గరుండి పర్యవేక్షిస్తున్న మధురవాడ ప్రాథమిక ఆరోగ్య అధికారి డా.ప్రశాంతి గత ఐదు సం.లో టీబీ మందుల మింగి తగ్గిన వాళ్లకి బీసీజీ వ్యాక్సిన్ వేయించుకోవాలి. అలాగే 18 ఏళ్ల నిండిన వాళ్లు, ముఖ్యంగా పొగ తాగే వాళ్లు, షుగర్ వ్యాధిగ్రస్తులు, బిఎంఐ (బాడీ మాస్ ఇండెక్స్) 18 కన్నా తక్కువ ఉన్న వాళ్ళు, టీబి పేషెంట్‌తో క్లోజ్ కాంటాక్ట్ ఉన్న వ్యక్తులకు ముఖ్యంగా ఈ బీసీజే టేకాను వేస్తాము. ఈ బీసీజీ వ్యాక్సిన్‌ను మూడు నెలలు పాటు ప్రతి గురువారం రోజున మధురవాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న అన్ని సచివాలయం, దానికి అనుసంధానంగా ఉన్న అన్ని అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్ పరిధిలో ఉన్న అన్ని సచివాలయాల్లో ఆరోగ్య సిబ్బంది బీసీజీ వ్యాక్సిన్‌ను వేస్తారని దీన్ని అందరూ వినియోగించుకోమని డా.ప్రశాంతి చెప్పారు. ఈ కార్యక్రమంలో మధురవాడ టీబి యూనిట్ సీనియర్ టీబీ ల్యాబ్ సూపర్వైజర్ వి వీరబ్రహ్మం హాజరయ్యారు.

## సీఎం రమేష్‌ను కలిసిన మీగడ

నక్కపల్లి, మే 23, ప్రభాతవార్త



అనకాపల్లి ఎన్డీఏ కూటమి తరపున అనకాపల్లి పార్లమెంట్ బీజేపీ అభ్యర్థిగా పోటీ చేసిన సీఎం రమేష్‌ను నక్కపల్లికి చెందిన టీడీపీ నాయకులు మీగడ సత్యనారాయణమూర్తి గురువారం మర్యాదపూర్వకంగా అనకాపల్లి పార్లమెంటు కార్యాలయంలో కలిశారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం..

నక్కపల్లి, మే 23, ప్రభాతవార్త

మండలంలోని వేంపాడు సబ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం విద్యుత్ సౌకర్యానికి కొంత అసౌకర్యం కలగనున్నదని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఏఈ కృష్ణ గురువారం ప్రకటనలో తెలిపారు. డిఈ రాజశేఖర్ సూచన మేరకు వేంపాడు పరిధిలో పలు మరమ్మత్తులు కారణంగా ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు సరఫరా నిలిపివేయడం జరుగుతుందని ఇదే కాకుండా నెల్లిపూడి నందు ఫీడర్ నుంచి ఆర్డీఎస్ పనుల నిమిత్తం ఈ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని చెప్పారు. వినియోగదారులు గమనించి వేంపాడుతోపాటు మెరక గ్రామాలు అన్ని విద్యుత్ సరఫరా రెండు గంటల పాటు ఉండదని ఇది గమనించి సహకరించాలని కోరారు.

## 25న నక్కపల్లి మండల పరిషత్ సమావేశం

నక్కపల్లి, మే 23, ప్రభాతవార్త

నక్కపల్లి మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 25వ తేదీన మండల పరిషత్ సమావేశ మందిరంలో జరగనున్నదని ఎండిఓ వి.శ్రీనివాసరావు ఏవో దెందుకూరి సీతారామరాజు లు సంయుక్తంగా ఒక ప్రకటనలో గురువారం తెలిపారు. ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి మండల స్థాయిలో ఉన్న అధికారులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు, పిఏసిఎస్ అధ్యక్షులు హాజరుకావాలని ఆ ప్రకటనలో తెలిపారు.

## లింగంపేటలో దోమల నిర్మూలనకు మందు పిచికారి

గొలుగొండ, మే 23, ప్రభాతవార్త



ప్రస్తుత సీజన్లో ప్రజలు అనారోగ్యంకు గురి కాకుండా ముందుగా గ్రామాల్లో దోమల నిర్మూలనకు మందు పిచికారి చేయిస్తున్నట్లు వైద్య అధికారి డా.శ్యామ్ కుమార్ అన్నారు. లింగంపేట గ్రామంలో దోమల నిర్మూలన మందును సిబ్బందిచే చల్లించారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు దోమల వ్యాప్తి పెరిగే అవకాశం ఉందని ముందస్తు చరిగానే లార్వానుంచేందుకు మందు పిచికారి ప్రారంభించామన్నారు. అనంతరం గ్రామంలో అనారోగ్యంతో ఉన్న వారిని గుర్తించి వారి వద్దనుండి రక్తం నమూనాలను సేకరించారు. అలాగే రోగాలను గుర్తించి ప్రాథమిక వైద్యం అందించి తగిన మందులు సరఫరా చేశారు. పరిసరాలు పరిశుభ్రతతో పాటు వ్యక్తిగత పరిశుభ్రత కూడా పాటించాలని డాక్టర్ సూచించారు. ఏమాత్రం నలత చెందిన వెంటనే స్థానిక పీహెచ్సీలను సంప్రదించి తగు వైద్యం పొందాలని అన్నారు. కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.శ్యాంకుమార్, హెచ్ ఎస్ ఫకీర్ నాయుడు, ఎంపిహెచ్ఎ జయకృష్ణ, సిహెచ్ఓ ప్రియాంక, ఏఎన్ఎం ఉమాదేవి, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## ఆ వృద్ధుడుకి సహాయం అందజేసిన సుబ్బరాజు..

నక్కపల్లి, మే 23, ప్రభాతవార్త



గుర్తుతెలియని ఆ వృద్ధుడు విజయవాడ సమీపంలో హనుమాన్ జంక్షన్ వద్ద పడియున్న ఆయనను చూసి చలించిపోయిన రోడ్డు ట్రాన్స్పోర్ట్ కార్పొరేషన్ చైర్మన్ కే.సుబ్బరాజు ఆయనకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆసుపత్రిలో చేర్పించిన సంఘటన.! విజయవాడ సమీపంలో ఉన్న హనుమాన్ జంక్షన్ వద్ద రోడ్డు పక్కన పడి ఉన్న వృద్ధుడిని చూసినా ఆయన ఎవరు ఏమిటి అనేది ఆరా తీశారు. సరైన సమాచారం రాకపోవడంతో పక్షవాతం వచ్చి రోడ్డుపై పడి ఉన్నాయని ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు. ప్రస్తుతం ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో ఆ వృద్ధుడు చికిత్స పొందుతున్నాడు. ఈ వృద్ధుడు ఆచూకీ తెలిసిన వారు ఎవరైనా ఉంటే సమాచారం అందజేయాలని ప్రస్తుతం ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలోనే ఉన్నట్లు సుబ్బరాజు స్థానిక విలేకరులకు తెలిపారు.

## అక్రమ మట్టి తవ్వకాలు.. పట్టించుకోని మైనింగ్, రెవెన్యూ అధికారులు..

నక్కపల్లి, మే 23, ప్రభాతవార్త



మండలంలోని మెరక ప్రాంతాల్లో పలుచోట్ల చెరువులు ప్రభుత్వ భూములు అడ్డగా చేసుకొని అటు ఇటుకు బట్టి వ్యాపారులు, ఇటు లేఔట్ వ్యాపారులు అక్రమంగా మట్టి తవ్వకాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. ఇంత పెద్ద మొత్తంలో మట్టి తవ్వకాలు రాత్రి పగలు అని తేడా లేకుండా జరుగుతున్న ఆయా గ్రామాల్లో రెవెన్యూ అధికారులు గానీ మైనింగ్ అధికారులు కానీ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. మండలంలోని చిన్న దొడ్డుగల్లు రెవిన్యూ పరిధిలో వేంపాడు- చిన్న దొడ్డుగల్లు- కొత్తూరు సమీపంలో గురువారం ప్రత్యేకంగా జెసిబిలతో పంట కాలువ భూముల్లో నుంచి అక్రమంగా మట్టిని పెద్దఎత్తున ట్రాక్టర్లతో తరలించకపోతున్నారు. ఇంత జరుగుతున్న జరుగుతున్న అధికారులు పట్టించుకోకపోవడం దారుణమని పంట కాలువలు ఈ విధంగా త్రవ్వడం వల్ల ఇబ్బందులు ఎదురవుతాయని పలువురు వాపోయారు. ప్రధానంగా మండలంలోని గోడిచెర్ల ప్రాంతంలో కూడా ఎక్కువగా ఇటుక బట్టి వ్యాపారులు మట్టిని పెద్ద ఎత్తున తరలిస్తున్నట్లు స్థానికులు తెలిపారు. మట్టి వ్యాపారులు రాత్రులనే అడ్డంగా చేసుకొని ఈ త్రవ్వకాలను నిర్వహిస్తున్నారు. మేరక ప్రాంతంలో గుట్టుచప్పుడుగా సాగుతున్న ఈ లేఔట్ ఇటుక బట్టి ఇళ్లకు మట్టి తరలింపు విషయమై ప్రత్యేక దృష్టి పెట్టాలని పలువురు గ్రామస్తులు రైతులు కోరుతున్నారు.

## ఘనంగా రామచంద్రమ్మ సారి ఊరేగింపు

యలమంచిలి, మే 23, ప్రభాతవార్త



యలమంచిలి పట్టణంలో రామ చంద్రమ్మ సారి ఊరేగింపు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు పాల్గొని అమ్మవారికి సారి ఊరేగింపులో పాల్గొన్నారు. బైపాస్ రోడ్డు వద్ద గల అమ్మవారి ఆలయం వద్ద నుండి ధర్మవరం కాకివాని వీధి శతకం పట్టు తులసి నగర్ పాతవీధి రామచంద్రాపురం కాలనీ మీదుగా అమ్మవారి ఆలయానికి చేరుకున్నారు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున మహిళలు భక్తులు పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు సేకరించారు. రామచంద్రం అమ్మవారి పండుగ 30న నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## నేడు మంచి నీటి సరఫరాకు అంతరాయం

(విశాఖపట్నం - ప్రభాతవార్త)

గ్రేటర్ విశాఖ పరిధిలోని పలు ప్రాంతాల్లో శుక్రవారం మంచి సరఫరాకు అంతరాయం కలుగుతుందని జీవీఎంసీ మంచి నీటి సరఫరా విభాగపు కార్య నిర్వాహక ఇంజనీరు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జివియంసి. సీతమ్మధార టి.పి.టి కాలనీ వద్ద 400 ఎం.ఎం వ్యాసము గల ఎ.సి పంపింగ్ మెయిన్ పైప్ లైను మరమత్తులకు గురి కావడంతో సదరు మరమత్తులను గురువారం చేపట్టడం జరుగుతుందన్నారు. కావున 14వ వార్డులోని సీతమ్మధార నార్త్ ఎక్స్టెన్షన్ లేఅవుట్, రాధాకృష్ణ లేఅవుట్ 16వ వార్డులోని కే.ఆర్.ఆమ్ కాలనీ, భాను నగర్.. 24వ వార్డులోని టి.పి.టి కాలనీ, పి అండ్ టి కాలనీ తదితర ప్రాంతాల్లో మంచి నేటి సరఫరాను నిలిపి వేస్తున్నట్టు తెలిపారు. ప్రజల త్రాగునీటికి అసౌకర్యము కలగకుండా ప్రత్యామ్నాయంగా జీవీఎంసీ నీటి సరఫరా విభాగం టాంకర్లు ద్వారా మంచినీటిని సంబంధిత ప్రాంతాలకు సరఫరా చేయునని తెలిపారు.

## ఘనంగా రెవరెన్ డా.పాల్ రాజు వర్ధంతి వేడుకలు

### నివాళులు అర్పించిన కళాశాల చైర్మన్, కళాశాల సెక్రటరీ కళాశాల బృందం

ఎటపాక, మే 23, ప్రభాతవార్త



మండలంలో లక్ష్మి దేవీపేటలో పాల్ రాజు ఇంజినీరింగ్ కళాశాల వ్యవస్థాపక అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే, రెవరెన్ డా.పాల్‌రాజు 13వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కళాశాల చైర్మన్ వరలక్ష్మి, కళాశాల సెక్రటరీ జకరయ్య, కళాశాల ట్రెజరర్ విక్టోరియా, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ హతీరామ్ ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎటపాక గ్రామంలో డా.పాల్ రాజు ఇంజినీరింగ్ కళాశాలలో కళాశాల చైర్మన్, సెక్రటరీ జకరయ్య ఆధ్వర్యంలో ఇంజినీరింగ్ కళాశాలలో గల రెవ రెండ్ డా.పాల్ రాజు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ వరలక్ష్మి, కళాశాల సెక్రటర్ జకరయ్య మాట్లాడుతూ భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనలకు, గిరిజనేతరలకు విద్యను అందించిన ఘనత ఒక్క డా.పాల్ రాజుకే సాధ్యమైందన్నారు. అలానే గుడ్ సేమరిటన్ ఏవంజిలికల్ లూథరన్ చర్చ్, బ్రిలియంట్ ఎడ్యూకేషనల్ సొసైటీ, అలీనా ఏడ్యూ కేషనల్ సోసైటీ ఇంకా మరెన్నో సంస్థలు స్థాపించిన ఘనత ఒక్క డా. పాల్ రాజు కే దక్కుతుందనీ కొనియాడారు.ఈ కార్యక్రమంలో బోర్డు మెంబెర్ కరాస్పాండెంట్ జకరయ్య, కళాశాల చైర్మన్ వరలక్ష్మి, వైస్ చైర్మన్ శ్యామల, ప్రిన్సిపాల్, కళాశాల సిబ్బంది, జీటీఆర్, కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా, పారదర్శకంగా ఓట్ల లెక్కింపు

### ఓట్ల లెక్కింపు ప్రక్రియ వీడియో, సిసి కెమేరాల కనుసన్నల్లో : జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయ సునీత

పాడేరు, మే23, ప్రభాతవార్త



వచ్చే నెల 4న జరగనున్న ఓట్ల లెక్కింపును అత్యంత ఖచ్చితత్వంతో, పారదర్శకంగా లెక్కించాలని, జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎం. విజయ సునీత స్పష్టం చేశారు. కలక్టరేట్ విసి సమావేశ మందిరంలో గురువారం ఆర్ఓలు, ఎఆర్ఓలతో నిర్వహించిన సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయ సునీత మాట్లాడుతూ ఓట్ల లెక్కింపుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు ముందుగానే సిద్ధం చేసుకోవాలని సూచించారు. స్ట్రాంగ్ రూమ్ నుండి ఆయా టేబుల్స్ కు కేటాయించిన ఇవిఎంలను కౌంటింగ్ హాలుకు చేరవేయడం దగ్గర నుండి ప్రతి అంశమూ వీడియో చేయాలని ఆమె ఆదేశించారు. ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారమే ప్రతి ఒక్కరూ ప్రవర్తిన్చాలన్నారు. కౌంటింగ్ హాల్‌లో 14 టేబుల్స్ ఎదురెదురుగా ఏర్పాటు చేయాలని, ఒక్కో టేబుల్‌కు ఒక కౌంటింగ్ సహాయకులు, ఒక పర్యవేక్షకులు, ఒక మైక్రో అబ్జర్వర్ ఉంటారని, ప్రతి రౌండ్ పూర్తైన వెంటనే ఎదురుగా ఉన్న అబ్జర్వర్, ఆర్ఓ దగ్గర ఉన్న బోర్డులో ప్రకటించాలని, అదే విధంగా అనౌన్స్ చేయాలని సూచించారు. ముందుగా ఇటిపిబి, పోస్టల్ బ్యాలేట్లు లెక్కింపు ప్రారంభించాలని, అర్ధ గంట తరువాత ఇవిఎంల లెక్కింపు ప్రారంభమవుతుందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ల చెల్లుబాటును సక్రమంగా గుర్తించాలని, ముందుగా ఫారం బి కవర్ ఓపెన్ చేసి డిక్లరేషన్ ఉన్నది, లేనిది చూసి మాత్రమె పోస్టల్ బ్యాలెట్ ఉన్న చైనా కవర్‌ను చెల్లుబాటు అయ్యేదిగా గుర్తించి వేరు చేయాలని, అదేవిధంగా చెల్లుబాటు పోస్టల్ బ్యాలెట్ ఉన్న చిన్న కవర్ వేరు చేయాలని, సూచించారు. అప్పుడు మాత్రమే చెల్లుబాటు అయ్యే కవర్లలోని పోస్టల్ బ్యాలెట్లు పరిశీలించి లెక్కిన్చాలన్నారు. అనంతరం ఇవిఎంలలో ఓట్లను లెక్కించాలన్నారు. ఈ ప్రక్రియ అంతా ఒక క్లోజ్డ్ మెస్‌లో జరుగుతుందని, కౌంటింగ్ ఏజంట్లు మెస్ బయట నుండే పర్యవేక్షించాలని సూచించారు. అదేవిధంగా ఏ టేబుల్‌కు కేటాయించ బడిన ఏజంట్ ఆ టేబుల్ వద్ద మాత్రమె ఉండాలని, ఇంకో టేబుల్ వద్దకు వెళ్ళడం నిషేధం అన్నారు. ఉదయం ఐదు గంటలకే రేండమైజేషన్, టేబుల్ కేటాయింపు జరగాలని, కౌంటింగ్ కేంద్రానికి 100 మీటర్ల ఫరిధిలో బారికేడ్స్ ఏర్పాటు చేసి అధీకృత పాస్లు ఉన్న వారినే కౌంటింగ్ హాలుకు బారికేడ్ల ద్వారా పంపటం జరుగుతుందని, మూడంచెల బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని, మొబైల్స్, ఇతర గాడ్జెట్లు అనుమితించేది లేదని స్పష్టం చేశారు. కౌంటింగ్ ఏజంట్లకు అవసరమైన స్టేషనరీని ఎన్నికల సిబ్బందే అందిస్తారని తెలిపారు. మీడియా వారు కూడా తప్పనిసరిగా ఎన్నికల కమిషన్ అందజేసిన పాసులు కలిగి ఉండాలని, వారు వీడియో లేదా ఫోటోలను దూరం నుంచే తీసుకోవాలని, కౌంటింగ్ సిబ్బందిని తీయరాదని సూచించారు. వర్చువల్ విధానంలో జరిగిన ఈ సమావేశంలో పాడేరు, అరకు వ్యాలీ నియోజక వర్గాల రిటర్నింగ్ అధికారులైన జేసి భావన వశిష్ట్, ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి.అభిషేక్, ఆయా నియోజక వర్గాల సహాయ రిటర్నింగ్ అధికారులు, డిఆర్ఓ బి.పద్మావతి పాల్గొనగా రంపచోడవరం నుండి రిటర్నింగ్ అధికారి సబ్ కలెక్టర్ ఎస్.ప్రశాంత్ కుమార్, సహాయ రిటర్నింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య సమరయోధుల పుస్తకాలు చదివిన విద్యార్థులు



రామభద్రపురం, మే 23, ప్రభాతవార్త

మండలంలోని గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరంలో భాగంగా పుస్తక పఠన కార్యక్రమం నిర్వహించి విద్యార్థినీ విద్యా ర్థులు మహాత్మాగాంధీ, జవహర్‌లాల్ నెహ్రూ, సుభాష్ చంద్రబోస్, అల్లూరి సీతా రామరాజు వంటి స్వాతంత్ర్య సమరయో ధుల పుస్తకాలను బుధవారం గ్రంథాలయ నిర్వహణ అధికారిరి బి.సత్యవాణి చదివించారు. విద్యార్థులందరూ వారి బాటలో నడవాలని ఈ వేసవి శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం మానసిక ఉల్లాసానికి క్యారమ్స్, చెస్, లూడో ఆటలను ఆడారన్నారు. ఈ కార్యక్రమంలో 20 మంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో శ్రీ కామాక్షి అమ్మవారికి కుంకుమ పూజలు

సాలూరు, మే 23, ప్రభాతవార్త



సాలూరు పట్టణంలో ఉన్న శ్రీ కామాక్షి అమ్మవారి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలను ప్రధాన అర్చకులు, దేవి ఉపాశకులు ఎం.సత్యనారాయణ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా గురువారం తెల్లవారుజామున కామాక్షి అమ్మవారికి 108 చీరలతో అమ్మవారి సేవకులు అలంకరించగా అర్చకులు విశేష పూజలు నిర్వహించగా భక్తులు దర్శించుకున్నారు. అనంతరం మహిళలు కామాక్షి అమ్మవారికి ఎంతో భక్తి శ్రద్దలతో కుంకుమ పూజ చేసి అమ్మవారి కృపా కటాక్షం పొందారు. శుక్రవారం బ్రహ్మోత్సవాల భాగంగా శ్రీ కామాక్షి అమ్మవారి కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నామని అలాగే ఈ నెల 28వ తేదీ వేలాది భక్తులకు అమ్మవారి అన్న ప్రసాద వితరణ జరుగుతోందని ఆలయ నిర్వాహకులు తెలియజేశారు.

## విత్తనాలు కొనుగోలు చేసినపుడు రశీదు తప్పనిసరి

పాచిపెంట, మే 23, ప్రభాతవార్త



వచ్చే ఖరీఫ్ సీజన్లో రైతులు పతి విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు ఆయా దుకాణాల్లో తప్పనిసరిగా పత్తి విత్తనాలు రశీదు తప్పనిసరిగా తీసుకోవాలని మండల వ్యవసాయాధికారి కొల్లి తిరుపతి రావు రైతులకు సూచించారు. రాబోయే ఖరీఫ్ సీజన్లో పత్తి సాగులో దృష్టిలో పెట్టుకుని పత్తి సాగుపై తగు సలహాలు సూచనలు రైతులకు అందించాలని బుధవారం నుంచి శనివారం వరకు నాలుగు రోజులపాటు గ్రామాలలో నిషేదిత పత్తి విత్తనాల సామాచారాన్ని రైతులకు తెలియజేయాలని వ్యవసాయ అధికారి అన్నారు. రాయి గుడ్డి వలస పరిధిలోని బీమందొర వలస గ్రామంలో రైతుల సమావేశంలో మాట్లాడుతూ నిషేధిత పత్తి విత్తనాలు విక్రయించిన సాగు చేసిన చట్టపరంగా తీవ్రమైన చర్యలు ఉంటాయని. కాబట్టి రైతులు విత్తనాలు కొనేటప్పుడు బిల్లును తప్పనిసరిగా తీసుకోవాలని తెలిపారు. కాబట్టి గిరిజన రైతులందరూ చిరుధాన్యాల సాగు విస్తీర్ణాన్ని పెంచాలని అలాగే పత్తి, మొక్కజొన్న పంటలలో అంతర పంటలు సాగు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహయకులు సాయి,గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## సుంకిలో ఏనుగుల సంచారం

గరుగుబిల్లి, మే 23, ప్రభాతవార్త



గరుగుబిల్లి మండలం సంకి గ్రామ పరిసరాల్లో ఏనుగులు సంచరిస్తున్నాయి. సుంకి పరిసరాల్లో సంచరిస్తున్న ఏనుగులు మరుపెంట గ్రామంలో వరి నూర్పుడు యంత్రాన్ని ఏనుగుల ధ్వంసం చేయడంతో తీవ్రనష్టాలకు గురయ్యామని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా సుంకి గ్రామ పరిసరాల్లో మీ పంట పొలాల్లో ఏనగులు సంచరిస్తుండటంతో పంట పొలాలకు వెళ్ళేందుకు రైతులు భయాందోళనలు వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ఏనుగులు ప్రధాని రహదారిపై తిష్ట వేయడంతో దాదాపు ఆరగంటసేపు ఇరువైపులా వాహనాలు నిలిచిపోయాయి. ప్రధాన రహదారులపై ఏనుగులు సంచరిస్తుండటతో బిక్కుబిమక్కుమంటూ వాహన చోదకులు ప్రయాణం చేస్తున్నారు. అదేవిధంగా పార్వతీపురం, గరుగుబిల్లి ప్రధాన రహదారి పరిధిలోని గొట్టివలస రహదారిపై ఏనుగులు సంచరిండంతో వాహణ చోదకులు భయాందోన చెందుతున్నారు. తక్షణమే ఈ ప్రాంతం నుంచి ఏనుగులను తరలించేందు అధికారులు తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు.

## నాడు-నేడు పనులు వేగవంతం చేయండి..



గరుగుబిల్లి, మే 23, ప్రభాతవార్త

మండలంలో రెండో విడతతో ప్రభుత్వ పాఠశాలలో మంజూరైన నాడు-నేడు పనులను వేగవంతం చేయాలని ఎంఈఓ ఎం.నాగభూషణరావు సూచించారు. మరుపెంట పంచాయతీ గొల్లవాని వలసలో పాఠశాల పనులను ఆయన గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదటి విడతలో 28 పాఠశాల అభివృద్ధి పనులు దాదాపుగా పూర్తి కావాల్సి వచ్చిందన్నారు. రెండో విడతలో 34 పాఠశాలలకు అభివృద్ధి నిధులు మంజూరు కాగా అందులో అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. పూర్తిస్థాయిలో అభివృద్ధి పనులు జూన్ 1వ తేదీకి పూర్తి చేయాల్సి ఉందన్నారు. సంబంధిత పాఠశాలల ఉపాధ్యాయులు పనులు నిర్వహణపై అలసత్వం వహించకుండా నిర్దేశించిన సమయానికి పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. పనులలో నాణ్యత లోపాలు పూర్తయినట్లయితే చర్యలు తప్పని హెచ్చరించారు. పాఠశాలల పున: ప్రారంభం సమయానికి పూర్తి చేసేందుకు ప్రత్యేక చర్యలు చేపడతామన్నారు. ఈ పరిశ్రమలో ఇంజనీరింగ్ అసిస్టెంట్ బొంగు వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తే చర్యలు తప్పవు

మక్కువ, మే 23, ప్రభాతవార్త



మండలంలోని దేవర సిర్లం ఇసుక రీచ్‌ను మండల తహశీల్దార్ ఎం.ఆనంద్‌కమార్, ఎస్.ఐ నరసింహమూర్తి పరిశీలించారు. ఏ విధమైన అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణా జరిగిన చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కె.స్వాతి, పంచాయతీ సెక్రటరీ దుర్గాప్రసాద్, స్థానిక విఆర్ఒ పాల్గొన్నారు.

## గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

లక్కవరపుకోట, మే 23, ప్రభాతవార్త



మండల కేంద్రంలో గల ప్రభుత్వ శాఖ గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రంథాలయ అధికారిణి మేరీ నిర్మల అన్నారు. బుధవారం జరిగిన వేసవి శిక్షణా శిబిరం ఆమె ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు నీతి కథలు నేర్చుకోవడంతో పాటు వివిధ గేమ్స్ పేపర్ క్రాఫ్ట్స్ నేర్చుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎల్.కోట గ్రంథాలయంలో అన్ని తరగతులు పాలకులకు విద్యార్థులకు ఉపయోగకరమైన పుస్తకాలు అందుబాటులో ఉన్నాయని అలాగే ఉద్యోగాల కోసం ప్రిపేర్ అయ్యేవారికి కావాల్సిన పుస్తకాలతో పాటు రీడింగ్ రూమ్ అందుబాటులో ఉంచామని ఆమె అన్నారు. ఇంటర్‌నెట్ కూడా అందుబాటులో ఉందన్నారు. గ్రంథాలయానికి వచ్చి సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## ప్రధాన రహదారిపై మురుగునీరు

మెంటాడ, మే 23, ప్రభాతవార్త



మండలంలోని జగన్నాథపురం పంచాయతీలో గుడిసి పోలమ్మ ఇంటి దగ్గర నుంచి కలగర్ల జానకి ఇంటి వరకు బంకపల్లి జయరాజు ఇంటి దగ్గర నుంచి రామ మందిరం వరకు కాలువ లేక పోవడం వల్ల మరుగునీరు రహదారిపైకి వస్తోంది. వాహన చోదకులకు, పాదచారులకు దుర్వాసనతో ముక్కులు మూసుకుంటూ రెండు సెకెన్లలో వెళ్ళిపోతారు. మరి అక్కడే ఉంటున్న నివాసితులకు దోమలు, ఈగలు చేరి ప్రజలకు అనారోగ్యం కలిగిస్తుందని అక్కడ నివాసితులు అంటున్నారు. సంబందిత అధికారులు దీనిపై స్పందించి కాలువ నిర్మాణానికి సహకారం చేస్తారని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## ఇసుక తవ్వడానికి ఎక్కడ అనుమతి లేవు



బొబ్బిలి, మే 23, ప్రభాతవార్త

ఇసుక తవ్వకాలకు ఎక్కడ అనుమతులు లేవని మండలరెవిన్యూ ఇనెస్పెక్టర్ కళ్యాణి చక్రవర్తి హెచ్చరించారు. గురువారం జిల్లా అధికార్లు ఆదేశాల మేరకు అలజంగి సచివాలయ భవనంలో ట్రాక్టర్ ఓనర్స్‌తో సమావేశం ఏర్పాటు చేయాలి డ్రైవర్సుతో సమావేశం ఏర్పాటు చేసారు.ఇసుక తవ్వకాలుపై ఎటువంటి అనుమతులులేవని ఎవరైనా ఇసుక అక్రమ రవాణా చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎసిబి ఎస్సై తిరుమలరావు,గ్రామ రెవిన్యూ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## రక్తహీనతను అరికట్టాలి

బలిజిపేట, మే 23, ప్రభాతవార్త



ప్రిజం పది కార్యక్రమంలో భాగంగా జిల్లాలో గల మాతృ శిశు మరణాల రేటు పది శాతం లోపు ఉండేటట్లు చూడాలని, మాతృ శిశు మరణాలు రేటకు ప్రధాన కారణమైనటువంటి రక్తహీతను ముందుగా గుర్తించి తగు చర్యలు తీసుకోవాలని మండల పరిషత్ అదికారి ఎస్.రమేష్‌నాయుడు సూచించారు. గురువారం మెడికల్ ఆఫీసర్స్, సీడీపీఓ, ఎ.ఎన్.ఎంలు సచివాలయ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. అధికారులు తమకు కేటాయించిన వారిని వారంలో మూడుసార్లు తప్పక సందర్శించి వారి నివేదికలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్ చేయాలని సూచించారు. ఈ సమావేశంలో డాక్టర్ శివగాయత్రి, డాక్టర్ కిరణ్మయి, పి.ఒ సురేఖ తదితరులు పాల్గొన్నారు.



## చీపురుపల్లి నాయకులతో బొత్స ఆత్మీయ కలయిక

గరివిడి, మే 23, ప్రభాతవార్త

చీపురుపల్లి నియోజవర్గ నాయకులు, కార్యకర్తలతో మంత్రి బొత్స సత్యనారాయణ గురువారం సాయంత్రం కలిసి పలు అంశాలపై చర్చించారు. రాష్ట్రంలో వైకాపా అధికారంలోకి వస్తుందని ఆయన తెలిపారు. కౌంటింగ్ ఏజెంట్లుకి సంబందించి ఆయన పలు సూచనలు చేశారు. ఏజెంట్లు జాబితా వివరాలు ఆయనకు స్థానిక నేతలు తెలిపారు. చీపురుపల్లి నియోజకవర్గానికి చెందిన నాయకులు పాల్గొన్నారు. కాగా మంత్రి బొత్స సత్యనారాయణ ఈ నెల 25న స్వీట్జర్లాండ్ వెళ్ళి తిరిగి ఈ నెల 30న రాష్ట్రానికి రానున్నారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

బొబ్బిలి, మే 23, ప్రభాతవార్త

మండలంలోని కలవరాయి, జగన్నాథపురం సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ అంతరాయం కలుగుతుంది ట్రాన్స్‌కో ఏఈ డి.ఫణికుమార్ తెలిపారు. ఆ పరిధిలో చెట్లు కొమ్మలు తొలగించడం జరుగుతుందని అందువల్ల శుక్రవారం ఉదయం 9.గంటల నుంచి 2 గంటల వరకు విద్యుత్‌కు అంతరాయం ఉంటుందని ఆయన అన్నారు. ఈ అంతరాయానికి విద్యుత్ సిబ్బందితో సహకరించాలని సబ్‌స్టేషన్ పరిధిలో ఉన్న ప్రజలను ఆయన కోరారు.

## వివాహిత ఆత్మహత్యాయత్నం

మక్కువ, మే 23, ప్రభాతవార్త



మండల కేంద్రంలో ఎస్సీ కాలనీకి చెందిన తుట్ల మాధురి ఒంటిపై కిరోసిన్ పోసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ఎస్.ఐ నరసింహమూర్తి తెలిపారు. మాధురి భర్త కృష్ణ రోజు తాగి వస్తూ గొడవలు పడుతున్న కారణంగా మాధురి తనకు తానుగా ఆత్మ హత్యాయత్నానికి పాల్పడినట్లు ఎస్.ఐ తెలిపారు. ఆమె విశాఖపట్నం కెజిహెచ్‌లో చికిత్స పొందుతున్నట్లు ఆయన తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్.ఐ తెలిపారు.

## గ్రామాల్లో అవగాహన సదస్సులు : సిఐ

బలిజిపేట, మే 23, ప్రభాతవార్త

మండలంలో వివిధ గ్రామాల్లో సి.ఐ రవికుమార్, ఎస్.ఐ పాపారావులు అవగాహన సదస్సులు నిర్వహించారు. జరగబోవు కౌంటింగ్ తగు జాగ్రత్తలు గ్రామాల్లో తీసుకోవాలని సూచించారు. ఎవరైనా సరే ముందుగుండుసామాన్లు, ర్యాలీలు గుంపులు సమూహం సౌండ్ బాక్సలు పెట్టడానికి అనుమతి లేదని స్పష్టం చేశారు. జూన్ 6వ తేదీ వరకు కోడ్ అమల్లో ఉంది కాబట్టి ప్రజలందరూ జాగ్రత్తలు పాటించాలని వారు కోరారు.

## బీసీజీ వ్యాక్సిన్ అమలుపై విస్తృత ప్రచారం చేయాలి



గుర్ల, మే 23, ప్రభాతవార్త

బీసీజీ వ్యాక్సిన్ అమలుపై విస్తృతం చేయాలని వైద్య ఆరోగ్యశాఖ జేడి డాక్టర్ నర్సింగరావు అన్నారు. గురువారం గుర్ల, కోటగండ్రేడు వెల్నెస్ కేంద్రాలను తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ క్షయ నిర్మూలన లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను ఆరోగ్య సిబ్బంది బాగస్వాములు కావాలని కోరారు. ఈ వ్యాన్సిన్ విధానం గ్రామాల్లో అవగాహన పరచాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య అధికారులు తప్పనిసరిగా పర్యవేక్షణ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిఐఒ అచ్యుతకుమార్, అడిషనల్ డిఎండ్‌హెచ్ఒ రాణి పాల్గొన్నారు.

ఘనంగా జరిగిన 2568వ బుద్ధ జయంతి, వైశాఖ పౌర్ణమి వేడుకలు

## ఘనంగా జరిగిన 2568వ బుద్ధ జయంతి, వైశాఖ పౌర్ణమి వేడుకలు



శ్రీకాకుళం, మే 23, ప్రభాతవార్త

2568వ బుద్ధ జయంతి మరియు వైశాఖ పౌర్ణమి వేడుకలకు బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా (బిఎస్ఐ) శ్రీకాకుళం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విజ్ఞాన మందిర్ ఇలిసిపురంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బుద్ధిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు బోయిడి మురళీకృష్ణ మాట్లాడుతూ ప్రజ్ఞ, శీల, కరుణ అష్టాంగ మార్గాన్ని ప్రభోదించే మహాత్ముడు బుద్ధుడు అని ఆయన మార్గం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ ప్రజల్లో విస్తృతంగా తీసుకుని వెళ్లి బౌద్ధమత వ్యాప్తికి కృషి చేశారని కొనియాడారు. కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మైనార్టీ మత, కులస్తులపైన దాడులు రోజురోజుకీ పెరుగుతున్నాయి. సమానత్వం, రాజ్యాంగం హక్కులను కాలరాసే పరిస్థితి దాపురించిందని మండిపడ్డారు. ఈ కార్యక్రమానికి బిఎస్ఐ జిల్లా అధ్యక్షులు కృష్ణారావు అధ్యక్షత వహించారు. బెందాళం కృష్ణారావు, డాక్టర్ రామారావు, కంఠ వేణు, లాస సోమేశ్వరరావు, చల్ల రామారావు, వాడాన కృష్ణారావు, చల్లా రామారావు, బొత్స బుద్ధుడు, రామప్పడు, భూపతి, బిఎస్ఐ మీడియా కన్వీనర్లు వై.చలపతి మరియు దండాసి రాంబాబు (జాన్) తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ఆసరా నిధుల జమ.. ఆనందంలో అతివలు



ఆముదాలవలస, మే 23, ప్రభాతవార్త

ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇచ్చిన మాటకు కట్టుబడి అమలు పర్చిన వైఎస్సార్ ఆసరా పథకం ద్వారా అర్హుల అందరి ఖాతాలకు నాల్గవ విడత నిధులు జమ కావడంతో గ్రామీణ ప్రాంతంలో అతివలు ఆనందోత్సవాల్లో ఉన్నారు. ఆముదాలవలస మండలంలో 934 సంఘాలలో 9354 మంది సభ్యులకు నాలుగు విడతలలో 26 కోట్ల 72 లక్షల రూపాయలు నిధులు అర్హత గల సంఘాల ఖాతాలకు జమ అయ్యాయి. గురువారం వంజంగి గ్రామ సంఘంలో మహిళలు సమావేశం జరిపించుకుని తమ సంఘాలకు జమైన నిధులను వ్యక్తిగత ఖాతాలకు సంఘం తీర్మానం ద్వారా బదిలీ చేయించుకుని సభ్యులకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సంఘం ప్రతినిధులతో పాటు వి.ఓ.ఏ శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.



## పట్టణంలో కార్డన్ సెర్చ్

ఆముదాలవలస, మే 23, ప్రభాతవార్త

సార్వత్రిక ఎన్నికల పోలింగ్ ముగిసిన తర్వాత అల్లర్లు జరిగే అనుమా నిత ప్రాంతాల్లో గురువారం పోలీసులు కార్డన్ సెర్చ్ నిర్వహించారు. 144వ సెక్షన్ అమలులో ఉన్నందున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పట్టణంలో ముమ్మర తనిఖీలు చేస్తున్నారు. అందులో భాగంగా స్థానిక ఐజే నాయుడు కాలనీలో ఎస్సై వెంకటేష్ ఆధ్వర్యంలో తనిఖీలు నిర్వహించి ఎటువంటి పత్రాలు లేని వాహనాలను సీజ్ చేశారు. ఎస్సైతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.

పార్వతీపురం మన్యం
విజయనగరం
వార్త
25 Glorious years

## ఆకట్టుకున్న అన్నమయ్య సంకీర్తనావళి



ఇచ్ఛాపురం, మే 23, ప్రభాతవార్త

స్థానిక కళాకారులు కాతిల రుక్మిణిరెడ్డి మరియు పటాన రాహిత్యరెడ్డిలు శ్రీకాకుళం పట్టణం కేంద్ర గ్రంథాలయంలో తరిణి కృష్ణ స్మారక ధార్మిక సేవ ట్రస్ట్ మరియు శృతిలయ సంగీత శిక్షణాలయంలో తొలి వాగ్గేయకారుడు, పదకవిత పితామహుడు తాళ్లపాక అన్నమాచార్య 616వ జయంతి ఉత్సవాలు సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నమయ్య సంకీర్తన ఇష్టాగోష్టి కార్యక్రమంలో భాగంగా ఇచ్ఛాపురం బాలికలు అన్నమయ్య సంకీర్తనలు అందరినీ ఆకట్టుకున్నాయి. సహకార వాయిద్యాలుగా వయోలిన్‌పై తిప్పన ధనుంజయరెడ్డి, మృదంగంపై వినోద్‌కుమార్, తబలాపై దున్న నారాయణ సహకరించారు. అనంతరం కళాకారులను అతిథులు జ్ఞాపికలతో సత్కారం చేశారు.

## శిక్షణతో నైపుణ్యం పెంపొందించుకోవాలి

ఇచ్ఛాపురం, మే 23, ప్రభాతవార్త



శిక్షణతో నైపుణ్యం పెంపొందించుకోవాలని జెసిఐ నేషనల్ ట్రైనర్ రజిత పూసర్ల అన్నారు. స్థానిక వి.కె.పేటలో ఇంటర్, డిగ్రీ విద్యార్థులకి నేషనల్ ట్రైనర్ డే సందర్భంగా శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వెచ్చా రాము, షన్ముఖరావు, స్వరూప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చేసిన సేవలే గుర్తింపునిస్తాయి

### పోస్టల్ డివిజనల్ సెక్రటరీ రణస్థలం శ్రీనివాసరావు

వీరఘట్టం, మే 23, ప్రభాతవార్త



ఉద్యోగి విధి నిర్వహణలో చేసిన సేవలే గుర్తింపునిస్తాయని, ఈ గుర్తింపు ప్రతి ఉద్యోగికి ఎంతో ఆనందం అని పోస్టల్ బి.పి.ఈ.ఏ గ్రూప్ సి పార్వతీపురం డిడిజన్ సెక్రటరీ, నీలానగరం ఎస్.పి.ఎం రణస్థలం శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని తలవరం బి.ఓలో ఏబిపిఎంగా విధులు నిర్వహిస్తూ పదవీ విరమణ చేసిన కాళహస్తి జగన్మోహనరావును గురువారం నీలానగరం ఎస్ఓలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వ శాఖల్లో పని చేసిన వారికి పదవీ విరమణలు, బదిలీలు తప్పవని, ఈ విషయంలో అందరూ ఉద్యోగులు ఆనందంతో స్వీకరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కొందరు వక్తలు మాట్లాడుతూ పోస్టల్ డివిజన్ సెక్రటరీగా శ్రీనివాసరావు చేస్తున్న సేవలు అమోఘమని వారన్నారు. పోస్టల్ ఉద్యోగుల బాగోగుల కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని, ముఖ్యంగా జిడిఎస్ ఉద్యోగులకు నేనున్నానంటూ వారికి అండదండలుగా నిలబడి వారి బాగోగుల కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని వారు కొనియాడారు. ఒకప్పుడు పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు శాఖపరంగా ఏ విధమైన ఆదరణ ఉండేది కాదని, అయితే శ్రీనివాసరావు యూనియన్‌లో బాధ్యతలు తీసుకున్నప్పటి నుంచి ఉద్యోగులను ఎంతో గౌరవిస్తూ బాధ్యతగా చూస్తున్నారన్నారు. ఇటు సంఘానికి, అటు ఉద్యోగులకు వారధిగా ఉండి ఎంతో అండగా ఉంటున్నారని వారు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పదవి విరమణ చేసిన జగన్మోహనరావును దుశ్శాలువలతో సత్కరించి, మెమోంటోను అందజేశారు. తనకు జరిగిన సన్మానానికి సన్మాన గ్రహీత ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిడిఏ విభాగం బొబ్బిలి బ్రాంచ్ సెక్రటరీ బి.ప్రవీణ్, జి.మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జీఎంఆర్ రక్ష సెక్యూరిటీ ఆధ్వర్యంలో సెక్యూరిటీ గార్డు ఎంపికలు

రాజాం, మే 23, ప్రభాతవార్త



రాజాం జిఎంఆర్ రక్ష సెక్యూరిటీ సంస్థలో సుమారుగా 100 సెక్యూరిటీ గార్డులకు గాను ఎంపికలు జరుగుతాయని రక్షా సెక్యూరిటీ మేనేజర్ ప్రకటన విడుదల చేశారు. ఈ ఎంపికలో పాల్గొనే యువతీ యువకులు కనీసం 10వ తరగతి పాస్ కలిగి ఎత్తు 166 సెంటీమీటర్లు ఉండి 35 సంవత్సరాల లోపు వయస్సు కలిగి ఉండాలని తెలిపారు. పై అర్హత కలిగిన యువతి, యువకులు స్థానిక జిఎంఆర్ ఐటి ప్రాంగణంలో ప్లస్ బ్లాక్ నెంబర్ 04, సెమినార్ హాల్‌లో జరుగు ఎంపికలకు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లుతో శనివారం 10 గంటలకు హాజరు కావాలని తెలిపారు. ఇతర వివరాలకు 9573043507 ఫోన్ నెంబర్‌కు సంప్రదించాలని తెలిపారు.


बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda
బ్యాంక్ ఆఫ్ బరోడా
మహారాణిపేట బ్రాంచ్, డోర్ నెం.13-26-2,
అపరూప ఆర్కేడ్, మహారాణిపేట, విశాఖపట్నం, ఆం.ప్ర-530020.
ఫోన్ : 0891-27406218. ఇ-మెయిల్ : VJVISH@bankofbaroda.com

(APPENDIX-IV) స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8(1) ప్రకారం

ఇందుమూలముగా, బ్యాంక్ ఆఫ్ బరోడా, మహారాణిపేట బ్రాంచ్ అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ & ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002లోని రూల్ 9తో చదివే సదరు సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ నోటీసులో పేర్కొన్న బకాయి మొత్తం **క్యాష్ క్రెడిట్ సౌకర్యం కొరకు తేది.10.02.2024 నాటికి రూ.19,78,138/- (అక్షరాల పంతొమ్మిది లక్షల డెబ్బై ఎనిమిది వేల నూట ముప్పై ఎనిమిది రూపాయలు మాత్రమే) ప్లస్ వసూలుకాని వడ్డీ రూ.20,017/- ప్లస్ వర్తించని వడ్డీ రూ.39,727.89 పై ప్లస్ తేది.11.02.2024 నుండి వర్తించని వడ్డీ ప్లస్ చట్టరీత్యా మరియు ఇతర ఛార్జీలతో కలిపి మరియు టెర్మ్ లోన్ సౌకర్యం కొరకు తేది.10.02.2024 నాటికి రూ.47,20,214.08 పై (అక్షరాల నలభై ఏడు లక్షల ఇరవై వేల రెండు వందల పద్నాలుగు రూపాయల ఎనిమిది పైసలు మాత్రమే) ప్లస్ వసూలుకాని వడ్డీ రూ.79,489.73 పై ప్లస్ వర్తించని వడ్డీ రూ.62,897.81 పై ప్లస్ తేది.11.02.2024 నుండి వర్తించని వడ్డీ ప్లస్ చట్టరీత్యా మరియు ఇతర ఛార్జీలతో కలిపి** నోటీసు తేది నుండి 60 రోజులలోగా తిరిగి చెల్లించవలసినదిగా ఋణగ్రహీత : **మెస్సర్స్ పూజిత పవర్‌లూమ్ ఇండస్ట్రీ, ప్రాతినిధ్యం వహిస్తున్నవారు శ్రీమతి తురుబిల్లి దేవుడమ్మ (ప్రొప్రయిటర్), భర్త. తురుబిల్లి నరసింగ రావు,** సర్వే నెం. 95-3-4, కంటకపల్లి గ్రామం, కొత్తవలస మండలం, విజయనగరం-535183. హామీదారులు : **1) శ్రీ తురుబిల్లి నరసింగ రావు, తండ్రి. తురుబిల్లి రాము నాయుడు,** డి.నెం.1-88, కంటకపల్లి, కొత్తవలస, విశాఖపట్నం-535240. **2) ప్రాతినిధ్యం వహిస్తున్న చట్టరీత్యా వారసులు శ్రీ (లేటు) తురుబిల్లి వెంకట రమణ : ఎ) శ్రీమతి తురుబిల్లి రమణమ్మ, భర్త. (లేటు) తురుబిల్లి వెంకట రమణ,** ఇంటి నెం.1-212-4/3, హస్మి నగర్, అలివేలుమంగమ్మ గుడి దగ్గర, పెందుర్తి, విశాఖపట్నం-530051. **బి) శ్రీ తురుబిల్లి ఉదయ భాను, తండ్రి. (లేటు) తురుబిల్లి వెంకట రమణ,** ఇంటి నెం. 1-212-4/3, హస్మి నగర్, అలివేలుమంగమ్మ గుడి దగ్గర, పెందుర్తి, విశాఖపట్నం-530051 వార్లను కోరుతూ **తేది.17.02.2024 న డిమాండ్ నోటీసు** జారీచేసినారు.

ఋణగ్రహీత, హామీదారు, తనఖాదారు సదరు ఋణాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున ఋణగ్రహీత, హామీదారు, తనఖాదారు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా సదరు చట్టము నందలి సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్సు 2002, రూల్ 9తో చదివే సదరు సెక్షన్ 13(4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ ఈ దిగువ సంతకందారు బ్యాంకునకు తనఖా ఉంచిన దిగువ వివరించిన ఆస్తిని **తేది.22.05.2024 న స్వాధీనం** చేసుకున్నారు.

ముఖ్యంగా ఋణగ్రహీత, హామీదారు, తనఖాదారులకు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలముగా హెచ్చరించునది ఏమనగా సదరు ఆస్తితో ఎవ్వరూ ఎట్టి లావాదేవీలు జరుపరాదు. సదరు ఆస్తికి సంబంధించిన ఎట్టి లావాదేవీలైననూ **రూ.66,98,352.08 పై ప్లస్ వసూలుకాని వడ్డీ రూ.99,506.73 పై ప్లస్ వర్తించని వడ్డీ రూ.1,02,625.70 పై ప్లస్ తేది.11.02.2024 నుండి వడ్డీ ప్లస్ చట్టరీత్యా మరియు ఇతర ఛార్జీలతో కలిపి బ్యాంక్ ఆఫ్ బరోడా** వారి ఛార్జీకి లోబడి ఉంటాయి.

ఋణగ్రహీత, హామీదారు మరియు తనఖాదారులు సెక్యూర్డు ఆస్తి విమోచనం కొరకు గడువు లభ్యతపై సదరు చట్టంలోని సెక్షన్ 13(8) లోని నిబంధనలు గమనించవలెను.

స్థిరాస్తుల వివరములు

ఆస్తి నెం.1 : విజయనగరం, కొత్తవలస మండలం, కంటకపాలెం గ్రామం వద్ద గల సర్వే నెం.95-3-ఎ ప్రకారం ఎకరా 0.40 సెంట్లు లేదా 1936 చ॥గ॥లు విస్తీర్ణంలోని భూమి మరియు ఇప్పటికే ఉన్న లేదా నిర్మించిన భవనం. **హద్దులు : తూర్పు** : రోడ్డు, **దక్షిణం** : చక్కా ప్రసాద్ మరియు ఇతరుల యొక్క తడి భూమి, **పడమర** : టి. నరసింగ రావు యొక్క తడి భూమి, **ఉత్తరం** : టి. నరసింగ రావు యొక్క తడి భూమి.

ఆస్తి నెం.2 : విజయనగరం, కొత్తవలస మండలం, కంటకపాలెం గ్రామం, సర్వే నెం 95-7 వద్ద గల ఎకరా 0.51 సెంట్లు లేదా 2468.40 చ॥గ॥లు విస్తీర్ణంలోని భూమి మరియు ఇప్పటికే ఉన్న లేదా నిర్మించిన భవనం. **హద్దులు : తూర్పు** : టి. నరసింగ రావు యొక్క తడి భూమి, **దక్షిణం** : చక్కా ప్రసాద్ మరియు ఇతరుల యొక్క తడి భూమి, **పడమర** : టి. వెంకట రమణ, మదీన సన్యాసి రావు యొక్క తడి భూమి, **ఉత్తరం** : రోడ్డు.

తేది : 22.05.2024
ప్రదేశం : విశాఖపట్నం

సం/- అధీకృత అధికారి
బ్యాంక్ ఆఫ్ బరోడా

# టార్గెట్ ప్రపంచ కప్




## బెస్ట్ ప్లేయింగ్ ఎలివన్ విడుదల

## జట్టులో మార్పులు, చేర్పులు నిల్

## ఎవరికి ఏ బాధ్యత అనే దానిపై స్పష్టత

## మెగా టోర్నీకి భారత్ ఫైనల్ టీమ్ కన్ఫర్మ్

**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) టీ 20 వరల్డ్ కప్-2024 జూన్ ఫస్ట్ నుండి ప్రారంభం కానుంది. రోహిత్ శర్మ నేతృత్వంలోని టీమిండియా ఈ మెగా టోర్నీకి సిద్ధమైంది. గత 11 ఏళ్లుగా అందని ఐసీసీ కప్ ఈ సారైనా చే జిక్కించుకోవాలని భారత్ జట్టు పట్టుదలతో సన్నద్ధమవుతోంది. అందుకు అనుగుణంగా బెస్ట్ ప్లేయింగ్ ఎలివన్‌ను విడుదలైంది. ఎవరు ఏ స్థానంలో ఎటువంటి బాధ్యతలు నిర్వర్తించాలనే దానిపై స్పష్టత వచ్చింది. ఇప్పటికే టీ 20 ప్రపంచ కప్‌లో పాల్గొనే టీమిండియా జట్టును భరత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) ప్రకటించింది. ఈ జట్టులో మార్పులు, చేర్పులకు ఈ నెల 25 వరకూ ఐసీసీ అవకాశం ఇచ్చింది. ప్రస్తుత ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లోని చివరి మ్యాచ్‌ల్లో ప్లేయర్ల పెరఫార్మెన్స్ ఆధారంగా టీమిండియా జట్టులో చోటు దక్కిన సంజూ శాంసన్ స్థానంలో రింకూ సింగ్‌ను మార్పు చేయాలని బిసిసిఐ సెలక్టర్ల కమిటీ ఆలోచన చేసింది. అయితే ఆ ప్రతిపాదనను విరమించుకున్నట్లు తెలుస్తోంది. ఇందుకు అనుగుణంగానే ప్రపంచ కప్ టోర్నీ కోసం భారత్ మాజీ క్రికెటర్ యువరాజ్ సింగ్ టీమిండియా బెస్ట్ ప్లేయింగ్ ఎలెవన్‌ని తాజాగా విడుదల చేశాడు. టీ 20 వరల్డ్ కప్ టోర్నీకి యువరాజ్ సింగ్‌ను బ్రాండ్ అంబాసిడర్‌గా బిసిసిఐ నియమించింది. దీంతో ఈ సారి టీ 20 ప్రపంచ కప్ కోసం భారత్ జట్టు ప్లేయింగ్ ఎలెవన్ ఎలా ఉంటుందో వెల్లడించాడు. ఈ ఐపీఎల్, 17వ సీజనులో హార్దిక్ పాండ్య పెద్దగా ఆకట్టుకోలేదు. కానీ టీ 20 ప్రంచ కప్‌లో అతను రాణిస్తాన్న నమ్మకం ఉందన్నాడు. అతని బౌలింగ్ సామర్థ్యం, ఫిట్‌నెస్ రెండూ ముఖ్యమైనవని స్పష్టం చేశాడు. అలాగే యశస్వి జైస్వాల్, రోహిత్ శర్మ ప్రపంచ కప్‌లో ఓపెనింగ్ చేయాలని చెప్పాడు. ఇక విరాట్ కోహ్లీ మూడో స్థానంలో నిలవాలని పేర్కొన్నాడు. సూర్యకుమార్ యాదవ్‌ను నాలుగో నంబర్‌లో పంపవచ్చని, తాను రైట్, లెఫ్ట్ హ్యాండ్ కాంబినేషన్‌లో వెళతానన్నాడు. ఇది ప్రత్యర్థి బౌలింగ్‌ను కష్టతరం చేస్తుందని తెలిపాడు. ఇక వికెట్ కీపర్ బ్యాటర్‌గా సంజు శాంసన్ లేదా రిషబ్ పంత్ అనే దానిపై స్పష్టత ఇస్తూ తాను ప్లేయింగ్ 11లో రిషబ్ పంత్‌ని తీసుకుంటానన్నాడు. అలాగే సంజు కూడా మంచి ఫామ్‌లో ఉన్నాడని, కానీ రిషబ్ ఎడమ చేతి వాటం కావడంతో భారత్‌కు మ్యాచ్ గెలిచే సత్తా ఎక్కువన్నాడు. గతంలోనూ చేశాడని, అటువంటి ఆటగాడే పెద్ద స్థాయిలో మ్యాచ్ విన్నర్ అవుతాడని చెప్పాడు. కాగా యుజువేంద్ర చాహల్‌ను జట్టులో చూడడం హ్యాపీ ఫీలవుతున్నాన్నాడు. టీ 20 వరల్డ్ కప్ రెండో భాగంలో పిచ్ నెమ్మదించే అవకాశం ఉందని, కాబట్టి జట్టులో కొన్ని ఎంపికలు ఉండటం అవసరమని స్పష్టత ఇచ్చాడు. జస్ప్రిత్ బుమ్రా, మహ్మద్ సిరాజ్, అర్షదీప్ సింగ్ ఉన్నారు కాబాట్టి ఇది నిజానికి బలమైన టీమిండియా జట్టని, కానీ దాన్ని మనం నిరూపించుకోవాల్సి ఉందని పేర్కొన్నాడు.

# ఐపిఎల్‌కు దినేశ్ గుడ్ బై



**ఢిల్లీ:** రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు బ్యాటర్ దినేశ్ కార్తీక్ ఇండియన్ ప్రీమియర్ లీగ్‌కు గుడ్ బై చెప్పేశాడు. ప్రస్తుత ఐపీఎల్-2024 రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్ అతనికి చివరిది. ఇదే తన చివరి ఐపీఎల్ అని చెప్పిన కార్తీక్‌కు బుధవారం రాత్రి మ్యాచ్ ముగిసిన తర్వాత డ్రెస్సింగ్ రూమ్ వద్ద తోటి ప్లేయర్లు గార్డ్ ఆఫ్ హానర్ ఇచ్చారు. అలాగే ఐపీఎల్ డిజిటల్ బ్రాడ్ కాస్టర్ తన సోషల్ మీడియా పోస్టులో రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు వికెట్ కీపర్‌కు వీడ్కోలు చెప్పింది. చేతి గ్లౌజ్‌లను తీసి, తన జట్టు క్రికెటర్లు, అభిమానుల వైపు వాటిని చూపించాడు. స్టేడియం చుట్టూ తిరుగుతూ ప్రేక్షకులకు అభివాదం చేశాడు. తీవ్ర భావోద్వేగానికి లోనవుతున్న కార్తీక్‌ను స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ హత్తుకున్నాడు. దినేశ్ 16 ఏళ్ల క్రితం టీ 20 లీగ్‌లో ఎంట్రీ ఇచ్చాడు. ఈ ఫార్మాట్‌లో అత్యుద్భుత ఫినిషర్‌గా అతడికి మంచి గుర్తింపు వచ్చింది. కాగా కార్తీక్ తన ఐపీఎల్ కెరీర్‌లో 257 మ్యాచ్‌లు ఆడి 4842 రన్స్ చేశాడు. దీంట్లో 22 ఫిఫ్టీలు ఉన్నాయి. 17 ఏళ్ల ఐపీఎల్ కెరీర్‌లో అతను 6 ఫ్రాంచైజీల తరపున ప్రాతినిధ్యం వహించాడు. 2011లో పంజాబ్, ఆ తర్వాత ముంబై ఇండియన్స్, గుజరాత్ లయన్స్, కోల్‌కతా నైట్ రైడర్స్, చివరిగా రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు తరపున ఆడాడు. 2008 తొలి ఐపీఎల్‌లో ఢిల్లీ డేర్‌డెవిల్స్ తరపున అతను ఆరంగ్రేట్రం చేశాడు.

# వరల్డ్ పారా అథ్లెటిక్స్‌లో సచిన్‌కు స్వర్ణం




**ఢిల్లీ:** ఇండియా పారా అథ్లెట్, డిఫెండింగ్ ఛాంపియన్ జలారి సచిన్ సర్జేరావు స్వర్ణ పతకాన్ని సాధించాడు. జపాన్‌లోని కోబ్‌లో జరిగిన వరల్డ్ పారా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్‌లో ఈ బంగారు పతకాన్ని కైవసం చేసుకున్నాడు. మెన్స్ ఎఫ్-46 షాట్‌పుట్‌లో సచిన్ ఇనుప గుండును 16.30 మీటర్ల దూరం విసిరి టాప్ ప్లేస్‌లో నిలిచాడు. దీంతో తన పేరిటే ఉన్న ఆసియా రికార్డు 16.21 మీటర్లను అధిక మించాడు. గత ఏడాది వరల్డ్ పారా అథ్లెట్ ఛాంపియన్‌షిప్‌లో ఈ రికార్డును నెలకొల్పాడు. మెన్స్ క్లబ్ త్రో ఎఫ్-51లో ధరంభీర్ బ్రాంజ్ మెడల్‌ను సాధించాడు. ఐదో రౌండ్‌లో ధరంభీర్ 33.61 మీటర్ల దూరం విసిరి మూడో ప్లేస్‌లో నిలిచాడు. ఓవరాల్‌గా ఇండియా ఖాతాలో 12 మెడల్స్ వచ్చినట్లయింది. వీటిలో 5 స్వర్ణం, 4 సిల్వర్, 3 బ్రాంజ్‌లు ఉన్నాయి. 2023 ఎడిషన్‌తో పోలిస్తే ఈ సారి అదనంగా రెండు గోల్డ్ మెడల్స్‌ను సాధించింది.

# అత్యధిక పరుగుల్లో కోహ్లీ అగ్రస్థానం

## ఐపిఎల్ హిస్టరీలో ఏకైక ప్లేయర్‌గా రికార్డు




**ఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024 టోర్నీలో విరాట్ కోహ్లీ రికార్డులు బ్రేక్ చేస్తున్నాడు. ఐపీఎల్‌లో 8000 పరుగులు చేసిన తొలి బ్యాటర్‌గా రాయల్ ఛాలెంజర్స్ బెంగుళూరు స్టార్ బ్యాటర్ కోహ్లీ రికార్డు సృష్టించాడు. ఐపీఎల్ కెరీర్‌లో 252 మ్యాచ్‌లో కోహ్లీ ఈ ఘన సాధించాడు. ఐపీఎల్‌లో ఇప్పటి వరకూ ఏ బ్యాట్స్‌మెన్ కూడా ఇలాంటి అరుదైన ఘనత సాధించ లేక పోయాడు. ఐపీఎల్‌లో 6000 పరుగల రికార్డును పూర్తి చేసిన తర్వాత ఇప్పటి వరకూ ఏ ఆటగాడు కూడా కోహ్లీని అధికమించలేకపోయాడు. ఐపీఎల్ చరిత్రలో కోహ్లీ 8 సెంచరీలు, 50 అర్థ సెంచరీలు చేశాడు. ఐపీఎల్‌లో అతని అత్యుత్తమనఇన్నింగ్స్ 113 నాటౌట్. ఐపీఎల్-2024 టోర్నీలో ఇప్పటి వరకూ ఆడిన 15 మ్యాచ్‌ల్లో 738 పరుగులు, 5 అర్థ సెంచరీలు, ఒక సెంచరీ చేశాడు. ఇక ప్రస్తుత ఐపీఎల్-2024లో ఎలిమినేటర్‌కు సంబంధించి రాజస్థాన్ రాయల్స్‌తో జరిగిన మ్యాచ్‌లో కోహ్లీ తన స్థాయికి తగినట్లుగా ఆడలేకపోయాడు. 24 బంతుల్లో కేవలం 33 పరుగులు, 3 ఫోర్లు, ఒక సిక్స్ ఉన్నాయి. ఇక ఇండియన్ ప్రీమియర్ లీగ్ టోర్నీల్లో ఇప్పటి వరకూ జరిగిన మ్యాచ్‌లకు సంబంధించి అత్యధిక పరుగులు చేసిన టాప్ 10 బ్యాటర్ల జాబితాలో శిఖర్ ధావన్ 6769 పరుగులతో రెండో స్థానంలో ఉన్నాడు. అలాగే 6628 పరుగులతో రోహిత్ శర్మ మూడో సాథనంలో, 6565 పరుగులతో డేవిడ్ వార్నర్ నాలుగో స్థానంలోను, 5528 పరుగులతో సురేష్ రైనా 5వ స్థానంలో ఉన్నాడు. అలాగే 5243 పరుగులతో మహేంద్ర సింగ్ ధోనీ 6వ స్థానం, 5162 పరుగులతో ఏబీ డివిలియర్స్ 7వ స్థానం, 4965 పరుగులతో క్రిసన గేల్ 8వ స్థానం, 4952 పరుగులతో రాబిన్ ఊతప్ప 9వ స్థానం, 4831 పరుగులతో దినేష్ కార్తిక్ ఇండియన్ ప్రీమియర్ లీగ్ టోర్నీల్లో అత్యధిక పరుగులు చేసిన టాప్ టెన్ బ్యాటర్ల జాబితాలో 10వ స్థానంలో ఉన్నాడు.

# వరల్డ్ కప్‌లో ఫైనల్స్‌లోకి జ్యోతి టీమ్



**ఢిల్లీ:** వరల్డ్ కప్ స్టేజ్-2లో ప్రపంచ నంబర్ వన్ ఇండియా ఆర్చరీ టీమ్ తమ సత్తా చాటింది. దక్షిణ కొరియాలోని యోచియాన్‌లో జరిగిన విమెన్స్ కాంపౌండ్ సెమీస్‌లో జ్యోతి సురేఖ-ఫర్నీత్ కౌర్-అదితి స్వామితో కూడిన ఇండియా త్రయం 233-229తో వరల్డ్ నాలుగో ర్యాంకర్ అమెరికాను ఓడించి ఫైనల్లోకి దూసుకెళ్లింది. క్వాలిఫయింగ్ రౌండ్‌లో రెండో ప్లేస్‌లో నిలిచిన ఇండియా టీమ్ క్వార్టర్ ఫైనల్లో 236-234తో ఇటలీపై నెగ్గింది. ప్రియాన్ష-ప్రథమేశ్-అభిషేక్ వర్మతో కూడిన ఇండియా మెన్స్ టీమ్ తృటిలో బ్రాంజ్ మెడల్‌ను మిస్ చేసుకుంది. ఆస్ట్రేలియాతో జరిగిన ఈ మ్యాచ్‌లో ఇండియా 133-133తో స్కోరును సమం చేసింది. దీంతో ఇరు జట్ల మధ్య షటాఫ్ నిర్వహించగా, ఆస్ట్రేలియా 10 స్టార్-10తో విజయం సాధించింది.

# ఆర్‌బిఐ 24 టన్నుల బంగారం కొనుగోలు!

**ముంబై, మే 23:** భారతీయ రిజర్వ్ బ్యాంకు 2024 జనవరి-ఏప్రిల్ మధ్య కాలంలో 24టన్నుల బంగారాన్ని కొనుగోలు చేసింది. 2023 యేడాదిలో చేసిన మొత్తం కొనుగోళ్లు 16 టన్నుల కంటే ఇది చాలా ఎక్కువ. ఏప్రిల్ 26, 2024 నాటికి ఆర్‌బిఐ వద్ద విదేశీ మారక నిల్వల్లో భాగంగా 827.69 టన్నుల బంగారం ఉన్నట్లు ఆర్‌బిఐ నివేదించింది. 2023 డిసెంబర్ చివరి నాటికి అది 803.6 టన్నులుగా ఉంది. ఇండియా మొత్తం విదేశీ మారక నిల్వల్లో బంగారం వాటా డిసెంబరు 2023చివరి నాటికి 7.75 శాతంగా ఉందని ఆర్‌బిఐ చెప్పింది. అది ఏప్రిల్ 2024 చివరి నాటికి 8.7 శాతానికి పెరిగింది. ఇటీవల గోల్డ్ ధర పెరగడంతో రిజర్వ్ బంగారం విలువ అధికమైంది. అభివృద్ధి చెందుతున్న దేశాల సెంట్రల్ బ్యాంకుల మాదిరిగానే కరెన్సీ అస్థిరతను కట్టడి చేసేందుకు ఆర్‌బిఐ పసిడి నిల్వలను పెంచుకున్నట్లు తెలిపింది. 'పెరుగుతున్న అంతర్జాతీయ అనిశ్చితులు, భౌగోళిక అస్థిరతల వల్ల అభివృద్ధి చెందుతున్న దేశాలు తమ ఆర్థిక వ్యవస్థను పటిష్టపరుచుకోవాలని భావిస్తున్నాయి. దాంతో సెంట్రల్ బ్యాంకులు తమ వద్ద ఉన్న క్యాష్ రిజర్వ్‌లను వివిధ మార్గాల్లో నిల్వ చేస్తున్నాయి. అందులో ప్రధానంగా బంగారంవైపు మొగ్గు చూపుతున్నాయి. 2024 మొదటి త్రైమాసికంలో ప్రపంచవ్యాప్తంగా సెంట్రల్ బ్యాంకులు 290 టన్నుల బంగారాన్ని కొనుగోలు చేశాయి. మొత్తం ప్రపంచ పసిడి డిమాండ్‌లో నాలుగితంట ఒక వంతు వాటా ఈ బ్యాంకుల వద్దే ఉంది. ఏదైనా అనిశ్చితి ఎదురైతే దేశ ఆర్థిక వ్యవస్థను కాపాడేది బంగారమేనని అన్ని దేశాలు విశ్వసిస్తున్నాయి' అని ఆర్‌బిఐ ఆర్థికవేత్తలు నెలవారీ బులెటిన్ విడుదల చేశారు. భారత్‌లో బంగారిన్న ప్రధానంగా వినియోగిస్తున్నప్పటికీ ఆర్‌బిఐ చాలా కాలం పాటు పసిడి నిల్వలను భారీగా కూడబెట్టలేకపోయింది. 1991లో విదేశీ మారకద్రవ్య సంక్షోభం సమయంలో బంగారం నిల్వల్లో చాలాభాగం తాకట్టుపెట్టి ఆర్‌బిఐ విమర్శలు ఎదుర్కొంది. అప్పటి నుంచి క్రమంగా బంగారం రిజర్వ్‌లను పెంచుకుంటోంది. కరోనా తర్వాత 2022లో పసిడి కొనుగోలుపై దూకుడుగా వ్యవహరించింది. జనవరి 2024 నుంచి కొనుగోలు కార్యకలాపాలను మరింత పెంచింది.




# సరికొత్త గరిష్టాలకు సెన్సెక్స్, నిఫ్టీ

**ముంబై, మే 23:** దేశీయ స్టాక్ మార్కెట్లు గురువారం భారీ లాభాల్లో ముగిసాయి. ఉదయం ఫ్లాట్‌గా ప్రారంభమైన సూచీలు, ఆర్‌బిఐ డివిడెండ్, ఐటి, బ్యాంకింగ్ స్టాక్స్‌లో కొనుగోళ్ల మద్దతుతో ఒక్కసారిగా భారీ లాభాల్లోకి దూసుకెళ్లాయి. ఈ క్రమంలోనే సెన్సెక్స్, నిఫ్టీ సరికొత్త జీవనకాల గరిష్టాలను నమోదు చేశాయి. సెన్సెక్స్ దాదాపు 12 పాయింట్లు లాభపడగా, నిఫ్టీ 22,900 పాయింట్ల ఎగువన ముగిసింది. చివరికి సెన్సెక్స్ 1196.98 పాయింట్లు పెరిగి 75,418.04 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 369.85 పాయింట్లు పెరిగి 22,967.65 పాయింట్ల వద్ద నిలిచింది. ఇంట్రాడేలో నిఫ్టీ 22,993.60 పాయింట్ల వద్ద కొత్త రికార్డులను నెలకొల్పింది. సెన్సెక్స్ 30 సూచీలో సన్‌ఫార్మా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎన్‌టిపిసి వంటి షేర్లు మినమా అన్ని షేర్లూ లాభపడ్డాయి. ఫిబ్రవరి 1న ప్రవేశపెట్టిన తాత్కాలిక బడ్జెట్ అంచనాలను మించి ఆర్‌బిఐ తాజాగా కేంద్రానికి డివిడెండ్ ప్రకటించడం సూచీల పరుగుకు కారణమైంది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా



రూ.2.11 లక్షల కోట్లను ఆర్‌బిఐ ప్రభుత్వానికి అందించనుంది. ఈ మొత్తం కేంద్రం తన ద్రవ్య లోటు పూడ్చుకోవడానికి ఉపయోగపడనుంది. ఆర్‌బిఐ నుంచి రూ.లక్ష కోట్లు వస్తాయని మార్కెట్ ముందుగా అంచనా వేసింది. అంతకు డబుల్ డివిడెండ్ ఆర్‌బిఐ ప్రకటించడం విశేషం. ప్రస్తుతం దేశంలో జరుగుతున్న సార్వత్రిక ఎన్నిల సమయం తుదిదశకు చేరుకుంది. తొలినాళ్లలో పోలింగ్ తగ్గడం ఇన్వెస్టర్లలో ఆందోళన వ్యక్తమైంది. ఐదు దశల పోలింగ్ ముగిసిన నేపథ్యంలో మరోసారి స్థిరమైన ప్రభుత్వమే ఏర్పడొచ్చన్న అంచనాలు బలపడడం ఇన్వెస్టర్లలో ఉత్సాహం నింపింది. ఇదే ఆందోళనలతో విదేశీ సంస్థాగత ఇన్వెస్టర్లు కూడా అమ్మకాలకు దిగారు. తాజాగా దేశీయ మార్కెట్లలో కొనుగోళ్లకు దిగడం సూచీల పరుగుకు కారణమని నిపుణులు విశ్లేషిస్తున్నారు. తాజాగా హెచ్‌ఎస్‌బిసి వెలువరించిన డేటా కూడా సూచీలు రాణించ డానికి మరో కారణం. దేశంలో ఎగుమతులు పెరిగాయని, మే నెలలో ఉద్యోగ కల్పన 18యేళ్ల గరిష్టానికి చేరడమూ మరో పాజిటీవ్ అంశమని నిపుణులు భావిస్తున్నారు.

# సెన్సెక్స్‌లోకి అదానీ ఎంటర్‌ప్రైజెస్!

**ముంబై, మే 23:** బిఎస్ఇ సెన్సెక్స్ సూచీలో అదానీ ఎంటర్‌ప్రైజెస్ చోటు దక్కించుకునే అవకాశాలు బలంగా ఉన్నాయని ఐఐఎఫ్‌ఎల్ ఆల్టర్నేటివ్ రీసెర్చ్ వెల్లడించింది. సూచి అర్థవార్షిక పునర్‌వ్యవస్థీకరణలో భాగంగా విప్రో స్థానంలో అదానీ కంపెనీ వచ్చి చేరే అవకాశం ఉందని అంచనా వేసింది. అదే జరిగితతే సెన్సెక్స్ సూచీలో చేరిన తొలి అదానీ గ్రూప్ కంపెనీగా ఎఇఎల్ నిలుస్తుంది. మే 24న సెన్సెక్స్ సూచీలోని కంపెనీలో పునర్‌వ్యవస్థీకరణపై అధికారిక నిర్ణయం వెలువడనుంది. జూన్ నుంచి ఈ మార్పులను అమలుచేస్తారు. వాస్తవానికి అదానీ ఎంటర్‌ప్రైజెస్ 2023లో సూచీలో చేరుతుందని ఆర్థిక నిపుణులు అంచనా వేశారు. కానీ హిండెన్‌బర్గ్ నివేదిక దానికి గండి కొట్టింది. సెన్సెక్స్‌లో అదానీ చేరికతో ఈ ఇండెక్స్‌ను ట్రాక్ చేసే పాసివ్ ఫండ్స్ నుంచి దాదాపు రూ.వెయ్యి కోట్ల వరకు చేరే అవకాశం ఉందని ఐఐఎఫ్‌ఎల్ రీసెర్చ్ అంచనా వేసింది. ఎఇఎల్ స్టాక్ జనవరి నుంచి 10 శాతానికిపైగా పుంజుకుంది.




# ఓయో ఐపిఒ లేనట్లే?

**ముంబై, మే 23:** ఓయోమాతృ సంస్థ ఒరావల్ స్టే సెబీకి దాఖలు చేసిన డ్రాఫ్ట్ ప్రాస్పెక్టస్‌ను అధికారికంగా ఉపసంహరించుకుంది. జపాన్‌కు చెందిన సాఫ్ట్‌బ్యాంకు ఒరావల్ స్టే పెట్టుబడి పెట్టింది. ఓయో మార్చి 2023లో సెబీకి కాన్ఫిడెన్షియల్ ఫైలింగ్ రూట్ కింద తన పత్రాలను దాఖలు చేసింది. కానీ దరఖాస్తును వెనక్కు తీసు కుంది. కంపెనీ తనఐపిఒ దరఖాస్తును ఉపసంహరించుకోవడం ఇది రెండో సారి. ఇప్పుడు కంపెనీ ప్రైవేట్ పెట్టుబడిదారుల నుంచి పెట్టుబడులు సేకరించే అవకాశం ఉంది. ప్రైవేట్ ఇన్వెస్టర్లు ఈక్విటీని 4 బిలియన్ డాలర్ల వరకు పెంచడానికి కంపెనీని సంప్రదించాలని ట్రావెల్ టెక్నాలజీ ప్లాట్‌ఫామ్ ఓయో వ్యవస్థాపకుడు రితేష్ అగర్వాల్ చెప్పారు. ఓయో స్నేహపూర్వక పెట్టుబడిదారులచే కూడా సంప్రదించింది. దాని రుణాన్ని తగ్గించడానికి, ఓయో ఒక చిన్న ఈక్విటీ రౌండ్‌ను 3-4 బిలియన్ డాలర్లు లేదా రూ.38-45 విలువతో సమీకరించాలని చూస్తోంది అని పేర్కొన్నారు. 2023-24 సంవత్సరం సాఫ్ట్‌బ్యాంకు మద్దతుగల ఓయోకు మొదటి నికర లాభదాయక సంవత్సరం, దీనిలో రూ.99.6 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. మొత్తం ఆర్థిక సంవత్సరంలో ఓయో ఏకీకృత ఎబిటా రూ.888 కోట్లను నమోదు చేసిందని వర్గాలు తెలిపాయి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో ఇది 274 కోట్ల రూపాయలుగా ఉంది. ఓయో తన ఐపిఒ ఆమోదం కోసం మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి వద్ద మళ్లీ ముసాయిదా పత్రాలను దాఖలు చేయాలని యోచిస్తున్నట్లు తెలిసింది.

# ఈ సిఇఒ వేతనం రూ.1,260 కోట్లు!

**వాషింగ్టన్, మే 23:** ప్రపంచవ్యాప్తంగా పలు దేశాల్లో అత్యధిక వేతనాలు పొందుతున్న సిఇఒల్లో భారత సంతతికి చెందినవారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. పాలో ఆల్టో నెట్‌వర్క్స్ సిఇఒ, భారత సంతతికి చెందిన నికేశ్ అరోరా 2023లో అమెరికాలో అత్యధిక వేతనం పొందిన సిఇఒగా రెండో స్థానంలో నిలిచారు. బ్రాడ్‌కామ్ సిఇఒ హాక్ టాన్ 162 మిలియన్ డాలర్ల వేతనంతో అగ్రస్థానంలో ఉండగా, రెండో స్థానంలో ఉన్న నికేశ్ అరోరా వేతనం 151.43 మిలియన్ డాలర్లు. వాల్ స్ట్రీట్ జర్నల్ ప్రచురించిన విశ్లేషణ ప్రకారం, అత్యధిక వేతనం పొందిన టాప్ 500 సిఇఒలలో 17మంది భారతీయ సంతతి వ్యక్తులు ఉన్నారు. అడోబ్‌కు చెందిన శంను నారాయణ్ అత్యధిక వేతనం పొందుతున్నభారతీయ సంతతికి చెందిన సిఇఒగా రెండవ స్థానంలో ఉన్నారు. మొత్తంమీద 11వ ర్యాంకును పొందారు. నారాయణ్ వేతనం 44.93 మిలియణ్ డాలర్లు. ఇక మెటా సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్ 24.40 మిలియన్‌డాలర్ల వేతనం పొందగా ఆల్ఫాబెట్ సిఇఒ భారత్‌లో జన్మించిన సుందర్‌పిచాయ్ 8.80 మిలియన్ డాలర్లు వార్షిక వేతనం అందుకున్నారు. ఢిల్లీ ఎయిర్‌ఫోర్స్ పబ్లిక్ స్కూల్‌లో చదువుకున్న నికేశ్ అరోరా మొట్టమొదటిసారిగా గూగుల్‌లో చీఫ్‌బిజినెస్ ఆఫీసర్‌గా అంతర్జాతీయ దృష్టిని ఆకర్షించారు.

# 'టాటా ప్లే' ఇక పూర్తిగా టాటాలదే..డిస్నీతో డీల్!

**వాషింగ్టన్, మే 23:** టాటా ప్లేలో తమ పూర్తి వాటాలను విక్రయించేందుకు వాల్ట్ డిస్నీ సిద్ధమైంది. ఈ మేరకు ఇరు సంస్థల మధ్య ఒప్పందం కుదిరినట్లు వెల్లడైంది. అమెరికా మీడియా కంపెనీ వాల్ట్ డిస్నీ తమ భారత కార్యకలాపాలను రిలయన్స్ ఇండస్ట్రీస్ మీడియా వ్యాపారాల్లో విలీనం చేస్తున్న విషయం విదితమే. వాటిపై దృష్టి సారించడం కోసమే డిస్నీ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిసింది. గత నెల టాటా ప్లేలో టాటా సన్స్ తమ వాటాను 70శాతానికి పెంచుకుంది. సింగపూర్ ప్రభుత్వ పెట్టుబడుల సంస్థ టెమాసెక్ నుంచి 100 మిలియన్ డాలర్లకు 10 శాతం వాటాలను సొంతం చేసుకుంది. ఈ పరిణామం తర్వాత టాటా ప్లే, టాటాగ్రూప్, డిస్నీ మధ్య 70.30 జాయింట్ వెంచర్‌గా మారింది. తాజా ఒప్పందంలో భాగంగా డిస్నీ తమ ఆధీనంలోని 30 శాతం వాటాను టాటా గ్రూప్‌నకు విక్రయించినట్లు తెలిసింది. దీంతో 'టాటా ప్లే' పూర్తి స్థాయి టాటాకంపెనీగా మారనుంది. టాటాప్లేను 2001లో టిఎఫ్‌సిఎఫ్‌తో కలిసి జాయింట్ వెంచర్‌గా ఏర్పాటు చేశారు. సెటాప్ బాక్స్ ద్వారా టివి ప్రసారాలు, యాప్ ద్వారా ఓటిటి సేవలను అందిస్తోంది. దేశవ్యాప్తంగా 2.3 కోట్ల కనెక్షన్లు ఉన్నట్లు టాటా సన్స్ వెల్లడించింది. కరోనా మునుపటితో పోలిస్తే టాటా ప్లే విలువ 3 బిలియన్ డాలర్ల నుంచి బిలియన్ డాలర్లకు పడిపోయింది. అయినప్పటికీ, ఆ గ్రూప్ కంపెనీల్లో కీలక వ్యాపారంగా కొనసాగుతోంది.




# వాణిజ్యం

## ఐటిసి నికరలాభాలు రూ.5120.55 కోట్లు

**ముంబయి, మే 23:** వినియోగరంగ ఉత్పత్తుల సంస్థ ఐటిసి గురువారం నాలుగో త్రైమాసిక ఫలితాలను వెల్లడించింది. నికర లాభాలు 5,120.55 కోట్లుగా నమోదుచేసింది. అంతకు ముందు ఏడాది ఇదేకాలంలో 5335.23కోట్లు ఆర్జించిన కంపెనీ ఈ ఏడాది స్వల్పంగా తగ్గుదల నమోదు చేసింది. కంపెనీ నికర రాబడులు 19,484.50 కోట్ల నుంచి 19,446.49 కోట్లకు చేరింది. రాబడులు 0.2శాతం రాబడుల్లో క్షీణత నమోదుచేసింది.కంపెనీబోర్డు తుది విడత డివిడెండ్‌ను 7.50 రూపాయలు ప్రకటించింది. ఒకరూపాయి షేరుకు 7.50 ప్రకటించినట్లు వెల్లడించింది. తుదివిడత డివిడెండ్‌ను వచ్చే జులై 29నుంచి 31 తేదీల మధ్యలో పంపిణీచేస్తామని ప్రకటించింది. ఐటిసి షేర్లు 442.75 రూపాయలుగా బిఎస్ఇలో ట్రేడ్ అయ్యాయి. కంపెనీ నాలుగోవిడత త్రైమాసిక ఫలితాలు షేర్లపై కొంతమేర ప్రభావం చూపించాయని నిపుణుల అంచనా.



## ఇండిగో నికరలాభం రూ.1894.82 కోట్లు

**ముంబయి, మే 23:** ప్రైవేటురంగ త్రైమాసిక సంస్థ ఇండిగో నాలుగోత్రైమాసికంలో నికర లాభం 1894.82 కోట్లుగా ప్రకటించింది. అంతకుముందు ఏడాది ఇదేకాలంలో 919.20 కోట్లు ఆర్జించిన కంపెనీ ఈ ఏడాది గణనీయంగా పెంచుకోగలిగింది. కంపెనీ రాబడుల్లో కూడా 25.9శాతం పెరిగి 14,160.06 కోట్ల నుంచి 17,825.27 కోట్లకు పెంచుకోగలిగింది. ఇండిగో కంపెనీషేర్లు ట్రేడింగ్ ముగిసే సమయానికి రూ.4414.90లుగా కొనసాగుతున్నాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at Flat.No. 22, G Block ,Industrial park Auto Nagar , Gajuwaka, Visakhapatnam-530 012, Phones:2706784,2706785,2706786,2706787,2706622, Fax: 2706522, RNI No.64864/96, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.No. H/SD/337/12-14.